శుక్రవారం 27 సెప్టెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఆక్వారంగంలో వైరస్ నివారణకు చర్యలు

- కొత్త స్టార్టప్ ఏర్పాటుకు ముందుకొచ్చిన అమెరికా సంస్థ

15

కమీషన్లకు కక్కుర్తిపడి తిరుమలను అపవిత్రం చేశారు

- ఎమ్మెల్యే ఆర్ మాధవి

8

## క్రీడా సంస్కృతిని మేల్కొలపండి!



- మౌలిక సదుపాయాల కల్పనతో పూర్వవైభవం
- అందుబాటులోకి స్టేడియంలు, క్రీడా ప్రాంగణాలు
- ప్రజలను క్రీడలు, వ్యాయామంవైపు మళ్లించాలి
- గ్రామీణ క్రీడలకు అందుబాటులోకి ఆటస్థలాలు
- 35 క్రీడా వికాసకేంద్రాల పూర్తికి రూ.23 కోట్లు
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- యువజన సర్వీసులు, క్రీడల శాఖపై సమీక్ష

- వివరాలు 2 లో..



## మాటిచ్చాం.. నిలబెట్టుకోవాలి

- ఉపాధికనుగుణమైన నైపుణ్య శిక్షణనివ్వాలి
- పరిశ్రమలకు మానవ వనరులు సమకూరాలి
- హైబ్రిడ్ వర్క్ విధానంపై దృష్టి పెట్టండి
- తగు ప్రణాళిక రూపొందించాలన్న ముఖ్యమంత్రి
- నైపుణ్య శిక్షణ, ఎంఎస్ఎంఈ, సెర్ప్‌పై సమీక్ష

- వివరాలు 2 లో..

### తీరప్రాంత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి నారాయణ

- వివరాలు 10 లో..

## ప్రతి తరగతికి ఒక టీచర్

- వచ్చే ఏడాది నుంచి ప్రాథమిక పాఠశాలల్లో అమలు
- తొలుత ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- సంస్కరణల అమలు, ప్రమాణాల మెరుగుదలలో టీచర్లకు భాగస్వామ్యం
- ఐదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా ఏపీ స్కూళ్లను తయారు చేస్తాం
- టీచర్‌గా మారి విద్యార్థులనుంచి సమాధానాలు రాబట్టిన లోకేష్
- శ్రీకాకుళంలో ఎలిమెంటరీ స్కూలును తనిఖీ చేసిన మంత్రి లోకేష్



3 లో

### డిక్లరేషన్ సాంప్రదాయాన్ని జగన్ పాటిస్తే బాగుంటుంది!

- దేవుడి జోలికెళ్తే ఏమవుతుందో జగన్ ఎన్నికల్లో చూశారు
- రెడ్‌బుక్ పని ప్రారంభమైంది... తప్పుచేసిన వారిని వదలం
- విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా కృషి
- సాక్షి చదివినా, చూసినా ఆరోగ్యానికి హానికరం
- విలేకరుల సమావేశంలో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్



- వివరాలు 5 లో..

### వైసీపీ హయాంలో దళితులపై యథేచ్ఛగా దమనకాండ

- సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలి
- మంత్రి లోకేష్‌కు దళిత సంఘాల వినతి
- విశాఖలో మంత్రి "ప్రజాదర్బార్"
- స్థానిక ప్రజల నుంచి వినతుల స్వీకరణ

4 లో



### జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

- మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై ఉక్కుపాదం
- జెత్వానీ కేసులో ఎవరున్నా వదలేది లేదు
- వేగవంతంగా దర్యాప్తు
- హోం మంత్రి వంగలపూడి అనిత

13

### జగన్‌రెడ్డి హిందువా, క్రైస్తవుడా స్పష్టత ఇవ్వాలి

- వర్ల రామయ్య

13

### కుమార్తెకు మత్తు బిళ్లలు ఇచ్చి అఘాయిత్యం



- కామాంధులుగా మారిన తండ్రి, అతడి సోదరులు
- నిలదీస్తే పిచ్చాసుపత్రిలో చేర్పిస్తామని బెదిరిస్తున్నారు
- దిశ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు
- ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో బాధితురాలి ఫిర్యాదు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన నేతలు

11

# క్రీడా సంస్కృతిని మేల్కొలపండి!



- మౌలిక సదుపాయాల కల్పనతో పూర్వవైభవం
- అందుబాటులోకి స్టేడియంలు, క్రీడా ప్రాంగణాలు
- ప్రజలను క్రీడలు, వ్యాయామంవైపు మళ్లించాలి
- గ్రామీణ క్రీడలకు అందుబాటులోకి ఆటస్థలాలు
- 35 క్రీడా వికాసకేంద్రాల పూర్తికి రూ.23 కోట్లు
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- యువజన సర్వీసులు, క్రీడల శాఖపై సమీక్ష

అమరావతి (చైతన్య రథం): మౌలిక సదుపాయాల కల్పనతో క్రీడారంగానికి తగిన ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. యువజన సర్వీసులు, క్రీడల శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో క్రీడారంగానికి ప్రోత్సాహం ఇచ్చామని... నాడు పలు స్టేడియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపడితే... గత వైసీపీ ప్రభుత్వం అన్ని పనులు నిలిపివేసిందని చంద్రబాబు అన్నారు. నాడు ప్రారంభమై కొంతమేర పూర్తైన స్టేడియాలు, క్రీడా ప్రాంగణాలు, క్రీడా వికాస కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తేవాన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన 35క్రీడా వికాసకేంద్రాల పూర్తికి రూ.23 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను క్రీడలు, వ్యాయామం వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని... క్రీడలంటే కేవలం పోటీల్లో పాల్గొనే వాళ్లకు సంబంధించిన విషయంగానే చూడవద్దన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అన్ని వయసుల వాళ్లు క్రీడల్లో భాగస్వాములయ్యేలా చేయాలన్నారు. గతంలో గ్రామాల్లో కబడ్డీ, వాలీబాల్‌వంటి ఆటలు ఆడేవారని... ఇప్పుడు టీవీలు, ఇతర మాధ్యమాల కారణంగా ఆ సంస్కృతి పోయిందని సీఎం ప్రస్తావించారు. మళ్లీ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తే... ప్రజలు ఆటలవైపు మొగ్గుచూపుతారని సీఎం స్పష్టం చేశారు. కబడ్డీవంటి ఆటలకు ఆటస్థలాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ పనులు చేయవచ్చని తెలిపారు. ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి ముందుకొస్తే... వారి పేర్లు పెట్టుకునే అవకాశం కల్పించాలని సూచించారు. తద్వారా ఆయా గ్రామాల్లో క్రీడా వసతులు ఏర్పాటవుతాయని సీఎం అన్నారు. ఆటలద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని...ఐక్యత పెరుగుతుందని.. ఇదొక మంచి సంస్కృతి గా నిలుస్తుందని సీఎం సూచించారు. 2027లో వచ్చే జాతీయ క్రీడలు మన రాష్ట్రంలో నిర్వహించాలనేది లక్ష్యంగా పెట్టుకుని అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలన్నారు. 2017లో రూపొందించిన క్రీడా పాలసీ 2022లో ముగిసినా.. వైసీపీ ప్రభుత్వం కొత్త పాలసీ రూపకల్పనపై చొరవ చూపలేదని, నూతన క్రీడా పాలసీని రూపొందించాలని ఆదేశించారు. క్రీడా ప్రాంగణాల నిర్మాణంతోపాటు గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వాటిని మళ్లీ నిర్వహణలోకి తీసుకురావాలని ఆదేశించారు. మెడల్స్ సాధనలో రాష్ట్రం వెనుకబడి ఉందని... ఈవిషయంలో ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. తిరుపతి, అమరావతి, వైజాగ్‌ను క్రీడా హబ్‌గా మార్చాల్సిన అవసరముందని అంటూ, ఈ మూడు ప్రాంతాల్లో అన్ని క్రీడల నిర్వహణకు సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. గత ప్రభుత్వం నిలిపేసిన ప్రాజెక్ట్ గాండీవ, ప్రాజెక్ట్ పాంచజన్య, ప్రాజెక్ట్ విజయ, దే బోర్డర్స్, స్పోర్ట్స్ నర్సరీస్ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరించాలని ఆదేశించారు. అన్ని స్టేడియాల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుచేసి విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో క్రీడా అకాడమీల ఏర్పాటుకు స్థలాలు పొందిన వారితో సంప్రదిపులు జరిపి, వెంటనే వాటి ఏర్పాటు పూర్తయ్యేలా చూడాలన్నారు. వారు ఆసక్తి చూపకపోతే కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలన్నారు. క్రీడా నగరంగా అమరావతిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. రాజధానిలో అతిపెద్ద స్టేడియం నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్ర సచివాలయంతో పాటు.... ప్రభుత్వ కార్యాలయాల్లోనూ చిన్నపాటి స్పోర్ట్స్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయంలో విధుల అనంతరం అధికారులు, ఉద్యోగులు కొద్దిసేపు ఆటలు ఆడుకునే అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రంలో సాధ్యమైనంతమేర కలెక్టరేట్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో స్పోర్ట్స్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ గ్రౌండ్స్, యూనివర్సిటీ గ్రౌండ్స్, ప్రైవేట్ విద్యాసంస్థల గ్రౌండ్స్‌ను సామాన్య ప్రజలకు నిర్దేశిత సమయం వరకు అందుబాటులోకి తేవాలన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల ప్రజలు వ్యాయామం, ఆటలు ఆడుకునేందుకు అవకాశం కలుగుతుందని సీఎం సూచించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# మాటిచ్చాం.. నిలబెట్టుకోవాలి

- ఉపాధికనుగుణమైన నైపుణ్య శిక్షణనివ్వాలి
- పరిశ్రమలకు మానవ వనరులు సమకూరాలి
- హైబ్రిడ్ వర్క్ విధానంపై దృష్టి పెట్టండి
- తగు ప్రణాళిక రూపొందించాలన్న ముఖ్యమంత్రి
- నైపుణ్య శిక్షణ, ఎంఎస్ఎంఈ, సెర్ప్‌పై సమీక్ష



అమరావతి (చైతన్య రథం): ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికలలో ప్రజలకు మాటిచ్చాం. ఆ హామీని నెరవేర్చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని.. పని చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు రానున్నాయని, నైపుణ్య శిక్షణ ద్వారా ఆయా ప్రరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు సమకూర్చేలే ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు సూచిందారు.రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశంపై సంబంధిత అధికారులతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. నైపుణ్య శిక్షణ శాఖ, ఎంఎస్ఎంఇ విభాగం, పరిశ్రమలు, సెర్ప్ అధికారులతో సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..నైపుణ్య శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైన విధంగా మానవ వనరులు సమకూర్చాలని సూచించారు. నైపుణ్యపెంపు ద్వారా పెద్దఎత్తున అవకాశాలు ఇవ్వగలుగుతామని సీఎం అభిప్రాయపడ్డారు. హైబ్రిడ్ విధానంలో ఇంటివద్ద నుండే పనిచేసే కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.బహుళజాతి కంపెనీలతో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టాలన్నారు. విజయవాడలో వరదల్లో మునిగి సర్వం కోల్పోయిన బాధితులు తమకు ఉపాధి చూపించాలని కోరారని... ఆ ప్రాంతంలో ఎటువంటి ఉపాధి కల్పన చేపట్టవచ్చనే అంశంపై పరిశీలనజరిపి కార్యాచరణ అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వివిధ కారణాలతో గ్రామాల్లో ఉండిపోయిన వారికి పని చేసేందుకు అవసరమైన అవకాశాలను కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని, ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసి ఈ పనిచేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్‌తో రావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, పలువురు పరిశ్రమరంగ నిపుణులు పాల్గొన్నారు.

# నిబద్ధత, నిజాయితీకి మారు పేరు

**ఈటీవీ బ్యూరో చీఫ్ ఆదినారాయణ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం**



అమరావతి(చైతన్యరథం): ఈటీవీ తెలంగాణ బ్యూరో చీఫ్ ఆదినారాయణ మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వృత్తి పట్ల నిబద్ధతతో కష్టపడి పనిచేసేవారన్నారు. నిజాయితీపరుడైన జర్నలిస్ట్‌గా సమాజంలో మార్పునకు నిరంతరం కృషి చేసేవారన్నారు.

**ఆత్మకు శాంతి చేకూరాలి: డిప్యూటీ సీఎం పవన్**

ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో అనుభవం కలిగిన పాత్రికేయుడు తన్నీరు ఆదినారాయణ మృతి బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈటీవీ తెలంగాణ బ్యూరో చీఫ్‌గా బాధ్యతల్లో ఉన్న ఆదినారాయణకి వర్తమాన రాజకీయాలు, ప్రజా సమస్యలపై ఎంతో అవగాహన ఉందన్నారు. ఇటీవలి కాలంలో అనారోగ్యానికి గురైన ఆయన కోలుకుంటారని ఆశించాను. ఇంతలో మరణ వార్త వచ్చింది. ఆదినారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు పవన్ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

**దిగ్భ్రాంతికి గురి చేసింది: మంత్రి లోకేష్**

ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ టి.ఆదినారాయణ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. ఆయన మృతికి బాధాతప్త హృదయంతో అశ్రునివాళులు అర్పిస్తున్నానన్నారు. రెండున్నర దశాబ్దాలుగా ఈటీవీలో పని చేస్తూ జనం సమస్యల పరిష్కారానికి కృషిచేసిన నిబద్ధతగల జర్నలిస్టుని కోల్పోయామంటూ, ఆయన కుటుంబానికి మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
ఆదినారాయణ గురువారం ఉదయం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో అపార్టుమెంట్‌పై వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆదినారాయణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన సుమారు 25 ఏళ్లుగా ఈటీవీలో పనిచేస్తున్నారు.

చైతన్యరథం

# ప్రతి తరగతికి ఒక టీచర్

- వచ్చే ఏడాది నుంచి ప్రాథమిక పాఠశాలల్లో అమలు
- తొలుత ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- సంస్కరణల అమలు, ప్రమాణాల మెరుగుదలలో టీచర్లకు భాగస్వామ్యం
- ఐదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా ఏపీ స్కూళ్లను తయారు చేస్తాం
- టీచర్‌గా మారి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టిన లోకేష్
- శ్రీకాకుళంలో ఎలిమెంటరీ స్కూలును తనిఖీ చేసిన మంత్రి లోకేష్



శ్రీకాకుళం(చైతన్యరథం): వచ్చే ఏడాదీ నుంచి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి క్లాసుకు ఒక టీచర్ విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. శ్రీకాకుళం ఎచ్చెర్ల వీధిలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూలులో మంత్రి నారా లోకేష్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 1నుంచి 5వ తరగతి విద్యార్థుల తరగతి గదులను మంత్రి పరిశీలించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల చదువు కొనసాగుతున్న తీరుపై వాకబు చేశారు. మీకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏమిటని ప్రశ్నించినపుడు ఇంగ్లీషు, ఈవీఎస్ సబ్జెక్టులని విద్యార్థులు చెప్పారు. స్కూలులో మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? అమ్మా,నాన్నలు ఏం చేస్తున్నారు? యూనిఫాం, బ్యాగ్స్ బాగున్నాయా? తదితర ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల వర్క్ బుక్‌ను పరిశీలించిన మంత్రి చిన్నారుల హ్యాండ్ రైటింగ్ బాగుందని కితాబిచ్చారు. హ్యాండ్ రైటింగ్ మెరుగుదల కోసం కాపీ రైట్ బుక్స్ రాయిస్తున్నామని టీచర్లు చెప్పగా, వారిని అభినందించారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ఇదే విధానాన్ని అమలుచేసే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ చెప్పారు. మధ్యాహ్న భోజనంపై స్థానిక ఆహారంపై విద్యార్థులు మక్కువ చూపుతున్నందున, వాటిని మెనూలో చేర్చే అంశాన్ని పరిశీలించాల్సిందిగా అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు.

## టీచర్‌గా మారిన మంత్రి లోకేష్

స్కూలు తనిఖీ సందర్భంగా మంత్రి లోకేష్ టీచర్‌గా మారి విద్యార్థుల ఐక్యూ టెస్ట్ చేశారు. పలు వస్తువుల పేర్లను ఇంగ్లీషులో అడిగి తెలుగులో సమాధానాలు రాబట్టారు. చిన్నారులు హుషారుగా సమాధానాలివ్వడం, అల్లరి చేస్తూ కేరింతలు కొట్టడంపై మంత్రి లోకేష్ ఆనందం వ్యక్తంచేశారు. అబ్బాయిలు క్లాస్ రూమ్ తలుపు విరగ్గొట్టారని ఒక బాలిక చెప్పడంతో... మీరు రౌడీల మాదిరి ఉన్నారురా అంటూ సరదాగా వారితో చమత్కరించారు. చిన్నప్పుడు తాను కూడా అల్లరి చేసేవాడినని చెప్పారు. విద్యార్థులకు ఏం కావాలని అడిగినపుడు బెంచీలు కావాలని చెప్పడంతో త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి, ముఖ్యంగా అమ్మను బాగా చూసుకోవాలని చెప్పారు. అలాగే చేస్తామంటూ విద్యార్థులు ముకుమ్మడిగా సమాధానమిచ్చారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ బాగున్నాయని మంత్రి లోకేష్ మెచ్చుకున్నారు.

## టీచర్లు, ఎంఇఓతో మంత్రి సమావేశం

తరగతి గదుల పరిశీలన అనంతరం టీచర్లు, ఎంఇఓ, స్కూలు సిబ్బందితో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ప్రభుత్వ స్కూళ్లపై అవగాహన కోసమే తాను ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ స్కూలు నిర్మాణం జరిగి వంద సంవత్సరాలు అయిందని టీచర్లు చెప్పగా, మంత్రి ఆశ్చర్యం వ్యక్తంచేశారు. కొన్ని తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని, తామే సొంతంగా రూ.50వేలు ఖర్చుచేసి చిన్నచిన్న మరమ్మతులు చేయించినట్లు చెప్పారు.

నాడు-నేడు ఫేజ్ -1, ఫేజ్ -2 లో తమ స్కూలుకు ఎటువంటి నిధులు విడుదల కాలేదన్నారు. వర్షం వచ్చినపుడు తరగతి గదుల్లోకి నీరు వస్తోందని, మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని కోరారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ స్కూళ్లలో తొలుత కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, తర్వాత అన్నింటినీ ఒకేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ స్కూలులో అటెండెన్స్, ఫలితాలు బాగున్నాయని మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. జీతం సరిగా అందడంలేదని ఆయా చెప్పగా, అటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంఇఓను మంత్రి లోకేష్ ఆదేశించారు.

## ప్రమాణాల మెరుగుదలకు భాగస్వామ్యం వహించండి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు కలెక్టర్ నుంచి టీచర్ వరకు అందరూ భాగస్వామ్యం వహించాలని మంత్రి లోకేష్ కోరారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా ఏపీ స్కూళ్లను తీర్చిదిద్దుతామని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత చర్యలకారణంగా పలు తప్పులు జరిగాయని, ఈసారి అలాంటివి చోటుచేసుకోకుండా ప్రణాళికాబద్ధంగా సంస్కరణలు అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులన్నింటినీ ఒకేసారి మార్చడం సాధ్యం కాదని చెప్పారు. స్కూళ్లలోని మౌలిక సదుపాయాల వాస్తవ చిత్రాలను ఎప్పటికప్పుడు డ్యాష్ బోర్డులో అప్ లోడ్ చేయాలని ఎంఇఓను ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్కూళ్లలో నాణ్యత పెంచేందుకు టీచర్ల సలహాలు తీసుకున్నారు. సబ్జెక్టుల వారీగా బోధనకు స్కూల్ అసిస్టెంట్లు తక్కువగా ఉన్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. ఇటీవల వర్క్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా కొన్నింటిని సరిచేశామని, వచ్చే ఏడాది మరింత పకడ్బందీగా అమలుచేస్తామని చెప్పారు. మంత్రి లోకేష్ వెంట ఎమ్మెల్యే గొండు శంకర్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ఉన్నారు.















# వైసీపీ హయాంలో దళితులపై యథేచ్ఛగా దమనకాండ

- సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలి
- మంత్రి లోకేష్‌కు దళిత సంఘాల వినతి
- విశాఖలో మంత్రి "ప్రజాదర్బార్"
- స్థానిక ప్రజల నుంచి వినతుల స్వీకరణ

విశాఖపట్నం(చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ పర్యటనలో రెండో రోజు గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాల యంలో "ప్రజాదర్బార్" నిర్వహించారు. మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి ప్రజలు తమ సమస్యలు విన్న వించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యుత్ బిల్లు 300 యూనిట్లు దాటిందనే నెపంతో గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన ఇంజనీరింగ్, డిగ్రీ విద్యా ర్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని విస్తృత దళితసంఘాల ఐక్యవేదిక ప్రతి నిధు లు కోరారు.ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలను ప్రభు త్వం స్వాధీనం చేసుకుని విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, గత వైసీపీ ప్రభుత్వంలో దళితుల హత్యలు, దాడులపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించా లని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ సుధాకర్ అంశం, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం, కోడికత్తి శ్రీను, కిరణ్‌కుమార్ హత్య వంటి కేసులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. పరిశీలించి చర్య లు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.



## కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కరించాలి

కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ ప్రతినిధులు.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు విధానంలో డీఎంఈ, ఏపీవీవీపీ, డీపీహెచ్, ఎస్‌హెచ్‌ఎం విభాగా లలో పనిచేస్తున్న నర్సులను రెగ్యులర్ చేయాలని, వంద శాతం గ్రాస్ జీతం అమలు చేయాలని, పరస్పర అంగీకార బదిలీలు అమలుచేయాలని, బీమా అందిం చాలని కోరారు.

జర్నలిస్టులకు 4 సెంట్లు చొప్పున ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు రూ.10వేల పెన్షన్ సదుపాయం, కరోనాతో మృతి చెందిన వారికి పరిహారం, తదితర సమస్యలు పరిష్కరించాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి మండలం కోడూరులో ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో తమ తండ్రికి కేటాయించిన 5.22





ఎకరాల భూమిని వైసీపీ అండతో కొందరు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ఎస్.నాగమణి, జి.జయలక్ష్మి కోరారు.

డీఎస్సీ 2008 నోటిఫికేషన్‌లో ఎంపికై నష్టపోయిన అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని ఏపీ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధుకు విజ్ఞప్తి చేశారు.

రష్యాలో వైద్యవిద్య అభ్యసిస్తున్న తమ పిల్లలకు ఎన్టీఆర్ విదేశీ విద్యాదీవెన టీసీ ఓవర్ సీస్ స్కాలర్ షిప్ మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

భర్త చనిపోయిన తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయడంతో పాటు జీవనోపాధి కల్పించాలని విశాఖకు చెందిన గంటిపల్లి నూకరత్నం విజ్ఞప్తి చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున చేరుకున్న నేతలు, కార్యకర్తలను కలిశారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.









# డిక్లరేషన్ సాంప్రదాయాన్ని జగన్ పాటిస్తే బాగుంటుంది!

- దేవుడి జోలికెళ్తే ఏమవుతుందో జగన్ ఎన్నికల్లో చూశారు
- రెడ్‌బుక్ పని ప్రారంభమైంది... తప్పుచేసిన వారిని వదలం
- విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా కృషి
- సాక్షి చదివినా, చూసినా ఆరోగ్యానికి హానికరం
- విలేకరుల సమావేశంలో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్




శ్రీకాకుళం(చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్ దేవుడి జోలికి వెళితే ఏమైందో గత ఎన్నికల్లో మీరంతా చూశారు.. మనం ఏ మతానికి చెందిన వారమైనా అన్ని మతాలను గౌరవించాలి.. మేం చర్చి, మసీదులకు వెళ్లినపుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటాం.. తిరుమల వెళ్తానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సాంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుందని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.

శ్రీకాకుళంలో స్కూలు పరిశీలన అనంతరం లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... తిరుమల లడ్డూ నాణ్యతా లోపంతోపాటు అనేక సమస్యలను భక్తులు యువగళం పాదయాత్రలో తన దృష్టికి తెచ్చారన్నారు. అధికారం లోకి వచ్చాక టీటీడీని ప్రక్షాళన చేయాలని ఈఓకు చెప్పాం. నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ రూ.250 కోట్లు ఉండాలన్న నిబంధనను అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి రూ.150కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారు? తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశాం. ఆ కమిటీ విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయి. ఇప్పుడు తిరుమల లడ్డూ నాణ్యత బాగుందని వైసీపీ ప్రజాప్రతినిధులు కూడా చెబుతున్నారని మంత్రి లోకేష్ అన్నారు.

## సాక్షి చదివినా, చూసినా ఆరోగ్యానికి హానికరం

సాక్షి పత్రిక చదివినా, సాక్షి టీవీ చూసినా ఆరోగ్యా నికి హానికరం. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రమంత్రి కుమారస్వామి,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పారు. ప్రైవేటీకరణ లేదని నేను, మా ఎమ్మెల్యేలందరం బుధవారం స్పష్టం చేశాం. విశాఖ ఉక్కును బతికించడంకోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. వైసీపీ నాయకులు ఎందుకు కంగారు పడుతున్నారో అర్థం కావడం లేదు. ఇటీవల వరదలు సంభవిం చిన సమయంలో కష్టాల్లో ఉన్న ప్రజలకు మేం అండగా నిలబడ్డాం. జగన్ ప్రజాధనంతో 2 బుల్లెట్ ప్రూఫ్ కార్లు కొనుక్కున్నారు కానీ ఏ నాడు జనం ముందుకు వెళ్లలేదు. ఎవరు అసలైన ప్రజానాయకులో రాష్ట్రప్రజలకు అర్థమైందని మంత్రి లోకేష్ అన్నారు.

## జగన్ మాదిరి మేం పారిపోయే వ్యక్తులం కాదు!

సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరుల ప్రశ్నలకు లోకేష్ సమాధానమిస్తూ జగన్ లా మేం పారిపోయే వ్యక్తులం, కాదు. ఇప్పటికే పెన్షన్లు, మెగా డీఎస్సీ హామీలను అమలు చేశాం. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్ప టికే ప్రకటించారు. పథకాల అమలుపై మాకు చిత్తశుద్ధి ఉంది. ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకుంటాం. జగన్‌లా మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. తప్పు చేయక పోతే ఆనాడు వారు ఎందుకు భయపడ్డారు? ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలమధ్యనే ప్రజావేదిక నిర్వహిస్తున్నారని మంత్రి లోకేష్ చెప్పారు.

## రెడ్ బుక్ పని ఇప్పటికే ప్రారంభమైంది

గత ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారు. వారి హయాంలో ఆయా వర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు. రెడ్‌బుక్‌పై వస్తున్న విమర్శలకు మంత్రి సమాధానమిస్తూ... ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి శిక్ష తప్పదని నేను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నా. ఆ ప్రకారం ఇప్పటికే రెడ్ బుక్ అమలు ప్రారం భమైంది. చట్టాన్ని అతిక్రమించి తప్పుచేసిన వారిని వదిలేది లేదు. ఇందులో భాగంగా ఐపీఎస్‌లు కూడా సస్పెండ్ అయ్యారు. రైట్ ప్లేస్‌లో రైట్ పర్సన్ ఉండాలన్నదే మా ప్రభుత్వ అభిమతమని లోకేష్ స్పష్టం చేశారు.

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ ప్రభుత్వం

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రస్తుతం మా ముందున్న లక్ష్యం. ఇందుకోసం ప్రణాళికా బద్ధంగా పనిచేస్తున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2500 కోట్లు, గుడ్లు, చిక్కీలకు రూ.200 కోట్లు బకాయిలుపెట్టి వెళ్లారు. అన్నింటినీ తీర్చుకుంటూ వస్తున్నాం. జగన్ ధ్వంసం చేసిన విద్యా వ్యవస్థను ఒక పద్ధతి ప్రకారం బాగుచేస్తాం. అందులో భాగంగానే నేను జిల్లాల పర్యటనకు వెళ్లినపుడు ఒకరోజు పూర్తిగా స్కూళ్ల పరిశీలనకు కేటాయిస్తున్నాను. వాస్తవాలను తెలుసుకోవడానికి స్కూళ్లను తనిఖీ చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాల మెరుగుదలకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు తల్లిదండ్రులు, టీచర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం వహించాలి. ఇందుకోసం పేరెంట్ - టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి నుంచి వార్డు మెంబరు వరకు అందరం ఈ సమావేశాలకు హాజరై పాఠశాలల మెరుగుదలకువారి సలహాలు తీసుకుంటాం. పాతర్లపల్లిలో నిర్మాణంలో ఉన్న నాడు - నేడు స్కూలు భవనం గోడకూలి విద్యార్థి మృతి చెందిన ఘటనపై అధికారుల నుంచి నివేదిక కోరాం. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని లోకేష్ చెప్పారు.

# ఎల్లలుదాటుతోన్న దాతృత్వం!

అమరావతి (చైతన్య రథం): వరద కష్టం నుంచి బాధితులను బయటకు తెచ్చే బాధ్యతను ప్రజలు భుజానికెత్తుకున్నారు. సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబే ఈ మాటన్నారు. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.602 కోట్ల సాయంలో రూ.400 కోట్లు ప్రజలు విరాళాలుగా అందించినవేనని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు. విజయవాడను తాకిన వరద ఒకింత నష్టం చేకూర్చినా.. విపత్తుల సమయంలో ప్రజల ఔదార్యం, దాతృత్వం ఎంత బలంగా ఉంటుందోనన్న విషయాన్ని మాత్రం భారీ వరదలే తేల్చి చెప్పాయి. ఇదిలావుంటే, సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పలువురు వరద బాధితులకు విరాళాలు అందించారు. వారిలో నందమూరి సంధ్యారాణి రూ.5.25 లక్షలు, హైదరాబాద్ ఎయిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ వి నాగమల్లేశ్వరరావు రూ.5లక్షలు, బొల్లినేని కీర్తి రూ.3.5 లక్షలు, పాండు రంగారావు రూ.2.5 లక్షలు, డి.శ్రీనివాసరావు రూ.1 లక్షా 66 వేల 666, డాక్టర్ బుచ్చిరామయ్య రూ.లక్ష, ఆర్.కొండలరావు రూ.లక్ష, ఎస్.హరినాథరెడ్డి రూ.50 వేలు వరద బాధితుల కోసం సీఎం సహాయనిధికి విరాళాలుగా అందించారు.



















# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం(చైతన్యరథం): సింహాచలంలో వేంచేసి ఉన్న శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం లోకేష్ స్వామివారికి పూజలు నిర్వహించారు. వేదపండితులు లోశేష్‌కు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.















# 100 రోజులు 100 విజయాలు

## ఇది మంచి ప్రభుత్వం!



2024 జూన్ 12న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసి సెప్టెంబర్ 19కి వంద రోజులైంది. రాష్ట్ర ఖజానాను జగన్‌రెడ్డి దివాళా తీయించారు. రూ.10 లక్షల కోట్ల అప్పు –లక్ష కోట్లు బకాయిలు పెట్టాడు. గత 100 రోజుల్లో జగన్ పూటకో అబద్ధం, రోజుకో కుట్ర చేస్తున్నారు. 100 రోజుల పాలనలో చంద్రబాబు ప్రభుత్వం ఏమీ చేయలేదని, అందుకే లడ్డూ ప్రసాదంలో కల్తీ, ప్రకాశం బ్యారేజీ బోటు కుట్ర అనేవి డైవర్షన్ రాజకీయాలంటూ జగన్ రోజూ అబద్ధాలు చెబుతున్నాడు. ఇన్ని కుట్రలు, అబద్ధాలు, నిధుల కొరత మధ్య చంద్రబాబు ప్రభుత్వం 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి రికార్డు సృష్టించింది. కేంద్రం నుంచి విభజన చట్టం హామీలు కొన్ని సాధించగలిగింది.

మొదటి వందరోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు. అమ్మ ఒడి ప్రారంభించింది 7వ నెలలోనే కానీ అధికారానికి వచ్చిన 100 రోజుల్లో కాదు. మళ్లీ జగనే వచ్చివుంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. పింఛన్ రూ.3 వేలకే పరిమితమై ఉండేది. ధాన్యం బకాయిలు వచ్చి వుండేవి కాదు. ప్రజలు భయభయంగా బతకాల్సి వుండేది. విపత్తుల్లో ప్రజలను గాలికొదిలేసి ఉండేవాడు. నేడు చంద్రన్న చల్లని పాలనలో బందిపోట్లలా దోచుకున్న జగన్ ముఠా తప్ప, ప్రజలు, ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, మీడియా స్వేచ్ఛగా జీవిస్తున్నారు.

ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరద విపత్తుల్లో పంట నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.25 వేలు, నీట మునిగిన ఇంటికి రూ.25 వేలు, చిరు వ్యాపారులకు రూ.25 వేలు, మగ్గం దెబ్బతిన్న చేనేత కార్మికులకు రూ.25 వేలు, దెబ్బతిన్న ఆటోలకు రూ.10 వేలు సాయం అందించి దేశానికే ఆదర్శంగా నిలిచింది ఎన్డీయే ప్రభుత్వం. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభించడం జరిగింది. డిప్యూటీ సీయం పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించారు. రూ. 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకేరోజు సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది.

### 100 రోజుల్లో సాధించిన

## ప్రముఖ విజయాలు

1) ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1నే ఇళ్లవద్ద రూ.4వేలు ఇవ్వడం జరిగింది. బకాయిలు రూ.3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్‌ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి.
2) నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు. తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటివరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారు.
3) పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు.
4) విజయవాడ వరద బాధితులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రతిఇంటికి 25 కేజీల బియ్యం, 2 కేజీల బంగాళదుంపలు 2 కేజీల కందిపప్పు, 1 కేజీ చక్కెర, 1 లీటర్ పామాయిల్, బిస్కట్లు అందించింది. ఆదివాసి ప్రాంతాల్లో జగన్ ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు 5 కేజీల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 టమోటాలు, 4 బంగాళాదుంపలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది.
5) హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు.
6) డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచారు.
7) ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమరావతికి రూ.15వేల కోట్లు మంజూరు చేసింది.
8) పోలవరం నిర్మాణానికి రూ.12,500 కోట్లు కేంద్రం అనుమతి పొందారు.
9) కర్నూలుజిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ.25వేల కోట్లు పెట్టుబడులు, 75వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించింది.
10) వాట్సాప్ సందేశానికి స్పందించిన మంత్రి నారా లోకేష్, 25మంది దివ్యాంగ విద్యార్థుల మార్కుల మెమోల్లో మార్పులు చేసి ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు చొరవ చూపించారు.
11) డిప్యూటీ సీయం పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించారు. రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకేరోజు సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది.
12) ప్రజావేదిక, ప్రజాదర్బార్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ 50 వేలకు పైగా అర్జీల స్వీకరణ.



గురజాల మాల్యాద్రి
చైర్మన్-టీడీపీ నాలెడ్జ్ సెంటర్

13) ఉత్తరాంధ్ర, రాయలసీమలోని 7 వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుండి ప్రత్యేక నిధులు కేటాయించారు.అదనంగా ప్రకాశంజిల్లాను చేర్చారు.
14) విశాఖ రైల్వే జోన్‌కు మడపర్లోవలో 52 ఎకరాలు పూర్తి హక్కులతో భూముల కేటాయింపు.
15) పంచాయతీలకు రూ.1,452 కోట్లు విడుదల చేసింది. జగన్ ప్రభుత్వం పంచాయతీలు, మున్సిపల్ నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్లించింది.
16) టీడీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు విడుదల చేసింది.
17) ఆరోగ్యశ్రీకి జగన్ రూ.1600 కోట్లు బకాయిలు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.700 కోట్లు బకాయిలు చెల్లించింది.
18) నీరు–చెట్టు బకాయిలు రూ.256 కోట్లు చెల్లింపు జరిగింది.
19) రాజధాని కౌలు రైతుల బకాయిలు రూ.400 కోట్లు చెల్లించారు.
20) పేదల గృహనిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు చెల్లింపు
21) వరదల్లో పంట నష్టం ఎకరాకు రూ.2 వేలనుండి రూ.10 వేలకు పెంపు.
22) జగన్ రేషన్ బియ్యం మాత్రమే ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం బియ్యంతోపాటు పంచదార, గోధుమపిండి కూడా ఇచ్చింది. మార్కెట్‌లో కందిపప్పు రూ.180 ఉంటే దాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా రూ.150కి అందించారు. కొత్తగా మరో 4 వేల రేషన్ షాపులను ప్రారంభించబోతున్నారు.
23) అక్రమ కేసుతో ఓ మహిళను వేధించిన ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేసి రాష్ట్రంలో రికార్డ్ సృష్టించింది.
24) ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టారు. సెప్టెంబర్ 19నుంచి ఆన్ లైన్ బుకింగ్ అందుబాటులోకి పోర్టల్, యాప్.
25) విషపూరిత మద్యం స్థానంలో నాణ్యమైన అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉంచారు. మద్యం ధరలు తగ్గుదలకు కృషి చేయడం జరుగుతోంది.
26) చేనేత వృత్తిదారులకు జీఎస్టీ ఎత్తివేత, గృహ నిర్మాణానికి అదనంగా రూ.50వేలు మంజూరు చేయడం జరిగింది.
27) మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేయడమైంది.
28) నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.15 వేల నుండి రూ.25 వేలకు పెంచారు.
29) 90మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించడమైంది. కోయభారతి టీచర్ పోస్టులు 700 భర్తీ.
30) ఉపాధి పథకం ద్వారా 6.50 కోట్ల పనిదినాలు పెంచడంవల్ల 54 లక్షల మందికి అదనంగా లబ్ధి చేకూరుతోంది.
31) సీఎం చంద్రబాబు పది రోజులు విజయవాడలో బస్‌లోనే ఉండి వరద బాధితులకు సత్వర సహాయ చర్యలు చేపట్టారు. రెట్టింపు సహాయాన్ని అందించారు.
32) యుద్ధప్రాతిపదికన విజయవాడ వరద బాధితులకు టిఫిన్, భోజనాలు 10 రోజుల్లో 1.14 కోట్ల మందికి, వాటర్ బాటిల్స్ 1.12 కోట్లు, పాల పాకెట్లు 35 లక్షలు, బిస్కెట్ పాకెట్స్ 46 లక్షలు, కోడిగుడ్లు 4 లక్షలు, కూరగాయలు 3,385 క్వింటాళ్లు అందించడమైంది.
33) అచ్యుతాపురం ఫార్మా ప్రమాద మృతులు 17మందికి ఒక్కొక్కరికి కోటి చొప్పున 17 కోట్లు, తీవ్రంగా గాయపడ్డ 36 మందికి ఒక్కొక్కరికి రూ.50 లక్షలు, గాయపడ్డ 10మందికి ఒక్కొక్కరికి 25 లక్షల ఆర్థిక సాయం అందించడం జరిగింది.
34) తుంగభద్రలో కొట్టుకుపోయిన గేటును వరద సమయంలోనే బిగించి రాయలసీమకు సాగు, తాగునీటికి రక్షణ కల్పించడమైంది.
35) బుడమేరు గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చడమైంది.
36) ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించిన 3 ఐరన్ బోట్లను తొలగించడమైంది.
37) బీపీసీఎల్ కంపెనీ ఏపీలో 70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.
38) ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలపై జీవో విడుదల.
39) ప్రభుత్వ ఉద్యోగులకు 1నే జీతాలు.
40) ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిదాతల పేర్లు.
41) అర్చకుల వేతనాలు రూ.10 వేల నుండి రూ.15 వేలకు పెంపు.
42) గృహ నిర్మాణానికి రూ.4లక్షలు పెంపు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు పట్టా.
43) ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వ గ్యారంటీతో రూ.1000 కోట్ల రుణాలు.

- (మిగతా వివరాలు 8లో)

# కమీషన్లకు కక్కుర్తిపడి

# తిరుమలను అపవిత్రం చేశారు

- పశ్చాత్తాపం లేకపోగా నాటకాలు ఆడుతున్నారు
- తప్పు చేయలేదని నిరూపించుకునే దమ్ముందా?
- జగన్‌రెడ్డిపై కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని వైసీపీ ప్రభుత్వం అపవిత్రం చేసిందని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి ధ్వజమెత్తారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి ప్రసాదం లడ్డూను కూడా అపవిత్రం చేశారు..నేడు ప్రజలు ఛీకొడుతుంటే కొత్త కొత్త నాటకాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. లడ్డూలు తయారు చేసే నెయ్యిలో కల్తీ జరిగిన మాట అక్షరాల వాస్తవం.. దీనివల్ల ఎంతోమంది మనోభావాలు దెబ్బతిన్నాయని మండి పడ్డారు. కమీషన్లకు కక్కుర్తిపడి దురాగతా లకు పాల్పడ్డారు. జూలై నెలలో దర్శనానికి వెళ్లినప్పుడే మేం తిరుమల తిరుపతి దేవస్థానం వారికి లడ్డూ నాణ్యత లేదని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాం. వైసీపీ నేతలు తప్పు చేసి పశ్చాత్తాప పడక పోగా బుకాయిస్తున్నారు. దొంగతనం చేసి దొంగే... దొంగ దొంగ అని అరచినట్లుంది వారి తీరు అని మండిపడ్డారు. వారి నాట కాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. టీడీపీ పాలనలో ఏదో జరిగిందని అందుకే (సంప్రోక్షణ) శుద్ధి చేస్తున్నామని వైసీపీ నాయకులు చెబుతుంటే ప్రజలు నవ్వుకుం టున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో రివర్స్ టెండరింగ్ అని చెప్పి కమీషన్లకు కక్కుర్తి పడ్డారు. ఈ రివర్స్ టెండరింగ్‌ను టీటీడీకి కూడా అంటించారు. కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీకి పాల్పడడం బాధాకరమన్నారు. లిక్కర్ స్కాంలో నింది తులైన వ్యక్తులు, హత్య కేసులో నిందితులైన వ్యక్తులను తిరుపతి తిరుమల పాలక మండలిలో ఉంచితే ఇలాంటి పనులు చేయకుండా ఉంటారా? జగన్ తన సీబీఐ కేసుల్లో విచార ణకు కోర్టులు పిలిస్తే వెళ్లడు.లడ్డూల విషయంలో మాత్రం సీబీఐ విచారణ కావాలని అడు గుతాడు. ఆ తర్వాత మాట మార్చి ఎటు వంటి విచారణకైనా సిద్ధమంటూనే రెండవ వైపు ఏ విధమైన విచారణ జరగకూడదని జగన్‌రెడ్డి అండ్ కో కోర్టుకు వెళుతున్నారు. సిట్ విచారణకు ఆదేశిస్తే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులనా మనం ఎన్నుకున్నదని ప్రజలు కూడా వారి ని ఛీకొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టుకు వెళ్లి ఈ లడ్డూ వ్యవహారంపై ఎవరూ మాట్లాడకూడదని జగన్‌రెడ్డి ఒక ఆర్డర్ తెచ్చుకునే



ప్రయ త్నం చేస్తున్నాడు. ఎన్నికలప్పుడు వివేకానందరెడ్డి హత్య గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టుకు వెళి ఆర్డర్ తెచ్చుకున్నట్టే ఈరోజు కూడా ఆదే పని చేసే ప్రయత్నం చేస్తున్నా రు. తప్పు చేయలేదని మాట్లాడుతున్న ఆయన తప్పు చేయలేదని నిరూపించు కోవాలని హిత వుపలికారు. లడ్డూలో వాడే నెయ్యిని కల్తీ చేసినట్లు ల్యాబ్ రిపోర్టు కూడా ఇచ్చింది.. హిందువుల ఆచారా లను, సాంప్రదాయాలను సంస్కృతిని దెబ్బ కొట్టిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచి పోతారు. ఈ ఆపవాదును ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా చెరు పుకోలేరు.. ఇది ముమ్మాటికీ వాస్తవమని వ్యాఖ్యానించారు. ఇకనైనా వైసీపీ డ్రామాలు ఆపి లడ్డూ కల్తీ విచారణకు సహకరించి విచారణలో వచ్చి న ఫలితాలను అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. 11సీట్లతో గెలిచి చేయడానికి ఏ పని లేక తనపై ఆరోపణ లను ఎదుర్కోలేక నాటకాలకు తెరలేపారు. అధికారంలో ఉన్నప్పుడు ఏరోజూ బయట కు వచ్చి ప్రజలను కలిసిన పాపాన పోలేదు. ప్రతిపక్షంలో కూర్చొబెడితే నడవడం, తిరగడం, బయటకు రావడం చేస్తాడు. రాజకీయాలకు పనికిరాని వ్యక్తిగా తనను తాను నిరూపించు కుంటున్నాడు. రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు ప్రపంచంలోనే జగన్‌ను నమ్మే వ్యక్తి లేరు. జగన్ సతీమణి భారతికి ప్రసాదం ఇస్తే ఒక టిష్యూ పేపర్‌లో వేసి పక్కన పడేసిన సంద ర్భాన్ని సోషల్ మీడియాలో చూశాం. వారిద్దరికీ హిందూ మతం మీద గౌరవం లేకపోయినా పర్వాలేదు.. అగౌరవపరచ కుంటే చాలన్నారు. హిందువులు గౌరంగా భావించే ప్రసాదాలను తినకూడదనుకుంటే మీరు అలాంటి కార్యక్రమాలకు వెళ్లకుండా ఉండాలి. కానీ వాటిని ప్రచార కార్యక్రమా లుగా వాడుకుని హిందువులను అవమాన పరచడమనేది చాలా అన్యాయమని వ్యాఖ్యానించారు.

# 100 రోజులు - 100 విజయాలు

*(7వ పేజీ తరువాయి)*

44) 77వేలమంది సీబీఎస్ఈ విద్యార్థులకు స్టేట్‌బోర్డులో పరీక్షలు రాసే వెసులుబాటు. ఆయాలు, వాచ్‌మెన్‌ల జీతాలు, ఇతర బకాయిలు రూ.89 కోట్లు విడుదల.
45) సౌదీ ఎడారిలో దుర్భర స్థితిలో ఉన్న మామిడి దుర్గ, జుబేద, జుబేర్, వీరేంద్రను స్వదేశానికి తెప్పించిన మంత్రి లోకేష్.
46) అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాడియా అల్మాస్‌కు రూ.3లక్షల ఆర్థిక సాయం.
47) రాష్ట్రంలో భారీ విస్తరణ ద్వారా 15 వేల ఉద్యోగాల కల్పనకు హెచ్‌సీఎల్‌ను ఒప్పించిన నారా లోకేష్.
48) ఫ్యాక్స్ కాన్‌ను ఒప్పించి ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్ల తయారీ.
49) ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యూవబుల్ ఎనర్జీలలో పెట్టుబడులు పెట్టేందుకు టాటా గ్రూప్ సంసిద్ధత.
50) గత ప్రభుత్వం బకాయిపెట్టిన గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్‌లకు 178.5 కోట్లు విడుదల.
51) అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కేతావత్ చరణ్ నాయక్‌కు 3 లక్షల ఆర్థిక సాయం అందజేత.
52) మదనపల్లె డిగ్రీ కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి 23 నెలలుగా బకాయిపడ్డ జీతాలు విడుదల.
53) రూ.5 వేల కోట్ల సాయంతో సూర్యలంక, శ్రీశైలం, రాజమహేంద్రవరం, సంఘమేశ్వరంలలో పర్యాటకం అభివృద్ధికి కేంద్రం ముందడుగు,
54) డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జీవోఐఆర్.ఏపీ.జీవోవీ వెబ్ సైట్ పునరుద్ధరణ
55) తిరుపతి సహా అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డుల లో మెంబరుగా ఒక బ్రాహ్మణ వర్గానికి చోటు.
56) ధూప దీప నైవేద్యాలకు రూ.50 వేలలోపు వార్షికాదాయంవున్న గుడులకు సాయం రూ.5 వేలనుండి 10 వేలకు పెంపు. రూ.50 వేలకు పైనున్న గుడులకు రూ.10 వేల నుండి 15వేలకు పెంపు.
57) వరదల్లో చనిపోయిన వారి కుటుంబాల ఒక్కొక్కరికి రూ.5 లక్షలు.
58) 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.
59) రూ.2,800కోట్ల పెట్టుబడులతో గోద్రేజ్ కంపెనీ రాష్ట్రానికి రాక.
60) జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లలో 100 మహిళా వసతి గృహాల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం.
61) తెలంగాణా నుంచి రూ.250 కోట్లు బకాయిలు రాబట్టడమైంది.
62) మహిళల ఉచిత ప్రయాణ నిమిత్తం 1489 కొత్త బస్సుల కొనుగోలు.
63) ఉపాధి హామీ పథకం మెటీరియల్ క్రింద రూ.2 వేల కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం.
64) భోగాపురం ఎయిర్ పోర్టును సీఎం, కేంద్ర మంత్రి సందర్శన.
65) యూట్యూబ్, గూగుల్, మహీంద్ర వంటి ప్రముఖ కంపెనీలతో భేటీలు.
66) టీటీడీ లడ్డూల నాణ్యత పెంపు.
67) ముచ్చుమర్రి గ్యాంగ్ రేప్ నేరస్థులపై కఠిన చర్యలు.
68) కౌలు రైతులకు కోఆపరేటివ్ బ్యాంకు రుణాలు.
69) మైనార్టీ విద్యార్థులకు టెట్‌లో ఉచిత శిక్షణ కోసం 19 కేంద్రాల ఏర్పాటు.
70) 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పునరుద్ధరణ.
71) మదనపల్లె భూ కబ్జాలపై పబ్లిక్ హియరింగ్ సదస్సులు.
72) భోగాపురం,విశాఖ భూకబ్జాలపై పబ్లిక్ హియరింగ్.
73) తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మంత్రులు, పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ అర్జీల స్వీకరణ.
74) సీఎం పర్యటనలకు పరదాలు లేవు, ట్రాఫిక్ అంతరాయాలు లేవు, చెట్ల నరికివేతలు లేవు.
75) గత ప్రభుత్వ దోపిడీలపై 7 శ్వేతపత్రాలు విడుదల. మైనింగ్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సస్పెన్షన్లు.
76) విభజన సమస్యలపై ఏపీ, టీఎస్ ముఖ్యమంత్రుల భేటీ.
77) రాజధాని రైతులకు కౌలు ఐదేళ్ల పొడిగింపు.
78) ఇళ్లు లేదని గోడు చెప్పుకున్న రాములు నాయక్‌కు ఇళ్ల కేటాయింపు.
79) రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు.
80) స్కాన్ చేస్తే భూమి సరిహద్దులు, లొకేషన్ వచ్చేలా క్యూ ఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు.
81) భూముల రీసర్వే నిలిపివేత.
82) గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు.
83) శ్రీశైలంలో జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి - 20ఏళ్ల తరువాత జూలైలో నిండిన శ్రీశైలం రిజర్వాయర్.
84) జలకళతో కనిపిస్తోన్న రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లు.
85) ఆరుద్రకు ఆర్థిక సహాయం అందజేత.
86) అమరావతి రింగ్‌రోడ్డు, రైల్వేలైన్‌కు కేంద్రం ఆమోదం.
87) విశాఖస్టీల్‌ను సందర్శించిన కేంద్రమంత్రి కుమారస్వామి -ప్రైవేటీకరణ చేయబోమని హామీ.
88) ఇళ్ల నిర్మాణాలకు రూ.4లక్షలకు పెంపు. పట్ట ణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లుకు పెంపు.
89) రూ.250 కోట్లతో ఎక్స్‌ఎల్ఆర్ఐ మేనేజ్‌మెంట్ స్కూల్.
90) పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా బీసీ ఉన్నతాధికారి పి.కృష్ణయ్య నియామకం.
91) యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బంగారుపాళెంలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు.
92) ఎన్టీఆర్ విదేశీ విద్య బకాయిలు రూ.32 కోట్లు విడుదల.
93) పోలవరం ఎడమగట్టు ప్రధాన కాల్వ విశాఖ వరకు ఉత్తరాంధ్ర సాగు, త్రాగు జలాలకు రూ.959 కోట్లు కేటాయింపులు, పాలనామోదం.
94) నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయ ల్యాండ్ అక్విజిషన్‌కు రూ.96కోట్లు ఆమోదం.
95) విద్యుత్ కోతలు లేవు. విద్యుత్ ఛార్జీల బాదుడు లేదు.
96) నూజివీడు ట్రిపుల్ ఐటీలో కలుషిత ఆహార ఘట నకు కారణమైన ఫుడ్ కాంట్రాక్టర్ల తొలగింపు.
97) రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతులకు రూ.290 కోట్లు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల.
98. ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిప్రదాతల పేర్లు పెట్టారు. జగనన్న విద్యాకానుక -సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర;జగనన్న గోరు ముద్ద కు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, జగ నన్న ఆణిముత్యాలుకు అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం.
99) విజయవాడలో హెల్త్‌యూనివర్సిటీకి డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా పేరు పునరుద్ధరణ.
100) ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ. 7.5లక్షల మందికి ఉపాధి లక్ష్యాలుగా సీయం చంద్రబాబు గుజరాత్‌లోని గాంధీనగర్ లో జరిగిన ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడుల సమావేశంలో పాల్గొన్నారు.

# నాడు ఉక్కుపాదం.. నేడు కపట ప్రేమ



## విద్యావ్యవస్థ నాశనానికి కంకణం

తన హయాంలో విద్యావ్యవస్థ నాశనానికి కంకణం కట్టుకున్న జగన్‌రెడ్డి..దారి తప్పిన విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్న కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడంలో ఆశ్చర్యం లేదు. మంచి జరుగుతుంటే ఓర్వలేని నైజం ఆయనది. మనిషికి నిలువెల్లా విషమే అని అంటుంటారు. అది ఇటువంటి వారిని చూసే పుట్టుకొచ్చి ఉంటుంది. తన మూర్ఖపు నిర్ణయాలతో సీబీఎస్ఈ తెచ్చి బైజూస్, ఐబీ కంటెంట్‌లతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఆయన.. సమస్యలపై పోరుబాట పట్టిన ఉపాధ్యాయులపైనా ఉక్కుపాదం మోపారు. మరుగుదొడ్లను శుభ్రం చేయించడం వంటి బాధ్యతలను అప్పగించి మానసికంగా హింసించారు. నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉపాధ్యాయులను తక్కువగా చూడటం మానుకోవాలంటూ కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఉపాధ్యాయులపై ప్రేమ ఒలకబోయటం ఆయన కపట నాటకానికి నిదర్శనం.

### సన్నద్ధత లేకుండానే సీబీఎస్ఈ

రాష్ట్రంలో సీబీఎస్ఈ అనుబంధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈ ఏడాది రాష్ట్ర బోర్డు పరీక్షలు రాసేందుకు వెసులుబాటు కల్పిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మంచి మనసుతో తీసుకున్న నిర్ణయాన్ని కూడా వక్రీకరించి నిత్యం తన రోత పత్రిక సాక్షిలో ప్రచారం చేయించడం సిగ్గుచేటు. గత వైకాపా ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ ఇవ్వకుండా వెయ్యి పాఠశాలలకు సీబీఎస్ఈ అనుబంధ గుర్తింపు తీసుకుంది. రాష్ట్ర బోర్డు పరీక్షలకు, సీబీఎస్ఈలకు వ్యత్యాసం ఉంటుంది. సీబీఎస్ఈ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతో పాటు పరీక్షల విధానంలోనూ మార్పులు చేయాల్సి ఉంటుంది. కానీ అవేమీ పట్టించుకోకుండా సీబీఎస్ఈ విధానం తీసుకొచ్చారు.

### ప్రపంచ బ్యాంకు రుణం కోసం అసంబద్ధ నిర్ణయాలు

ప్రభుత్వ పాఠశాలలను ఉద్ధరిస్తాం..విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పిస్తామని ఊదరగొట్టిన జగన్‌రెడ్డి అండ్ కో రూ.1862 కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంకు రుణం కోసం అదే బడులకు తూట్లు పొడిచింది నిజం. ప్రపంచ బ్యాంకు రుణం కోసం ప్రభుత్వ బడులను మూసివేసి టీచర్ పోస్టులను రద్దు చేయించడాన్ని విద్యారంగ నిపుణులే తప్పుపట్టారు. అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయుల భవిష్యత్తును రోడ్డు మీదకు జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్త పాలనను ఎలా మరిచిపోతారు? సబ్జెక్టు టీచర్లతో బోధనంటూ 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో కలిపేసి ఒక మూర్ఖపు నిర్ణయంతో సెకండరీ గ్రేడ్ టీచర్లను సర్దుబాటు చేసి టీచర్ల మీద ఒత్తిడి పెంచడాన్ని ఉపాధ్యాయ లోకం మరచిపోలేదు. ఇప్పుడు అదే ఉపాధ్యాయులపై కపట ప్రేమ నటిస్తుంటే ఎలా నమ్మగలరు.

వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4,234 ప్రాథమిక పాఠశాలలను ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం చేసింది. 7 వేల ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, ఇతర పోస్టులు రద్దు చేసింది. తరగతుల విలీనం కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి 587 ప్రభుత్వ బడులు మూతపడ్డాయి. 1365 ఎయిడెడ్ బడులు కాలగర్భంలో కలిసిపోయాయి. 2021-22 సంవత్సరం లో 44,29,569 ఉన్న విద్యార్థుల సంఖ్య 2022 -23 నాటికీ 39,95,992కు పడిపో యింది. 2023-24 నాటికీ 35,69,506 పడిపోయినట్టు విద్యాశాఖ గణాంకాలు చెబు తున్నాయి. రాష్ట్రంలో ఎంతో చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యా వ్యవస్థను సైతం వైసీపీ నాశ నం చేసింది. విద్యాసంస్థలను ఆస్తులతో సహా అప్పగిస్తే ప్రభుత్వమే నిర్వహిస్తుందని లేదంటే ఎయిడెడ్ సిబ్బందిని ప్రభుత్వానికి అప్పగించి ప్రైవేటుగా నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేసి వాటిని మూసేయించేలా కక్షసాధింపులకు దిగటం దుర్మార్గం.

### హేతుబద్ధత లేని నిర్ణయాలు.. విద్యాహక్కు చట్టానికి తూట్లు

చివరికి విద్యా హక్కు చట్టాన్ని మార్చేసి 3, 4, 5 తరగతులు మూడు కిలోమీటర్ల దూరంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసేలా నిర్ణయం తీసుకోవడం గర్హనీయం. దాంతో 1, 2 తరగతుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి చాలా పాఠశాలలు మూతపడ్డాయి. రాష్ట్రం లో ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా చేస్తామని.. ప్రతి బడికీ ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తామని డబ్బా మాటలు చెప్పి నమ్మించారు. కానీ వాస్తవానికి వాళ్ల విధానాల వల్ల 2020 అక్టోబరు నాటికి ఏకోపాధ్యాయ పాఠశాలలు 7,774 ఉండగా 2023 నాటికి 9,602కు పెరిగాయి. అదీ కాకుండా హేతుబద్ధీకరణ ఉత్తర్వుల ప్రకారం 20 మంది విద్యార్థులకు ఒక టీచర్‌ను నియమించాల్సి ఉన్నా ఎస్జీటీల కొరత పేరుతో 30-40 మందికి ఒక్కరినే నియమించారు. ఒకే గదిలోనే రెండు తరగతుల వారిని కూర్చోబెట్టడం వల్ల ఎవరి కి ఏ పాఠం చెబుతున్నారో అటు టీచర్లకు తెలిసేది కాదు. ఏమి వింటున్నారో విద్యార్థులకు అర్థం అయ్యేది కాదు. అది కాకుండా టీచర్లను బోధనేతర పనులు మరుగుదొడ్ల ఫొటోలు, విద్యార్థుల ఆన్‌లైన్ హాజరు, పరీక్షల సమయంలో మండల కేంద్రం నుంచి ప్రశ్నపత్రాలు తెచ్చుకోవడం, మధ్యాహ్న భోజనం ఫొటోలు, విద్యాకానుక లెక్కలు వంటి బాధ్యతలు అప్ప గించి తీవ్రమైన ఒత్తిడి పెంచారు.

### బైజూస్.. ఐబీ... స్థిరత్వం లేని నిర్ణయాలు

నాలుగేళ్లలో రెండుసార్లు కొత్త సిలబస్ తెచ్చారు. సీబీఎస్ఈ తీసుకొచ్చి రెండేళ్లు తిరగకముందే మళ్లీ బైజూస్, తరువాత ఐబీ... ఇలా కాసుల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు. ఒక్క డీఎస్సీ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా సిలబస్ మార్చితే ఏం ఉపయోగం? పోనీ టీచర్లకు శిక్షణ ఇచ్చారా అంటే అది కూడా లేదు. 2019లో వైసీపీ ఇంగ్లీష్ మీడియాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి స్టేట్ సిలబస్‌కు ప్రాధాన్యం తగ్గించేసింది. 2020-21లో సీబీఎస్ఈ అంటూ కొత్త రాగం అందుకుంది. 2021-22 నుంచి బైజూస్ కంటెంట్ అంటూ 8వ తరగతి విద్యార్థులకు, వారికి బోధించే టీచర్లకు కలిపి మొత్తం 5.18 లక్షల వరకూ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బైజూస్ కంటెంట్ బోధించేందుకు తగ్గట్టుగా ఉపాధ్యాయులకు శిక్షణ లేకుండా ఉపయోగం ఏమిటి అని మేధావులు వాపోయారు. అందులోనూ అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి.

### ఉపాధ్యాయులపై కపట ప్రేమ

దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ప్రభుత్వ ఉపాధ్యాయులను తక్కువగా చూసే మనస్తత్వం మానుకోవాలి అని కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఉపాధ్యాయులపై కపట ప్రేమ నటిస్తున్న జగన్‌రెడ్డి నాడు పీఆర్సీ సాధన కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన ఘటన గుర్తులేదా? వారితో మరుగుదొడ్లను శుభ్రం చేయించి ఎన్నో రకాల పనులను అప్పగించి వారిని మానసిక ఒత్తిడికి గురిచేసి రాక్షసానందం పొందటం ఉపాధ్యాయులు మరిచిపోలేరు. అసలు నాటి ప్రభుత్వంలో సకాలంలో ఏఒక్క నెల అయినా ఒకటో తేదీనవారు జీతాలు అందుకున్న దాఖలాలు లేవు. సమస్యలపై ఆందోళనలకు దిగితే ఉక్కు పాదంతో అణచివేయించిన విషయాన్ని మరువరు. విద్యావ్యవస్థ నాశనానికి కంకణం కటుకున్న ఆయన ఇప్పుడు కూటమి ప్రభుత్వం మంచి చేస్తుంటే తట్టుకోలేక విష ప్రచారం చేస్తూ నీచ రాజకీయాలు చేస్తే నమ్మేస్థితిలో లేరు.

- కొనపల స్వరూప,
అనలిస్ట్

### గాడినపెడుతున్న మంత్రి లోకేష్ ..

సీబీఎస్ఈ అనుబంధ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకునేందుకు ఇటీవల విద్యాశాఖ అంతర్గత పరీక్షలు నిర్వహించగా 64 శాతం మంది తప్పారు. 326 పాఠశాలల్లో ఒక్కరూ ఉత్తీర్ణులు కాలేదు. 556 బడుల్లో 25 శాతం లోపే ఉత్తీర్ణత నమో దైంది. 66 బడుల్లో 26 శాతం నుంచి - 50 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు, మొత్తం 77,478 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 49,410 మంది తప్పారు. ఈ ఫలితాలు చూసిన విద్యాశాఖ మంత్రి లోకేష్ దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. విద్యార్థులు సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులయ్యే పరిస్థితి లేదని గ్రహించి ఈ ఏడాదికి సీబీఎస్ఈ విద్యార్థులను రాష్ట్ర బోర్డు పరీక్షలకు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నారు. సీబీఎస్ఈ పరీక్షా విధానంలో పదో తరగతి విద్యార్థులు ఫెయిలైతే వారిపై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుందని భావించారు. మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సీబీఎస్ఈ బడుల్లో చదివే 77,478 మంది పదో తరగతి విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర బోర్డు పరీక్షలు రాసేలా ఊరట కలిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిని వక్రీకరిస్తూ పేద పిల్లలు బాగుపడటం ఇష్టం లేదా? ఇంగ్లీషు మాట్లాడటం ఇష్టం లేదా? మా హయాంలో విద్యావ్యవస్థ వెలిగిపోయిందంటూ బొంకు కబుర్లు చెప్పటం వారి మూర్ఖత్వానికి, అవివేకానికి నిదర్శనం.



# తీరప్రాంత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం

- పారిశ్రామిక కారిడార్‌లు, పోర్టులతో తీరప్రాంతంలో అభివృద్ధి వేగవంతం
- వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలతో తీరప్రాంతంలో ఒడిదుడుకులు
- పర్యావరణ ప్రభావిత అంశాలకు పరిష్కారం కనుగొనాలి
- స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిర్వహించిన జాతీయ సదస్సులో మంత్రి నారాయణ




విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో తీరప్రాంత అభివృద్ధి, పర్యావరణ రక్షణ అంశంలో ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్‌తో కలిసి విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తోంది. టెక్నో ట్రెడిషనల్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఫర్ ఎకో సెన్సిటివ్ కోస్టల్ సెటిల్‌మెంట్ ప్లానింగ్ (సాంకేతిక, సాంప్రదాయ జ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా తీరప్రాంత పర్యావరణ రక్షణ) అనే అంశంపై ఈ సదస్సు జరుగుతోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తొలిరోజు గురువారం ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. తీరప్రాంతంలో నెలకొంటున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించనున్నారు. దేశంలోని పలు ప్రాంతాల నుంచి నిపుణులైన ఆర్కిటెక్ట్‌లు, ప్లానర్లతో పాటు విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో తీరప్రాంత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఎదురవుతున్న సవాళ్లను వివరించారు. ఆయా సవాళ్లను అధిగమించేందుకు ఇలాంటి సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. 972 కిమీ మేర తీరప్రాంతం కలిగిన రాష్ట్రంగా ఏపీ ఉందన్నారు. ఇలాంటి సదస్సులో చర్చించే అంశాలు ఏపీకి ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రస్తుత వాతావరణ మార్పుల యుగంలో తీరప్రాంతంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని తీరప్రాంతంలో 13జిల్లాలతో పాటు విశాఖపట్నం, కాకినాడ, శ్రీకాకుళం వంటి అనేక ప్రధాన నగరాలున్నాయని చెప్పారు. ఆయా నగరాల పరిధిలో విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం అండ్ పెట్రో కెమికల్స్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ ఉన్నాయి. పోర్టుల ఇప్పటికే ఉన్న వాటితో పాటు కొత్త పోర్టుల నిర్మాణంతో తీరప్రాంతాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. తీరప్రాంతంలో నివసించే జనాభాలో చాలామంది చేపలు పట్టడం, వ్యవసాయంతో పాటు సాంప్రదాయ వృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే ఇదే సమయంలో వాతావరణంలో జరుగుతున్న మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, సముద్ర కోత కారణంగా చాలా మేర తీరప్రాంతం ప్రభావితం అవుతోందన్నారు. ఏపీలోని తీరప్రాంతంలో దాదాపు 38శాతం మేర జనాభాపై దీని ప్రభావం గణనీయంగా కనిపిస్తుందన్నారు. పర్యావరణంలో ఏర్పడుతున్న మార్పులతో ప్రభావితం అయ్యే జనాభాలో ఎక్కువ మంది చేపలు పట్టడంతో పాటు సాంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారు ఉన్నారన్నారు. అటువంటి వారి జీవనోపాధికి వాతావరణంలో మార్పు కారణంగా ముప్పు పొంచి ఉంది. భారతీయ సాంప్రదాయ జ్ఞానం, సాంకేతికత ఉపయోగించి ప్రకృతి వైపరీత్యాలు వంటి సవాళ్లను అధిగమించేలా సదస్సులో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నానన్నారు. 2024 కేంద్ర బడ్జెట్‌లో కూడా ఇలాంటి సవాళ్లను అధిగమించడం కోసం ఏపీకి కేటాయింపులు చేయడం కూడా మంచి పరిణామం. ఇలాంటి సవాళ్లను అధిగమించటంపై కేవలం నిపుణులు, ప్రభుత్వ అధికారులు మాత్రమే కాకుండా ఆర్కిటెక్ట్ విద్యార్థులు కూడా ప్రధానంగా దృష్టి పెట్టాలి. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకంగా ఉన్న తీరప్రాంతంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంపునకు కూడా దోహదపడుతుందని మంత్రి నారాయణ అన్నారు. సదస్సుకు హాజరైన వారందరికీ మంత్రి అభినందనలు తెలిపారు.



## కొడాలి నాని పిచ్చివాగుడు కట్టిపెట్టాలి

- లేదంటే గుడివాడ ప్రజలే తరిమికొడతారు
- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధ్వజం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు స్పష్టమయిన తీర్పునిచ్చి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వయంగా వారే ముందుకు వచ్చి చంద్రబాబు పాలనలో తామెంత సుభిక్షంగా ఉన్నామో చెబుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడమే కాకుండా గత ఐదేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి తెస్తున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమయిన తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయంలో తయారయ్యే లడ్డూ ప్రసాదం తయారీలో జగన్ రెడ్డి హయాంలో కల్తీ నెయ్యి ఉపయోగించి కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బ తీయటం అత్యంత దుర్మార్గం. ఈ దుర్మార్గం బయట పడగానే ఎక్కడినుంచి బయటికొచ్చారో తెలియదు.. వరదల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనబడని కొడాలి నాని బయటికొచ్చి ప్రెస్ మీట్లు పెడుతున్నారు. జగన్ రెడ్డి ప్రతిష్టని దెబ్బతీయడానికి చంద్రబాబు ఈ లడ్డూ అంశాన్ని తీసుకొచ్చి విష ప్రచారం చేస్తున్నారని కొడాలి నాని నోటికొచ్చినట్లు మాట్లాడటం విడ్డూరం. సుపరిపాలనతో ఆకాశమంత ప్రతిష్టను సంపాదించిన సీఎం చంద్రబాబు నాయుడికి అధఃపాతాళంలో ఉన్న జగన్ రెడ్డిపై విష ప్రచారం చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజలు ఛీ కొట్టి తిరస్కరించిన బూతుల మంత్రి కొడాలి నాని విశ్వాసం గురించి దేవుడి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. గతంలో ఆంజనేయ స్వామి విగ్రహం చేయి విరగ్గొట్టినప్పుడు బొమ్మే కదా ఏమవుతుందన్న కొడాలి నాని ప్రేలాపనలు జనం మరిచిపోలేదు. దుర్గమ్మ గుడిలో వెండి సింహాలు చోరీకి గురయితే ఎంత ఖర్చవుతుంది అని హేళనగా మాట్లాడాడు. అలాంటి కొడాలి నానికి ఇప్పుడు దేవుడి గురించి మాట్లాడే అర్హత ఉందా. నాని గుర్తొస్తేనే. ఆయన మాటలు గుర్తొస్తేనే గుడివాడ ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఇకనయినా పిచ్చి వాగుడు మానకపోతే గుడివాడ ప్రజలు తరిమి కొడతారని వెనిగండ్ల రాము స్పష్టం చేశారు.

## అమరావతిలో ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు

- క్రీడా శాఖలో పదవీ విరమణ వయస్సు 62కి పొడిగింపుపై సీఎం సానుకూల స్పందన
- స్టేడియాలపై సౌర పలకలతో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి ఏర్పాట్లు
- ఉపాధి కల్పనకు క్రీడా విధానం అనుసంధానం దిశగా అడుగులు
- మంత్రి మండిపల్లి వెల్లడి



అమరావతి(చైతన్యరథం): క్రీడా సౌకర్యాల పరంగా రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి అత్యుత్తమ మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందని రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు, వాకర్స్ అసోసియేషన్‌లను ప్రారంభించి, గ్రామస్థాయిలో ఆట మైదానాలను, నియోజకవర్గస్థాయిలో క్రీడా వికాస కేంద్రాలను, జిల్లా స్థాయిలో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థలను, రాష్ట్రస్థాయిలో హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌లు, అకాడమీలు అందుబాటులోకి తెచ్చి, అదే విధంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే పథకాలను అమలు చేస్తామన్నారు. సచివాలయంలో గురువారం యువజన, క్రీడా శాఖలపై సమీక్ష సమావేశం అనంతరం మీడియాతో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. చంద్రబాబు హయాంలో నూతన క్రీడా విధానాలతో యువతల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసి మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. క్రీడా శాఖలో పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ల నుండి 62 వరకు పొడిగింపు అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. 2027 నాటికి జాతీయ క్రీడలు, ఖేలో ఇండియా గేమ్స్, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్రణాళిక వేస్తూ కార్యాచరణ చేపడుతున్నామని, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి - 3 ప్రాంతాల్లో సమీకృత క్రీడా సముదాయాలు పూర్తిస్థాయిలో క్రీడాకారులకు అందుబాటులో ఉన్నాయని, క్రీడాకారులు అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవడానికి ప్రఖ్యాత క్రీడాకారులతో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు వ్యవస్థలను భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామన్నారు. క్రీడా విధానాన్ని యువత ఉపాధికి అనుసందానం చేసి వారి భవిష్యత్‌కు భరోసా కల్పిస్తున్నామన్నారు. ఆటలకు, క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించే దిశగా స్పోర్ట్స్ పాలసీని రూపొందిస్తున్నామన్నారు. అన్ని స్టేడియాల్లో సోలార్ పలకలు (పైకప్పులు) ఏర్పాటు చేసి పునరుత్పాదక విద్యుత్ శక్తిని వినియోగించుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. క్రీడా యాప్ ద్వారా సర్టిఫికేట్‌ల జారీ, ధృవీకరణ - ప్లేయర్‌లు, కోచ్‌లు, అసోసియేషన్‌లు, తదితర వివరాలతో డేటాబేస్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మరిన్ని పతకాలు సాధించడం కోసం సంఘాలు/ సమాఖ్యలను ప్రోత్సహించేందుకు విధివిధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. త్వరలో క్రీడాకారులకు పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణంలో ఉన్న క్రీడా వికాస కేంద్రాలను గడువులోగా పూర్తి చేసేవిధంగా ఆదేశించామని, కేంద్ర ప్రభుత్వ సహాయంతో యువజన, క్రీడల శాఖ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి మండిపల్లి తెలిపారు.

# కుమార్తెకు మత్తు బిళ్లలు ఇచ్చి అఘాయిత్యం

- కామాంధులుగా మారిన తండ్రి, అతడి సోదరులు
- నిలదీస్తే పిచ్చాసుపత్రిలో చేర్పిస్తామని బెదిరిస్తున్నారు
- దిశ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు
- ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో బాధితురాలి ఫిర్యాదు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన నేతలు



మంగళగిరి(చైతన్యరథం): తనను కూలి పనికి పంపించి ఇంట్లో ఉన్న కూతురికి మత్తు బిళ్లలు ఇచ్చి తన భర్త, అతని అన్న, తమ్ముడు అఘాయిత్యానికి పాల్పడుతున్నారు. నిలదీస్తే తనను పిచ్చి దానిని అని నెపం వేసి పిచ్చి ఆసుపత్రిలో చేర్పిస్తామని బెదిరిస్తున్నారు. ఈ దారుణంపై దిశ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వారి నుంచి తన బిడ్డను రక్షించాలని గుంటూరు పట్టాభిపురం పోలీసుస్టేషన్ పరిధికి చెందిన బాధితురాలు వేడుకుంది. న్యాయం చేయాలని మంగళగిరి కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో నేతలకు వినతిపత్రం అందజేసింది.స్పందించిన మాజీ ఎమ్మెల్యే, ఏలూరు టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్, ఉండి మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు,జంగా కృష్ణమూర్తి అర్జీని స్వీకరించి పోలీసు అధికారులతో మాట్లాడి విచారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### పుట్టుకతోనే అంధత్వం.. పెంచన్ ఇప్పించండి

ఆరేళ్ల వయసున్న తన కుమారుడు పుట్టుకతోనే అంధుడని..పెంఛన్ మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం గంగవరం గ్రామానికి చెందిన కేశనపల్లి చిన్న పోలయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. టీడీపీ సానుభూతిపరులమని పింఛన్‌కు అర్హత ఉన్నా ఇవ్వలేదని తెలిపారు. వెంటనే స్పందించిన నేతలు ఆ మండల ఎంపీడీవోతో ఫోన్‌లో మాట్లాడి పింఛన్ మంజూరు చేయాలని ఆదేశించారు.

- సత్యసాయి జిల్లా రోళ్ల మండలం మజరా అలుపనపల్లికి చెందిన రత్నమ్మ సమస్యను వివరిస్తూ తన తండ్రి నుంచి సంక్రమించిన భూమిని పాండు రంగారెడ్డి ఆక్రమించుకుని ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదు చేసింది. ఆ భూమిని ఆయన పేరుపై ఎక్కించుకునేం దుకు యత్నిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకుని భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని వేడుకున్నారు.

### వరద సాయం అందలేదు... ఆదుకోండి

విజయవాడ 140 సచివాలయం పరిధికి చెందిన వరద బాధితులు తమకు వరద పరిహారం అందలేదని తెలిపారు. వరదలో పూర్తిగా నష్టపోయామని పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు. మరో మహిళ తాము గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటే ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్నారని తప్పుగా నమోదు చేశారని పూర్తి పరిహారం ఇప్పించాలని వేడుకుంది.

-తమ భూమి కొనుగోలు కోసం రూ.1.40 లక్షలు అడ్వాన్స్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించు కుని మిగిలిన డబ్బులు రూ.38 లక్షలు ఇవ్వకుండా తమను మోసం చేశారని గుంటూరు కొరిటెపాడుకు చెందిన మాదాల రంగారావు ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు డబ్బులు అడిగినా ఇవ్వడం లేదని మాదాల శ్రీనివాసరావు, అతని బావమరిది ఆలూరి వెంకటేశ్వరరావులపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించాలని వేడుకున్నారు.

### చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయించండి

రాజాం నగర పంచాయతీలో 2018-2019 కాలంలో ఎస్‌డీపీ, ఎస్‌డీఎస్ గ్రాంట్ల కింద సిమెంటు రోడ్లు, కాలువలు పనులు చేశా. వాటికి సంబంధించిన బిల్లులు నేటికీ మంజూరు కాలేదు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. బిల్లులు ఇప్పించాలని విజయనగ రం జిల్లా రాజాం నగర పంచాయతీ సారథి గ్రామానికి చెందిన టంకాల దిలీప్‌కుమార్ వినతిపత్రం ఇచ్చారు.

- వీలైనంత త్వరగా రాజాం, సారథి, కొండంపేట, కొత్తవలస, పొనుగుటివలస పంచాయ తీలను నగర పంచాయతీగా ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని సారథిగ్రామ మాజీసర్పంచ్ టంకాల వెంకటేశం విజ్ఞప్తి చేశారు.రాజాం నగర పంచాయతీగా ఏర్పడి 18 సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికలు నిర్వహించక ప్రజా ప్రతినిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని వివరించారు.

### కుమార్తె కనిపించడం లేదు

దైవ దర్శనం కోసమని కుమార్తెను తీసుకుని మాల కొండకు వెళ్లానని, కుమార్తె గుడి బయట కూర్చోగా తాను లోనికి వెళ్లి వచ్చేసరికి కనిపించలేదని బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం కట్టావారిపాలెం గ్రామానికి చెందిన పావులూరి శ్యాం ఆవేదన వ్యక్తంచేశాడు.ఎక్కడ వెతికి నా జాడ దొరకలేదని తెలిపాడు. కట్టా బన్ని అనే వ్యక్తిపై అనుమానం ఉందని,తన కుమార్తె ఆచూకీ కనుగొని అప్పగించేలా చూడాలని కోరారు.

- వ్యాపారం నిమిత్తం షాపు కొనడానికి అర్జా రూప్ కుమార్ అనేవ్యక్తికి రూ.12,53,000డబ్బులు అడ్వాన్స్ ఇచ్చామని.. షాపు రిజిస్ట్రేషన్ చేస్తామని చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని.. డబ్బులు ఇప్పించాలని విజయవాడకు చెందిన బోర సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

### తన భూమిని వేరొకరి పేరుతో ఆన్‌లైన్ చేశారు

తన తండ్రి నుంచి వచ్చిన భూమిని ఇతరులు అని ఆన్‌లైన్‌లో నమోదైందని దాన్ని సరిచేయాలని అధికారులకు అర్జీ పెట్టుకున్నా పట్టించుకోకుండా మంగాపురం గ్రామానికి చెందిన అన్నెం బ్రహ్మారెడ్డి పేరుతో అక్రమంగా ఆన్‌లైన్ చేశారని ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం మంగాపురం గ్రామానికి చెందిన బండి రాజశేఖర్‌రెడ్డి, బండి చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ అక్రమానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

- బతుకుతెరువు కోసం సీఎస్‌పురం నుంచి గుంటూరుకు వస్తే తమ భూములను కబ్జా చేశారని గుంటూరుకు చెందిన ఎన్.లక్ష్మి ఆవేదనవ్యక్తం చేసింది. ఐదేళ్ల నుంచి అధికారులచుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని వివరించింది. తమ భూమి తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరింది.







# దేవుడితో రాజకీయాలొద్దు జగన్‌రెడ్డి

జగన్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చిన ఈ పదిహేను సంవత్సరాల్లో ఎప్పుడూ కూడా తిరుమల సందర్శనలో "నాకు తిరుమల వెంకటేశ్వరుడి మీద పూర్తి నమ్మకం ఉంది" అని తిరుమల ఆలయ నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఫారంలో సంతకం చేసింది. ఏపీ దేవాదాయ శాఖ జీవో 311, నిబంధన 16 ప్రకారం తిరుమల గుడిలో హిందువులు కాని అన్య మతస్తులు స్వామి దర్శనం చేసుకోవాలంటే "వెంకటేశ్వర స్వామిపై నాకు పూర్తి నమ్మకం ఉంది.. అందుకని స్వామి వారి దర్శనం చేసుకోవా లని అనుకుంటున్నాను" అని దేవస్థానం వద్ద ఉన్న రిజిస్టర్‌లో రాసి డిక్లరేషన్ ఇవ్వా ల్సి ఉంటుంది. కానీ ఎన్నడూ జగన్, ఆయన తండ్రి వైఎస్సార్ తిరుమలకు వచ్చినప్పుడు రిజిస్టర్‌లో సంతకాలు చేయ లేదు. వైఎస్సార్ అయితే రిజిస్టర్ అయన ముందు పెడితే చేతితో పక్కకు నెట్టేసి పోయిన ఘటన కూడా ఉంది. వైఎస్సార్, ఆయన కుటుంబానికి హిందువుల ఓట్లు కావాలి. కానీ హిందూ ఆలయాల నిబంధ నలు మాత్రం పాటించరు.

ఇప్పుడు లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని దేశవ్యాప్తంగా వచ్చిన చెడ్డపేరు ని తొలగించుకోవటానికి జగన్‌రెడ్డి కొత్తగా తిరుమలకు కాలినడకన ప్రయాణం అని కొత్త నాటకం మొదలు పెట్టాడు. తిరుమల గుడి సందర్శనను ఒక సాకుగా పెట్టుకుని ఆ నెయ్యి కల్తీ పాపాలను కడిగేసుకోవ డానికి ప్రయత్నం చేస్తున్నాడు. పాపం జరి గింది జగన్ ప్రభుత్వ హయాంలో అయి తే.. చంద్రబాబు పాపం ప్రక్షాళన కోసం పూజలు అని పిలుపునివ్వడం ఆయన సైకో చేష్టలకు నిదర్శనం. గత ఐదేళ్ల వైకాపా పాలనలో 300కు పైగా దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు జరిగాయి. ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఒక్కరోజు కూడా ఘటనా స్థలాలను పరిశీలించలేదు సరికదా కనీసం జరిగిన అపచారా లను ఖండించింది లేదు. తన పదవీ కాలంలో హిందూమత ఆచారాలు, తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయాలపై ఏ మాత్రం విశ్వాసం చూపని ఆయన తగుదునమ్మా అంటూ హిందూమతాన్ని గౌరవిస్తాను అంటూ తిరుమల సందర్శన కు బయలుదేరడం సిగ్గుచేటు. కల్తీ నెయ్యి విషయంలో సీబీఐ దర్యాప్తు అని కలవరిస్తున్న జగన్‌రెడ్డి దేవాలయాలపై వైకాపా హయాంలో జరిగిన దాడులపైనా న్యాయ విచారణ కూడా అడగాలి. దేవాలయాలపై చేసిన దాడులకు క్షమాపణ చెప్పి స్వామివారి మెట్లు తాకాలి. ఇది రాష్ట్రంలోని ప్రతిఒక్కరూ కోరు కొనేది.

కుటుంబం మొత్తం క్రైస్తవాన్ని ఆచరించే జగన్‌రెడ్డి తిరుమల గుడిని నమ్మకం ఉంటేనే సందర్శించవచ్చు. కానీ వేంకటేశ్వరుడి మీద నాకు నమ్మకం ఉంది అని రిజిస్టర్‌లో సంతకం చేసే డిక్లరేషన్ ఇచ్చే లోపలికి వెళ్లాలి. అలా సంతకం చేయకుండా జగన్ తిరుమల గుడి లోకి వెళ్లే ప్రయత్నం చేస్తే హిందువులని అవమానించినట్టే. తిరుమల ఆలయ మర్యాదలు, సాంప్రదాయాలను పాటించనట్టే. ఇందిరాగాంధీ, అబ్దుల్ కలాం అంతటి వారే రిజిస్టర్‌లో సంతకం చేసి దేవుడి దర్శనం చేసుకున్నప్పుడు...జగన్‌రెడ్డి ఆ సాంప్రదాయాలను పాటించక పోవడం దేవుడితో రాజకీయాలు చేయడమే అవుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలా గూ తిరుమలలో కనీస నియమాలు కూడా పాటించలేదు. ఇకనైనా దేవుడిని రాజకీయాలకు వాడుకునే దుష్ట సంప్రదాయానికి తెరదించి ఇప్పుడైనా నియమ నిబంధనల ప్రకారం స్వామి వారిని సందర్శించి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.



- నీలాయపాలెం విజయకుమార్,
తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి





# కాసుల కక్కుర్తితో
# ఏడుకొండలస్వామికే జగన్నామాలు

అనకొండ జగన్‌రెడ్డి అండ్ కో పాపాలతో తిరుమల కొండ అపవిత్రమైంది. గుడిని.. గుడిలో లింగాన్ని మింగిన చందంగా కలియుగ వేంకటేశ్వర స్వామినీ వదల్లేదు. జగన్‌రెడ్డి అండ్ కో పాప పంకిలాలతో భక్తులకు అభయమిచ్చే ఆపదమొక్కుల వాడికీ కష్టాలు తప్పలేదు. కోట్లాది మంది అత్యంత ఇష్టంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం కమీషన్ల కక్కుర్తితో కల్తీ నెయ్యితో అపవిత్రమైన వేళ ఆ వ్యవహారం బట్టబయలు కావడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్వామి వారి భక్తులలో ఆగ్రహావేశాలు తెప్పించింది. అధికార కాంక్షతో ఏం చేసినా చెల్లుబాటు అవుతుందన్న అహంకారంతో అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు ఏడుకొండ లవాడితోనూ ఆడుకున్నారు. తిరుమల పవిత్రతను మంటగలిపి జగన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి భక్తుల మనోభావాలను దెబ్బతీసి అనంతపాపాలను మూటగట్టుకోవడం చీకటి అధ్యాయంగా మిగిలిపోతుంది.

### నెయ్యి మాత్రమే కాదు.. ఇతర పదార్థాలూ నాసిరకమే

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరుమలను ప్రక్షాళన చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబా బు ఆదేశాల మేరకు ఈవో శ్యామలరావు తిరుమలలోని వివిధ విభాగాలతో సమీక్షలు చేసిన సందర్భంలో ప్రసాదాల నాణ్యత సరిగా లేదని, వాసన వస్తుందని భక్తులు ఫిర్యాదు చేశారు. నెయ్యి నాణ్యతా పరీక్షల కోసం శాంపిళ్లను గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డ్‌కు పంపించారు. వారి నివేదికలో నెయ్యిలో పెద్దఎత్తున కల్తీ జరిగిందని తేలింది. పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు(సోయా బీన్, పొద్దుతిరుగుడు, ఆవాలు, అవిసెలు, పందికొవ్వు, బీఫ్ టాలో, చేప నూనె) కలిశాయని వెల్లడైంది. ఈ అంశంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం దర్యాప్తు చేస్తుండగా జగన్ రెడ్డి అండ్ కో దుర్మార్గాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నెయ్యి కల్తీ మాత్రమే కాకుండా లడ్డూల లో వాడే జీడిపప్పు, యాలకులు,కిస్మిస్‌లు కూడా నాసిరకమే వాడారన్న నిర్ఘాంత పోయే నిజాలు బయట పడటం విస్మయానికి గురిచేస్తోంది.

### టీటీడీని ఏటీఎంగా మార్చుకున్న జగన్‌రెడ్డి అండ్ కో

టీటీడీని ఆదాయ వనరుగా మార్చుకుని ఏటీఎంలా తన రాజకీయ అవసరాలకు వాడు కున్నారు జగన్‌రెడ్డి అండ్ కో. ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం దర్శనం టిక్కెట్లతో వ్యాపారం చేసి సాధారణ భక్తులను ఇబ్బందులకు గురిచేశారు. వీఐపీ బ్రేక్, సేవా టిక్కెట్లు, దర్శనం టిక్కెట్లు, ప్రసాదాలు ఇలా అన్నింటిలోనూ బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకున్నారు. శ్రీవారి ట్రస్టు సహా గత ఐదేళ్లలో అనేక కుంభకోణాలకు తెరతీశారు. అన్నప్రసాదం సైతం అధ్వానంగా మార్చిన వైనం..తరిగొండ వెంగమాంబ సత్రంలో భక్తులు తిరగబడిన సంఘట న దేశమంతా చూసింది. డాలర్ల కుంభకోణం, మయన్మార్‌లో శ్రీవారి తలనీలాలు పట్టు బడ్డటం, టీటీడీ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిధులు రూ.5 వేల కోట్లు దారి మళ్ళించడానికి ప్రయ త్నించడం, ఈవో ధర్మారెడ్డి పీఏ సురేష్‌ని బెదిరించి అతను ఆత్మహత్య చేసుకునేలా చేయడం, శ్రీవారి సొమ్మును కాజేసీ 2021లో ఏపీ హైకోర్టు జడ్జికి రూ.2 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన బంగారు వాచ్‌తో టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేత ప్రలోభపెట్టాలని ప్రయ త్నించడం వంటి కార్యాలతో తిరుమల ప్రతిష్టను దిగజార్చడం భక్తులు మరిచిపోరు. అసలు ఏ మాత్రం అర్హత లేని, హిందువు కాని ధర్మారెడ్డిని ఈవోగా నియమించడంలోనే ఆయన ఆంతర్యమేంటనేది అవగతమవుతుంది. అప్పటి చైర్మన్ సుబ్బారెడ్డి పాలక మండలి సమా వేశంలో సేవల ధరలను వేలానికి పెట్టడం చూసి భక్త జనం సైతం ఛీకొట్టారు. ఇక కరు ణాకర్‌రెడ్డి కూలగొట్టాల్సిన అవసరం లేకున్నా కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసం భవనాలను కూలగొట్టించడం చూశాం. స్వామి వారి సొమ్మును సివిల్ వర్క్ పేరుతో దుర్వినియోగం చేయడంపైనా పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. ఆ వ్యవహారంలో భారీగా ముడుపులు దండుకున్నారు. సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా లడ్డూ సహా అన్నింటి ధరలనూ పెంచేశారు. రూ.25 ఉన్న లడ్డూ ధరను కరుణాకర్‌రెడ్డి హయాంలో రూ.50కి పెంచేశారు. రూ.100 ఉన్న పెద్ద లడ్డూ ధరను రూ.200కి పెంచేశారు. ధర పెరిగితే నాణ్య త పెంచాల్సింది పోయి జంతు కొవ్వులున్న కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేయించి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. తన పాలనలో చివరి ఆరునెలల్లో రూ.1400 కోట్ల టెండర్లలోని గూడుపుఠాణి ఏమిటో కూడా తేల్చాల్సిన రాష్ట్ర ప్రజలకు తెలవాల్సిన అవసరం ఉంది. కల్తీ నెయ్యి, నాసి రకం సరుకుల వ్యవహారంలో బాధ్యులను బోనెక్కించటంతో పాటుగా జగన్ రెడ్డి పాలనలో ఏడుకొండల స్వామి సన్నిధిలో జరిగిన అపచారాలు, ఆకృత్యా లన్నింటిపై నిజాలు వెలుగులోకి రావడం ఖాయం. అందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

### ఐదేళ్లూ భక్తుల విశ్వాసంతో
## చెలగాటం

దేవుడిపై విశ్వాసం లేని జగన్‌రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనలో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. తన హయాంలో 300కు పైగా దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు జరిగాయి. నాడు ముఖ్యమంత్రిగా ఒక్కరోజు కూడా ఘటనా స్థలాలను పరిశీలిం చలేదు సరికదా కనీసం జరిగిన అపచారాలను ఖండించింది లేదు.

తన పదవీ కాలంలో హిందూమత ఆచారాలు, తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయాలపై ఏ మాత్రం విశ్వాసం చూపని ఆయన ఆలయాల పవిత్రతను దెబ్బతీశారు. క్రైస్తవాన్ని ఆచరించే జగన్ రెడ్డి, ఆయన కుటుంబానికి హిందూ మతం పట్ల విశ్వాసం లేదన్నది జగమెరిగిన సత్యం. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన ఈ పదిహేను సంవత్సరాల్లో తిరుమల సందర్శనలో "నాకు తిరుమల వెంకటేశ్వరుడి మీద పూర్తి నమ్మకం ఉంది" తిరుమల ఆలయ నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఫారంలో సంతకం చేయకపోవడమే ఇందుకు నిదర్శనం. నాడు వైఎస్సా ర్ సైతం అసెంబ్లీ సాక్షిగా ఏడుకొండలు మీద విషం కక్కిన విషయం రాష్ట్ర ప్రజలకు విది తమే. జగన్‌రెడ్డి సైతం ఆయననే అనుసరిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా పింక్ డైమండ్ అంటూ బ్రహ్మపదార్థాన్ని అంటగట్టి చంద్రబాబుపై దుష్ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాక కోర్టులో వేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న ఆయన దుష్ట బుద్ధి జగద్విదితమే. అసలు పింక్ డైమండ్ ఉంటేనే కదా విచారణ చేయడానికి! తన రాజకీయ మనుగడ కోసం ఎదుటి వారి కి సైతం అవినీతిని ఆపాదించి చెప్పిన అబద్ధాన్నే వంద సార్లు చెప్పించి ప్రజలను నమ్మిం చాలని చూడటం ఆయన నైజం. తిరుమల కొండపై అన్యమత ప్రచారం చేయించిన విషయాన్ని ఎవరూ మరిచిపోలేరు.

పాపం ప్రక్షాళన అంటూ
### కొత్త నాటకం

పాపం జరిగింది జగన్ ప్రభుత్వ హయాంలో అయితే.. చంద్రబాబు పాపం ప్రక్షాళన కోసం పూజలు అంటూ కొత్త నాటకానికి తెరతీశారు. హిందూమత ఆచారాలు, తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయాలపై ఏ మాత్రం విశ్వాసం చూపని ఆయన తగుదునమ్మా అంటూ తిరుమల సందర్శనకు బయలుదేరడం ఏ సంకేతం ఇస్తుంది. పాపం పండేసరికి తిరుమల విశిష్టత ఇప్పుడు గుర్తుకువచ్చిందా? మరి డిక్లరేషన్ మీద సంతకం విషయంలో మీ విశ్వా సం ఏమైంది? సతీ సమేతంగా డిక్లరేషన్‌పై సంతకం చేసి దర్శనానికి వెళ్లగలరా? పండిట్ నెహ్రూ కుమార్తె ఇందిరాగాంధీ బ్రాహ్మణురాలైనా..ఆమె భర్త పార్సీ కాబట్టి డిక్లరేషన్‌పై సంతకం చేసి దర్శనానికి వెళ్లారు. కుటుంబమంతా క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్న జగన్‌రెడ్డి డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సిన బాధ్యత లేదా? కల్తీ నెయ్యిపై విచారణ జరిపిం చాలని ప్రధానికి లేఖ రాసిన ఆయన తన పాలనలో టీటీడీ చైర్మన్ల అవినీతిపై విచారణ కోరే ప్రయత్నం చేయరు. చేసిన పాపం చాలక లడ్డూ ప్రసాదాన్ని రాగి చెంబుతో, పందికొవ్వు, చేపనూనెలను బంగారంతో పోల్చే దుస్సాహసానికి సైతం ఒడిగట్టడం క్షమించరాని నేరం. హిందూ మతం పట్ల విశ్వాసం లేని ఆయన తిరుమల పవిత్రత గురించి మాట్లాడడం సిగ్గు చేటు. సచ్ఛీలురమని దొంగ ప్రమాణాలు చేస్తే నమ్ముతారనుకోవడం పొరపాటు. తిరుమల దర్శనం అంటూ భక్తులను, రాష్ట్ర ప్రజలను వంచించేందుకు కొత్త నాటకానికి తెరలేపిన జగన్‌రెడ్డిని విశ్వసిస్తారనుకోవడం అసాధ్యం.

- సౌజన్య,
అనలిస్ట్

చైతన్యరథం

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

- మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై ఉక్కుపాదం
- జెత్వానీ కేసులో ఎవరున్నా వదలేది లేదు
- వేగవంతంగా దర్యాప్తు
- హెూం మంత్రి వంగలపూడి అనిత



విజయవాడ(చైతన్యరథం): మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాల నియంత్రణకు కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా కఠిన చట్టాలు రూపొందిస్తామని చెప్పారు. ప్రతి జిల్లాలోనూ ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ నోవాటెల్ హెూటల్ వేదికగా మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు అరికట్టేందుకు మేధావులతో జరిగిన జాతీయ సదస్సు అనంతరం గురువారం మీడియాతో హెూంమంత్రి అనిత మాట్లాడారు. రెండు రోజుల సదస్సులో న్యాయవాదులు, సామాజికవేత్తల విలువైన సలహాలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. చిన్నారులు, మహిళల రక్షణే మొదటి ప్రాధాన్యత అన్నారు. తగిన సాంకేతిక నైపుణ్యం, శిక్షణ పొందిన అధికారులను నియమించి మానవ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి, ఆకర్షించే సందేశాలతో వలేసి అమాయకుల డబ్బు కాజేస్తున్నారన్నారు. మహిళల ఫోటోలను మార్ఫింగ్ చేసి డబ్బులు వసూలు చేసే మాఫియాల ఆట కట్టిస్తామన్నారు. ప్రజలు, మహిళల అవగాహన కోసం ప్రభుత్వం ఈ సదస్సులు నిర్వహిస్తోందన్నారు.

సైబర్ నేరాలు, హ్యూమన్ ట్రాఫికింగ్‌పై విస్తృతమైన చర్చ జరగాలన్నారు. వీటిని అరికట్టేందుకు ఎన్జీవోలు, సామాజిక వేత్తలు, మేధావులు కలిసి పనిచేయాలన్నారు. ప్రజలు, మహిళల అప్రమత్తతే సైబర్ నేరాలు అరికట్టడంలో కీలకం అన్నారు. రాష్ట్రంలో తలపెట్టిన ఫోరెన్సిక్ ల్యాబ్‌ను సకల వసతులతో ఫోరెన్సిక్ యూనివర్శిటీలా తీర్చిదిద్దుతామని మంత్రి అనిత తెలిపారు.

**ముంబై నటి కేసులో ఎవరున్నా వదలం**

ముంబై నటికాదంబరి జెత్వానీ కేసులో దర్యాప్తు వేగంగా జరుగుతోందని హెూం మంత్రి అనిత తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేశాం. ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ ను అరెస్ట్ చేశాం. ఈ కేసులో తప్పు చేసిన ఎవర్నీ వదిలే ప్రసక్తేలేదు. ఈ కేసులో కొంతమంది పోలీసులను విచారిస్తున్నాం. విచారణ తర్వాత మరి కొందరు పోలీసులపై చర్యలు ఉంటాయి. కేసును సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గా తీసుకున్నారని మంత్రి అనిత అన్నారు.

# జగన్‌కు పదవి పోయేసరికి మతిచలించింది

- జగన్ రెడ్డి హిందువా, క్రైస్తవుడా స్పష్టత ఇవ్వాలి
- శ్రీవారి పట్ల విశ్వాసం ఉందని సంతకం చేసి స్వామిని దర్శించుకోవాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



ఒంగోలు (చైతన్యరథం): జగన్‌కు పదవి పోయేసరికి మతి చలించింది.. ఇంతటి పరాభవాన్ని జగన్ ఊహించలేదు..మళ్లీ అధికారం దక్కించుకోవడానికి జగన్ రెడ్డి రకరకాల కుప్పిగంతులు వేస్తున్నాడు.. పదరాని పాట్లు పడుతూ.. నానా గడ్డి కరుస్తున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. ఒంగోలులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరులతో వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ రెడ్డి హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని సాక్ష్యాధారాలతో బయట పడినప్పటికీ, దాన్ని కూడా జగన్ రెడ్డి రాజకీయం చేయాలనుకుంటున్నాదని ధ్వజమెత్తారు. జగన్‌కు తెలియకుండానే ఇంత అపచారం జరుగుతుందా. అవగాహన లేకుండా ప్రవర్తిస్తున్నాడు. జగన్ ఏమో సీబీఐ ఎంక్వైరీ వేయమని అడుగుతాడు. మరోపక్క టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డేమో తనపై సీబీఐ ఎంక్వైరీ వద్దంటాడు. ఇప్పటికైనా సిగ్గుతెచ్చుకుని, దొంగకు తేలుకుట్టినట్లుగా ఉండాల్సిందిపోయి కుప్పిగంతులు వేస్తున్నారని వర్ల దుయ్యబట్టారు.

**ఇన్ని పాపాలు చేసి మళ్లీ తిరుమలకు ఎందుకు?**

మీరు చేసిన పాపాలను కడిగేందుకు సంప్రోక్షణ చేస్తుంటే.. మళ్లీ మీరు తిరుమలకు వెళ్లి ఎందుకు అపవిత్రం చేస్తారు? ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్ రెడ్డి స్వామివారి దేవాలయంలోకి వెళితే కచ్చితంగా అపవిత్రం అవుతుంది. జగన్ ఏనాడైనా స్వామివారిపట్ల భక్తి భావంతో వ్యవహరించారా? శ్రీవారి పట్ల ఎప్పుడైనా విశ్వాసం వ్యక్తం చేశారా? ఎవరైనా తిరుమలకు వెళితే గోవిందుడిపట్ల పూర్తి విశ్వాసంతో వెళ్తారు. కాని జగన్ ఆ విశ్వాసం లేదు. పైగా జగన్ రెడ్డి హైందవుడా? క్రైస్తవుడా అనే విషయమై పెద్ద వివాదం నడుస్తోంది. దానికి కూడా జగన్ రెడ్డి ఏనాడు స్పష్టత ఇవ్వలేదు. జగన్ తల్లి విజయమ్మ, భార్య వైఎస్ భారతి బైబిల్ పట్టుకుని తిరుగుతుంటారు. మేము రాజకీయం చేయాలనుకోవడంలేదు. స్పష్టత కోరుతున్నామని వర్ల అన్నారు.

**జగన్ డిక్లరేషన్ ఇవ్వాలి**

ప్రపంచ వ్యాప్తంగా స్వామివారికి భక్తులు ఉన్నారు. స్వర్గీయ నందమూరి రామారావు హయాంలో టీటీడీని వాటికన్ సిటీలా స్వయంప్రతిపత్తితో అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించారు. చంద్రబాబు కూడా తిరుమల క్షేత్రం పవిత్రతను కాపాడుకుంటూ వచ్చారు. జగన్ రెడ్డి మాత్రం టీటీడీ పవిత్రతను కాపాడటంలో ఘోరంగా విఫలం అయ్యారు. జగన్ ఏరికోరి డిప్యుటేషన్‌పై తెచ్చుకున్న ధర్మారెడ్డికి టీటీడీ ఈవోగా పనిచేసే అర్హత లేనప్పటికీ తిరుమల క్షేత్రంలో అధర్మంగా విధులు నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలు తిరుమల వైసీపీ అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. నాస్తికుడునని చెప్పుకునే, క్రైస్తవం పాటించే భూమన కరుణాకర్ రెడ్డిని జగన్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా నియమించారు. ఆయన టీటీడీ చైర్మన్‌గా ఎన్నో తప్పులు చేశారు. జగన్ వెంకన్న దర్శనానికి వెళ్లడాన్ని మేము తప్పు పట్టడంలేదు. డిక్లరేషన్ ఇచ్చి వెళితే ఎవరూ అభ్యంతరం తెలపరు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి.. నేడు శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి చట్టాన్ని ధిక్క రించేలా వ్యవహరించటం సరికాదు. హైందవ మతాచారాలను కించప రచాలనే ఉద్దేశం ఏమైనా ఉందా అని అనుమానం వస్తోంది. వైసీపీ నేతల వల్ల శ్రీవారి భక్తుల భావాలు దెబ్బ తిన్నాయి కనుక, జగన్ రెడ్డి తిరుమలకు వెళితే అక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఈ విషయం దృష్టిలో ఉంచుకుని ఈ బ్రహ్మోత్సవాలు అయ్యాక జగన్ తిరుమల వెళితే మంచిది. సోనియాగాంధీ లాంటి పెద్దలు స్వామి వారి దర్శనానికి వచ్చినప్పుడు డిక్లరేషన్‌పై సంతకం చేసి వెళ్లారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి స్వామి వారి పట్ల విశ్వాసం ప్రకటించి సంతకం చేసి దర్శించుకున్నారు. జగన్ తిరుమలకు వెళితే స్వామివారిపట్ల విశ్వాసం ఉందని సంతకం చేసి వెళ్లాలని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

**సిట్ వేస్తే కంగారెందుకు?**

తిరుమల వ్యవహారాలపై విచారణకు సిట్ వేస్తే వైసీపీ నేతలు ఎందుకు కంగారు పడుతున్నారన్నారు. ఎంక్వైరీ వద్దని సుబ్బారెడ్డి ఎందుకు గగ్గోలు పెడుతున్నాడు. రాబోయే రోజుల్లో మిగిలిన 10మంది కూడా వైసీపీలో ఉంటారన్న నమ్మకంలేదు. వివాదాస్పద చరిత్ర ఉన్న వ్యక్తులను పార్టీల్లో చేర్చుకునే ముందు, మూడు పార్టీల నేతలు చర్చించుకుని అధినేత దృష్టికి తీసుకెళ్లి తరువాతే చేర్చుకునే విధంగా చర్చిస్తున్నామని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు వర్ల రామయ్య సమాధానం ఇచ్చారు.

# కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై సీఎస్ సమీక్ష

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అమలు జరుగుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, హెూం, నైపుణ్య అభివృద్ధి, సాంఘిక, బీసీ, గిరిజన, మహిళా శిశు సంక్షేమం, విభిన్న ప్రతిభా వంతుల శాఖలతో పాటు, గృహ నిర్మాణ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, మత్స్య శాఖలకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు జరుగుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రగతిని సీఎస్ సమీక్షించారు. ముందుగా పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సమీక్షించగా ఆశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ పీఆర్ అండ్ ఆర్డీ శాఖలో మొత్తం 22 కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ శాఖలో వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని శశిభూషణ్ కుమార్ వివరించారు.

అనంతరం నైపుణ్య శిక్షణ విభాగానికి సంబంధించిన కార్యక్రమాలపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షిస్తూ 2023-24, 2024-25లో ఇప్పటి వరకూ నిర్వహించిన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, అందుకు కేంద్ర ప్రభుత్వం వాటా, అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాటాగా కేటాయించిన నిధులు, ఖర్చు చేసిన నిధులపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ శిక్షణా కార్యక్రమాల్లో కవర్ చేయని కార్యక్రమాలు ఏమైనా ఉంటే వాటిని కూడా రాష్ట్రంలో అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నైపుణ్య శిక్షణ విభాగం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఔట్‌కమ్ బేస్డ్ మెరుగైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. ఇప్పటి వరకూ నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి సవివరమైన నివేదికను సమర్పించాలని సీఎస్ ఆదేశించారు.

తదుపరి హెూం శాఖకు సంబంధించిన కేంద్ర ప్రాయోజిత పథకాలను సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించగా హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్ హెూం శాఖకు సంబంధించి పోలీస్ బలగాల ఆధునీకరణ వంటి 3 కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సీసీ కెమెరాలను రాష్ట్ర సచివాలయంలోనే రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థతో అనుసంధానించాలని సీఎస్ సూచించారు.

అనంతరం సాంఘిక, బీసీ, గిరిజన, మహిళా సంక్షేమం, విభిన్నప్రతిభా వంతుల శాఖలతో పాటు, గృహ నిర్మాణం, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, మత్స్యశాఖలకు సంబంధించిన కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల అమలు ప్రగతిని ఆయా శాఖల అధికారులతో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, పోలీస్ శాఖ ఐజి పీహెచ్డీ రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# చంద్రబాబు ప్రభుత్వంతో కలసి పనిచేస్తాం

- రాష్ట్ర మంత్రి కొండపల్లికి వరల్డ్ బ్యాంకు ప్రతినిధి హామీ
- వరదలు, కరువు నివారణ కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని స్పష్టీకరణ
- న్యూయార్క్‌లో బిజీబిజీగా మంత్రి కొండపల్లి
- సౌరశక్తి వినియోగంపై షెల్ ఫౌండేషన్ సీఈఓతో భేటీ

అమరావతి/న్యూయార్క్ (చైతన్యరథం): అమెరికా పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బిజీబిజీగా ఉన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి పర్యటన సాగుతోంది. ఇందులో భాగంగా న్యూయార్క్‌లో వివిధ రంగాల ప్రముఖులతో గురువారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశమయ్యారు. ప్రపంచ బ్యాంకు సహజ వనరుల పరిరక్షణ ప్రాజెక్ట్ ప్రతినిధి మైక్ వెబ్‌స్టర్‌తో ఆయన సమావేశమ య్యారు. వరదలు, కరువు నివారణ చర్యలపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని మైక్ వెబ్‌స్టర్ హామీ ఇచ్చారు. గతంలో చిత్తూరు జిల్లాలో తాము చేపట్టిన కార్యక్రమాలకు చంద్రబాబు ప్రభుత్వ ప్రోత్సాహం, సహకారాన్ని ఈ సందర్భంగా మైక్ వెబ్‌స్టర్ గుర్తుచేసుకున్నారు. చంద్రబాబు పని విధానాన్ని, ప్రకృతి వనరులను కాపాడటంలో ఆయన చిత్తశుద్ధిని కొనియాడారు. వరదలు, కరువు నివారణ చర్యలపై చేపట్టే ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంక్ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని మైక్‌వెబ్‌స్టర్ స్పష్టంచేశారు. ఆపై సౌరశక్తి రంగంలో నూతన ఆవిష్కరణలపై షెల్ ఫౌండేషన్ సీఈవో జోనాథన్ బెర్మాన్, పోర్ట్‌ఫోలియో అధిపతి మీరా షాతో మంత్రి శ్రీనివాస్ చర్చించారు. వ్యవసాయం రంగంలో సౌరశక్తి



వినియోగాన్ని పెంచడం కోసం, నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరంపై వారితో మంత్రి చర్చలు జరిపారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించేందుకు పలువురు ముందుకు రావటం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరును పలువురు కొనియాడటం పట్ల మంత్రి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# నిర్ణీత గడువులో జాతీయ రహదారుల పనులు

- భూ సేకరణ, అటవీ అనుమతులు వేగవంతం చేయాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, అటవీ అనుమతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలికవసతుల శాఖల మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అన్ని జాతీయ రహదారి ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు. విజయవాడలోని రోడ్లు, భవనాల శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నతస్థాయి కమిటీ పలు అంశాలపై చర్చించింది.

రాష్ట్రంలో ప్రస్తుతం జాతీయ రహదారులకు సంబంధించి రూ. 58,817 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకుగానూ 2594 కి.మీ రహదారుల పనులు కొనసాగుతున్నాయి. అయితే వీటిలో కేంద్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్, హైవేల మంత్రిత్వ శాఖ **(MORTH)** నియంత్రణలో ఉన్న 31 ప్రాజెక్టులు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా **(NHAI)** నియంత్రణలో ఉన్న 28 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సమస్యలపై ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు. ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి, ఆయా భూములను కాంట్రాక్టు ఏజెన్సీలకు అప్పగించడానికి సంబంధిత జిల్లా కలెక్టర్లు/జాయింట్ కలెక్టర్లు , జాతీయ రహదారుల సంస్థ అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. మొత్తం 26 ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ అనుమతుల సమస్యలపై సైతం మంత్రి సమీక్షించారు. అలాగే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు / జాయింట్ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.. ముఖ్యంగా భూసేకరణ, అటవీ క్లియరెన్స్ ల సమస్యల పరిష్కారానికి కడప, ప్రకాశం, సత్యసాయి, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల కలెక్టర్లతో పాటు, కర్నూలు జాయింట్ కలెక్టర్ తోనూ మంత్రి ప్రత్యేకంగా మాటాడారు.

ఇకపై ప్రతి వారం బుధవారం జాయింట్ కలెక్టర్లు/జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించి, ఆ వారంలో భూసేకరణ, అటవీ క్లియరెన్స్ ల పురోగతిని సమీక్షించాలని సూచించారు. అలాగే తదుపరి వారం సమీక్షా సమావేశానికి లక్ష్యాలను కూడా నిర్దేశించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మెరుగైన సమన్వయం, సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికి మంత్రి, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, అటవీ అధికారులు, కేంద్ర ప్రభుత్వ, జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కూడిన వాట్సాప్ గ్రూప్‌ను రూపొందించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు **HIGH WAYS MY WAYS** అనే వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఇదే విధంగా ప్రతివారం సమీక్షా సమావేశాలు నిర్వహించడం ద్వారా వచ్చే 3నెలల్లో దాదాపు సమస్యలన్నీ పరిష్కారమవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ బాలాజీ శ్రీకుష్, జాతీయ రహదారుల సంస్థ, అటవీ, సీసీఎల్‌ఏ ఉన్నతాధికారులు

# టీటీడీని ఏటీఎంలా వాడుకున్న జగన్ గ్యాంగ్

- తిరుమలనూ అవినీతికి అడ్డాగా మార్చారు
- జగన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయం
- ఆర్టీసీ ఛైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ



అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల లో జగన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయమేనని ఆర్టీసీ ఛైర్మన్, టీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ అన్నారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో కొనకళ్ల మాట్లాడుతూ వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రతిష్టను దిగజా ర్చడమే కాకుండా పరమ పవిత్రమయిన తిరుమలను కూడా తమ అవినీతికి అడ్డాగా మార్చారని విమర్శించారు. తిరుమల దేవస్థానాన్ని ఏటీఎం కార్డులాగా వాడు కుని దాని మీద కూడా డబ్బులు సంపాదించాలనే నీచపు ఆలోచనలు జగన్ రెడ్డి చేసాడు. ఎంతో పవిత్రమయిన, ఎంతో రుచికరమయిన స్వామి వారి లడ్డూని కూడా కల్తీ చేసి తిరుమల ప్రసాదం ప్రతిష్టను కూడా దిగజార్చాడు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక లడ్డూ నాణ్యత మెరుగుపరిచి, తిరిగి పూర్వపు రుచి, నాణ్యత తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే. ప్రతిదానిలోనూ ముడుపులకు అలవాటు పడిన జగన్ రెడ్డి, అతడి ముఠా.. శ్రీవారి లడ్డూకి ఉపయోగించే నెయ్యిలో కూడా కక్కుర్తి పడి అస్మదీయులకు కాంట్రాక్టు కట్టబెట్టేందుకు రివర్స్ టెండరింగ్ పేరుతో నాణ్యత లేని నెయ్యికి టెండర్లు ఖరారు చేసారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక తిరుమలకు తిరిగి పూర్వ వైభవం తెచ్చేందుకు అహర్నిశలు కష్టపడుతు న్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో టెండర్లు ఖరారు చేసిన ఏఆర్ డైరీ నెయ్యి శాంపిళ్ల ను పరీక్షకు పంపగా ఆ రిపోర్టులో నెయ్యిలో జంతు సంబంధిత కొవ్వులు కలిశా యన్న భయంకరమయిన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఇంత ఘోరం బయటికి వచ్చాక కూడా దెయ్యాలు వేదా లు వల్లించినట్లుగా గతంలో బూతుల మంత్రులుగా పేరొందిన కొడాలి నాని, పేర్ని నాని ప్రెస్‌మీట్‌లు పెట్టి అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. ప్రజలు ఛీ కొట్టినా వాళ్లకు బుద్ధి రాలేదు. జనం ఘోరంగా ఓడించినా సిగ్గు లేకుండా అసత్య ప్రచారాలు చేసేందుకు మళ్ళీ మీడియా ముందు కొస్తున్నారు. జరిగిన అపచారంపై నివేదిక కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సిట్‌ని నియమిస్తే వైసీపీ నేతలు వణికిపోతున్నారు.విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబు పది రోజుల పాటు బస్సులోనే ఉండి ప్రభావిత ప్రాంతాల్లో స్వ యంగా తిరిగి పరిస్థితులను చక్కదిద్దారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ రోజు కూడా ప్రజల మధ్యలోకి వచ్చి ప్రజలకు అండగా నిలబడింది లేదు. జగన్ ఐదేళ్ల పాలనలో 300 దేవాలయాల మీద దాడులు జరిగితే ఏ రోజూ సంఘటనా స్థలానికి వెళ్లలేదు. ముఖ్యమంత్రిగా బాధ్యతగా ప్రవర్తించ లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అరాచ కాలు లేవు, అక్రమ మైనింగ్ లేదు, అక్రమ మద్యం పేరుతో దోపిడీ లేదు. జగన్ హయాంలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. అధి కారులని కూడా ప్రలోభ పెట్టి వారితో తప్పులు చేయించారు. చేసిన ప్రతి తప్పుకు మూల్యం చెల్లించుకోక తప్పదు. మీ అరాచకాలపై విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిలో ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తి లేదు. మళ్ళీ ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, సుపరిపాలన అందించ టానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ అహర్ని శలు కష్టపడుతున్నారు. జగన్ రెడ్డి, వైసీపీ నేతలు ప్రజల విశ్వాసం కోల్పోయారు, ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు. ఇకనయినా మీ బుద్ధి మార్చు కోకపోతే ప్రజలు మిమ్మల్ని తరిమి కొడతారని కొనకళ్ల నారాయణ స్పష్టం చేశారు.

కౌలు రైతులకు రుణాల మంజూరులో..

# వచ్చే రబీ నుండి ప్రత్యేక విధానం

- వ్యవసాయాధికారులతో గుర్తింపు కార్డులు
- మంత్రి పార్థసారథి వెల్లడి



ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో కౌలు రైతులకు పంట రుణాలు అందించేందుకు ప్రత్యేక విధానాన్ని తీసుకువస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఏలూరు కలెక్టరేట్ లో గురువారం బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ వ్యవసాయరంగంలో 80 శాతానికి పైగా కౌలు రైతులు సాగు చేస్తున్నారని, అయినప్పటికీ వార్షిక రుణ ప్రణాళికలో కౌలు రైతులకు ఒక్క శాతం కన్నా తక్కువగానే రుణాలు మంజూరవుతున్నాయన్నారు. గత ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీలో భూ యజమాని అంగీకారం ఉండాలని పెట్టిన నిబంధనతో కౌలు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకర్లకు సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని లక్షలాదిమంది కౌలు రైతులు సాగు సమయంలో అధికవడ్డీకి ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల నుండి రుణాలు తీసుకుని నష్టపోయారన్నారు. 2024-19 తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో 18 లక్షల మందికి పైగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తే, గత ప్రభుత్వం కేవలం 8 లక్షలమంది కౌలు రైతులకు మాత్రమే గుర్తింపుకార్డులు జారీ చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్ది భూ యజమాని అంగీకారంతో పనిలేకుండా, వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో సాగుచేసే కౌలు రైతులను గుర్తించి భూ యాజమాన్య హక్కులకు ఎటువంటి భంగం కలగని రీతిలో గుర్తింపు కార్డులు జారీ చేస్తారని, సదరు కార్డును పరిగణనలోనికి తీసుకుని బ్యాంకర్లు రుణాలు అందిస్తారన్నారు. వచ్చే రబీ సీజన్ నాటికి కొత్త విధానాన్ని అమలులోనికి తీసుకువచ్చి, అర్హులైన ప్రతీ కౌలు రైతుకీ పంట రుణాలు అందించేలా రాష్ట్రముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. కౌలు రైతులకు కార్డుల జారీ విధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి, కౌలు రైతులకు మరింత మేలు కలిగించేలా నూతన విధానాన్ని రూపొందిస్తామన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తుల వారికి బ్యాంకర్లు రుణాలు అందిస్తున్నారన్నారు. సానుకూల దృక్పథంతో చేతివృత్తుల వారికి రుణాలు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులే కాకుండా ప్రైవేట్ బ్యాంకులు కూడా సామజిక బాధ్యతతో చిరు వ్యాపారులకు ముద్ర లోన్లు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగ భద్రత కల్పించాలి**

ఏలూరు జిల్లాలో గృహ నిర్మాణ శాఖలో పొరుగుసేవల విధానంలో పనిచేస్తున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అటెండర్లు గురువారం మంత్రి పార్థసారథిని కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. తమను పొరుగుసేవల విధానం నుండి తప్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సీనియారిటీ ప్రకారం ఎన్ఎంఆర్ లేదా హెచ్.ఆర్. ఉద్యోగులుగా పరిగణించాలని కోరారు. తాము ఎన్నో సంవత్సరాల నుండి పొరుగుసేవల విధానంలో గృహ నిర్మాణ శాఖలో పనిచేస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత లేదన్నారు. తమతో పాటు నియమితులైన డీఆర్డీఏ, డ్వామా, ఎస్ఆర్డీఎస్ శాఖలలోని వారికి హెచ్ఆర్ పాలసీని అమలు చేస్తున్నారని, తమను కూడా సీనియారిటీ ప్రకారం ఎన్ఎంఆర్ లేదా హెచ్ఆర్ ఉద్యోగులుగా పరిగణించాలని మంత్రిని కోరారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి పార్థసారథి వారి సమస్యను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, తగు న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

# జనసేనలోకి బాలినేని, సామినేని, కిలారు

పార్టీలోకి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి సహా మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య జనసేనలో చేరారు. మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ ముగ్గురితో పాటు వైసీపీ కీలక నాయకులు కూడా జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నాయకులు అవనాపు విక్రమ్, అవనాపు భావన, ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్పీటీసీ యాదాల రత్నభారతి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. కీలక నేతలు ఒకేసారి జనసేనలో చేరడంతో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. కీలక నాయకులంతా వైసీపీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. ముఖ్యంగా బాలినేని శ్రీనివాసరెడ్డి, కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను ఎమ్మెల్యేలుగా వైసీపీలో కీలకంగా పనిచేశారు. బాలినేని మంత్రిగానూ పనిచేశారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డితో బాలినేనికి బంధుత్వం కూడా ఉంది. అయినప్పటికీ వైసీపీ అధ్యక్షుడి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేని ఆ పార్టీని కాదని జనసేనలో చేరారు. పార్టీని వీడుతున్న వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం ఉండటం లేదు. ముఖ్యంగా జగన్ వైఖరి నచ్చకపోవడంతోనే నాయకులు పార్టీని వీడుతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. కీలక నాయకులు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో కేడర్ సైతం జనసేనలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

# మానవ అక్రమ రవాణా నిరోధానికి పటిష్ట చర్యలు

- ఎన్జీవోలు, సామాజిక సంస్థలు భాగస్వాములవ్వాలి
- జాతీయ వర్క్‌షాప్‌లో మంత్రులు అనిత, సంధ్యారాణి




విజయవాడ(చైతన్యరథం): మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మానవ అక్రమ రవాణా కేవలం మానవ హక్కుల ఉల్లంఘన కాదు, ఇది జీవితాలను, సమాజాన్ని నాశనం చేసే హేయమైన నేరం అన్నారు. గురువారం నోవాటెల్ హోటల్‌లో నేషనల్ కన్సల్టేషన్ ఆన్ కౌంటరింగ్ సైబర్ - ఎనేబుల్డ్ ట్రాఫికింగ్ పై ఏర్పాటు చేసిన రెండు రోజుల వర్క్ షాపును మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలసి జ్యోతి వెలిగించి మంత్రి అనిత ప్రారంభించారు. ప్రజ్వల సంస్థ తయారు చేసిన సైబర్-ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్‌పై నేషనల్ యాక్షన్ రీసెర్చ్ రిపోర్ట్‌ను మంత్రి సంధ్యారాణి, డీజీపీ ద్వారకాతిరుమల రావుతో కలిసి హోంమంత్రి అనిత విడుదల చేశారు. అనంతరం హోం మంత్రి అనిత మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాపై అలుపు లేకుండా పోరాడుతున్న పద్మశ్రీ సునీత కృష్ణన్‌తో ఈ వేదికను పంచుకోవడం గర్వంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేసే ఆధునిక బానిసత్వం అయిన మానవ అక్రమ రవాణా లాంటి క్లిష్టమైన సమస్యపై పోరాడుతున్నందుకు ఆమెకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సైబర్ ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్‌ను అరికట్టేందుకు ఎన్జీవోలు, సామాజిక సంస్థలు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి సైబర్ నేరాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, అక్రమ రవాణాదారులు అవలంబిస్తున్న విధానాలు కూడా అంతుచిక్కకుండా ఉంటున్నాయన్నారు. దేశవ్యాప్తంగా నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) విడుదల చేసిన డేటా ప్రకారం, 2021 నుండి పిల్లల అక్రమ రవాణాకు సంబంధించి నేరాలలో 32 శాతం పెరుగుదల ఉందన్నారు. బాధితులకు సాయం చేయడానికి, వారి హక్కుల కోసం వాదించడానికి, దోపిడీని నిరోధించడానికి స్వచ్ఛంద సంస్థలు, సమాజ సేవకులు ముందుకు వచ్చి పనిచేస్తున్నారన్నారు. చట్టాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ట్రాఫికర్లు అనుసరిస్తున్న డిజిటల్ విధానాలకు అనుగుణంగా సైబర్ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు.

**వివిధ శాఖల సమన్వయం అవసరం: మంత్రి సంధ్యారాణి**

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా ట్రాఫికింగ్ నియంత్రణకు, బాధితులను రక్షించే దిశగా ఒక ముందడుగు పడిందన్నారు. సైబర్ నేరాలను నియంత్రించడానికి అన్ని స్థాయిల్లోనూ వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వేగంగా పెరుగుతున్న ఇంటర్నెట్ వినియోగం, త్వరితగతిన మారుతున్న సాంకేతికతల కారణంగా సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణా వివిధ రూపాలు సంతరించుకుంటోందన్నారు. బాధితుల స్నేహితులు, కుటుంబం, పని వివరాలు, సెలవులు, అభిరుచులు, అలవాట్లు వంటి వివరాలు ముఖ్యంగా ఫేస్ బుక్, టిక్ టాక్, స్నాప్ చాట్, ఇన్ స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలనుంచి అక్రమ రవాణాదారులు ఇంటర్నెట్‌ను ఉపయోగించి తెలుసుకోగలుగుతున్నారన్నారు.

**నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ అవసరం: డీజీపీ**

రాష్ట్ర డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధానికి నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ అవసరమని, ఆ దిశగా కృషి చేస్తున్నామన్నారు. అది చాలా కష్టతరమని, అయినా దాని అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించుకుని మానవ అక్రమ రవాణా నిరోధానికి రాష్ట్ర సీఐడీ పనిచేస్తోందన్నారు. పోలీసు శాఖ కూడా అనేక విధాలుగా దీన్ని నిరోధించడానికి అవిరళ కృషి చేస్తుందన్నారు.

ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ సునీత కృష్ణన్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ప్రాముఖ్యతపై తన ఆలోచనలను పంచుకున్నారు. నేటి సైబర్ యుగంలో మానవ అక్రమ రవాణా అనే నేరం అంటువ్యాధిలా వ్యాప్తి చెందుతోందని, దీన్ని అరికట్టి, తక్షణ చర్యలు తీసుకునే సమయం ఆసన్నమైందని, పౌర సమాజం కూడా చేతులు కలపాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సదస్సులో యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్, ఐటి సెక్రటరీ సౌరవ్ గౌర్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్య కుమారి, 27 రాష్ట్రాలు సీనియర్ పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జ్యుడీషియల్ అకాడమీల డైరెక్టర్లు, మహిళా, శిశు అభివృద్ధి శాఖ అధికారులు, పౌర సమాజ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన

- మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం (చైతన్యరథం): జగన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వ నిర్బంధ, నియంతృత్వ పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు కూటమి పాలన విముక్తి కలిగించిదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండలంలో గురువారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా అధోగతి పాలయిందన్నారు. సమస్యలను అధిగమించి, రాష్ట్ర పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని కొనియాడారు. జగన్మోహనరెడ్డి తన అక్రమ సామ్రాజ్యాన్ని విస్తరించి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సొంత పథకాలకు దుర్వినియోగం చేశారు. 5 సంవత్సరాల పాలనలో ఒక్క రోజు కూడా సామాన్య ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదు. జగనన్న కాలనీల పేరుతో నిధులు దోచుకున్నారు. అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు చట్టప్రకారం శిక్ష తప్పదన్నారు.

చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన నెలలోనే ఫించన్ రూ.4,000లకు పెంచగా, జగన్మోహన్ రెడ్డి రూ.3,000లను పెంచడానికి 5 సంవత్సరాలు తీసుకున్నారని మంత్రి గుర్తుచేశారు. అంతేకాక, పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. గుడ్మార్నింగ్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై చర్యలు తీసుకుంటాం అని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, ఆర్డీవో వెంకటశివరామిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కూచి రాము, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆక్వారంగంలో వైరస్ నివారణకు చర్యలు

- కొత్త స్టార్టప్ ఏర్పాటుకు ముందుకొచ్చిన అమెరికా సంస్థ
- మంత్రి కొండపల్లితో వర్చువల్‌గా చర్చలు
- కోస్తా ప్రాంతంలో అవసరమైన భూమి కేటాయిస్తామన్న మంత్రి



అమరావతి (చైతన్యరథం): రొయ్యలను వైరస్ బారి నుండి కాపాడి లక్షలాదిమంది ఆక్వా రైతులను ఆదుకోవటం, ఆహార కాలుష్యాన్ని నివారించే నిమిత్తం రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న స్టార్టప్‌ను కోస్తా ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు తొలి అడుగులు పడ్డాయి. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు గురువారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చాంబర్ నుంచి అమెరికాలో ఉన్న మంత్రితో వర్చువల్‌గా సమావేశమయ్యారు. సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదన మేరకు కోస్తా ప్రాంతంలో ఆ సంస్థను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన చర్చలో లక్షలాదిమంది ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన వాతావరణ కాలుష్యం, వైరస్ ప్రభావం, ఆహార కాలుష్యాన్ని ఈ టెక్నాలజీ ద్వారా నివారించి ఆక్వా రంగం ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఆక్వా హేచరీలు, ఫిష్ పాండ్ల స్థాయిలోనే వైరస్‌ను నివారించవచ్చని, ప్రస్తుతం ఒకచోట వైరస్ సోకితే ఆ ప్రాంతమంతా వైరస్ బారిన పడి ఆక్వా రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ప్రాథమిక స్థాయిలోనే వైరస్‌ను నివారించవచ్చని, దీనివల్ల కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని తెలిపారు. సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న సీక్ లేబరేటరీస్ అనే స్టార్టప్ కంపెనీ అమెరికాలోని సాల్ట్ లేక్ సిటీలో ఉందని, వీరి ప్రయోగాలు విజయవంతమై వాటిపై పేటెంట్ సైతం పొందినట్లు సైబస్ టెక్నాలజీ ప్రతినిధులు తెలియజేశారు. రాష్ట్రంలోని కోస్తా తీర ప్రాంతంలో ఈ టెక్నాలజీ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తే లక్షలాది మంది ఆక్వా రైతులకు లాభం చేకూరుతుందని, తద్వారా ఎగుమతులు పెరిగి వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం సమకూరుతుందని వారు తెలియజేశారు. దీనిపై స్పందించిన మంత్రి తాను అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఈ విషయంపై సమగ్రంగా అధ్యయనం చేసి, వీరికి అవసరమైన చోట రాష్ట్ర ప్రభుత్వం నుంచి భూ కేటాయింపులు చేస్తామన్నారు. తద్వారా రాష్ట్రంలో లక్షలాది మంది రైతులను ఆదుకునేందుకు ముందడుగు పడుతుందన్నారు. లక్షలాది మంది ఆక్వా రైతులను ప్రయోజనం కలిగించే ఈ ప్రాజెక్టుకు పెద్ద పేట వేస్తామని మంత్రి తెలిపారు. ఈ వర్చువల్ సమావేశంలో అమెరికా నుంచి మంత్రి శ్రీనివాస్ పాల్గొనగా, సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఆ సంస్థ డైరెక్టర్లు రవీంద్రనాథ్ కోలనుకుదురు, అనంత్ నగేష్, రమేష్ వెంకటరామన్, బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ క్రైగ్ విలియం మోసమాన్, టెక్నికల్ డైరెక్టర్ మడిసేన్ పైపర్ తోపాటు మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పైసాకి పనికిరాని వ్యక్తి పేర్ని నాని

- కాణీకి కొరగాని కొడాలి నాని
- పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి
- ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మండిపాటు



అమరావతి (చైతన్యరథం): ఎందుకు కొరగాకుండా పైసాకి కూడా పనికిరాని వ్యక్తి పేర్ని నాని, కాణీకి కూడా కొరగాని వ్యక్తి కొడాలి నాని అని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ గురించి వైసీపీ నేతలు పేర్ని నాని, కొడాలి నాని మాట్లాడడం చాలా హాస్యాస్పదం అన్నారు. హిందూ దేవాలయాలను శుభ్రం చేయాలని జగన్ పిలుపునివ్వడం మరింత విడ్డూరం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతీసిన దుర్మార్గులు వైసీపీ నేతలు. జగన్ వై నాట్ 175 అంటే... జగన్‌ని, అతని పార్టీని తుంగలో తొక్కి ప్రజలు ఎన్డీఏకి 164 సీట్లు ఇచ్చి ఘనంగా ఆశీర్వదించారు. కౌంటింగ్ రెండో రౌండ్ లోనే మాయమైన కొడాలి నాని, నేడు లడ్డూ పేరుతో బయటకు వచ్చి ఏదేదో వాగుతున్నాడు. టీటీడీని ఏటీఎంగా మార్చుకున్న వైసీపీ నేతలు తిరుమల ప్రతిష్టను దారుణంగా దిగజార్చారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా అపవిత్రం చేశారు. తప్పు చేసి, దానిని కప్పిపుచ్చుకునేందుకు కొత్త నాటకాలు మొదలుపెట్టారు. వైసీపీ హయాంలో లడ్డూలు తయారు చేసే నెయ్యిలో కల్తీ జరిగిన మాట అక్షరాల వాస్తవం. దీనివల్ల కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి. కమీషన్లకు కక్కుర్తిపడి దురాగతాలకు పాల్పడ్డారు. తిరుమల స్వామివారి దర్శనానికి వెళితే జగన్ రెడ్డి డిక్లరేషన్ పై సంతకం చేయాలి. లేదంటే స్వామివారి భక్తులను అవమానించినట్లే. గుట్కా తినకుండా నాలుగు అడుగులు వేయలేని వ్యక్తి, కొడాలి నాని. ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి. స్వార్థ రాజకీయాల కోసం శ్రీవారిని అడ్డుపెట్టుకుని వైసీపీ దుర్మార్గపు రాజకీయాలు చేస్తోంది. ఈ దుర్మార్గాలను ప్రజలు తిప్పి కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా వారికి బుద్ధి రాలేదు. శ్రీవారి ఆగ్రహానికి గురై 11సీట్లకు పడిపోయిన వైసీపీ నేతలకు రానున్న కాలంలో ప్రజలు ఒంటి మీద బట్టలు లేకుండా చేయడం ఖాయమని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంది

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు**

కాకినాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గురువారం 30, 35, 36, 37, 38, 39, 40 డివిజన్లకు సంబంధించి విఘ్నేశ్వర ఆలయం ఎమ్మార్వో ఆఫీస్ నందు వెనుక వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం హామీల్లో పింఛన్ల పెంపు కార్యక్రమం వెంటనే చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో పింఛన్లు దఫదఫాలుగా పెంచిందని, కూటమి ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచి పేదలను ఆదుకోవడం జరిగిందని, అదేవిధంగా మహిళలకు సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు వేగంగా జరుగుతాయని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పక అమలు చేస్తుందని, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటివి చేశామన్నారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందన్నారు. దీపావళి నుంచి ఉచితంగా మూడు గ్యాస్ బండలు కార్యక్రమం ప్రారంభించ దానికి సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుదు ఆధ్వర్యంలో రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని మరలా ప్రగతి పథంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు కూటమి నాయకులు మల్లిపూడి వీరు, ఎస్.కే రహీమ్, బచ్చు శేఖర్, సంగిశెట్టి అశోక్, నల్లూరి శ్రీనివాస్ తులసీ, మల్లాడి గంగాధరం, దంగేటి సతీష్, ఏవీడి మెంటారావు, గదుల సాయిబాబా, గోపిశెట్టి బూరయ్య, పసుపులేటి వెంకటేశ్వరరావు, రాజీ, విస్సంశెట్టి బాబ్జీ, ఎమ్.డీ జిలానీ, మనోహర్ గుప్తా, బీఎస్ కృష్ణ , చాట్ల వీరబాబు, మద్దూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జనం బ్రహ్మరథం పడుతున్న కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ వెల్లడి**



గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అందుకే 'ఇది మంచి ప్రభుత్వం' అని జనం మెచ్చుకుంటున్నారని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మూడవ డివిజన్‌లో "ఇది మంచి ప్రభుత్వం" ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన రాబోయే ఐదు సంవత్సరాలకు సూచిక లాంటిదని, పేదరికం లేని రాష్ట్ర%శీ%గా ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దాలనేదే చంద్రబాబు నాయుదు లక్ష్యమన్నారు. ఈ వంద రోజుల పాలనలోనే పెన్షనర్లకు, నిరుద్యోగులకు మేలు చేయడంతో పాటు అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం, ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లించటం, విజయవాడ వరద బాధితులను కన్న తండ్రిలా కాపాడటం వంటి పనుల ద్వారా ఇది మంచి ప్రభుత్వమని ప్రజలంతా చెప్పుకునేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేశారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ సాజిల,కార్పొరేటర్ ఎలావుల అశోక్, వెంకటకృష్ణ, డివిజన్ ప్రెసిడెంట్లు బట్ట రాజా, మాదాసు శేఖర్, అల్లం బాజీ, యిలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బురద చల్లే రాజకీయాలు ఇకనైనా మానుకోండి

**వైసీపీ నాయకులకు భూమా అఖిల ప్రియ హితవు**



ఆళ్లగడ్డ (చైతన్యరథం): చాగలమరి పట్టణంలోని అజీమ్స్ గ్రౌండ్లో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఐసిడిసి సభ్యులు ఏర్పాటు చేసిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. వంద రోజుల పరిపాలనలో భాగంగా ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వంద రోజుల్లో చేశామో ప్రతి ఒక్కరికి వివరించి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుదు రూ.3,000 రూ.4,000లకు పెంచడం జరిగిందన్నారు. వికలాంగులకు రూ.6,000, పూర్తి వికలాంగులకు రూ.15,000 ఇవ్వడం జరిగిందన్నారు. చాగలమర్రి మండలానికి రెండు కోట్ల 50 లక్షలు రూపాయలు మంజూరు చేస్తే కేవలం చాగలమర్రి టౌన్‌కు మాత్రం అభివృద్ధి కోసం రోడ్లు డ్రైనేజ్ కాలువలకు రూ.48 లక్షలు ఇవ్వడం జరిగిందని చాగలమర్రి పట్టణంలో మండలంలోని ఏ సమస్యలున్నా కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. విజయవాడలో వరద బాధితులకు చాగలమర్రి మండలం నుంచి చాలా మంది ముందుకు వచ్చి లక్షల రూపాయాలు సీఎం సహాయనిధికి అందిస్తుంటే కొన్నివేల కోట్లు దోచుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం కోటి రూపాయలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని భూమా అఖిలప్రియ ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో మీరేం చేశారు? మీరేం చేశారు? అని బురద జల్లుతున్న వైసీపీ నాయకులకు మేము చెప్పేది ఒకటే ఇది ప్రజల ప్రభుత్వం ప్రజలు నమ్మి గెలిపించుకున్న ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ ఒమ్ము చేయదు మీరు బురద చల్లే రాజకీయాలు మానుకొని మీకెందుకు ప్రజలు ఓటు వేయలేదు అనేది ఒకసారి ఆలోచించుకోండని అఖిలప్రియ వ్యాఖ్యానించారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వరుపుల సత్యప్రభ రాజా



ప్రత్తిపాదు (చైతన్యరథం): ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుదు ఆదేశాల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" పేరిట నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా గురువారం శంఖవరం మండలం, మండపం గ్రామంలో నిర్వహించిన "ప్రజా వేదిక "కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. ముందుగా ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లు, స్టిక్కర్లు ఆవిష్కరించారు. అనంతరం ఎన్డీయే కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. స్థానిక ప్రజల నుండి వారి గ్రామాలలో గల సమస్యలు తెలుసుకొని, వినతి పత్రాలు స్వీకరించాను. త్వరలోనే వాటన్నింటినీ పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దాసరి సత్యనారాయణ, మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, మండల అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వమిది



దెందులూరు (చైతన్యరథం) : కూటమి ప్రభుత్వం అంటే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నా కూడా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వసనీయతను చూరగొన్నదని, అందుకే ప్రజలంతా కూడా "ఇది మంచి ప్రభుత్వం" అని స్వచ్ఛందంగా కితాబు ఇస్తున్నారని చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. 100 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసే, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలగించిన పూడిక వెంటనే తరలించండి

**- టీడీపీ ఎమ్మెల్యే చినరాజప్ప**



సామర్లకోట (చైతన్యరథం): రైల్వే స్టేషన్ సెంటర్‌లో చేపడుతున్న మేజర్ డ్రైన్‌లలో పూడికతీత పనులను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువల్లో పెద్దఎత్తున తొలగించిన పూడికను ఆయన పరిశీలించి సాధ్యమైనంత తొందరగా దీనిని బయటకు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న పరిస్థితుల్లో తొలగించిన సిల్ట్ మరలా కాలువల్లోకి జారిపడకుండా ఈ చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో అవసరం ఉన్న అన్ని డ్రైన్ లల్లో పూడికలు తొలగించి జలాలు సజావుగా ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా పూడిక తొలగింపు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న టీడీపీ నాయకులు, కౌన్సిలర్‌లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, పార్టీ యువత అధ్యక్షులు వల్లూరి దొరబాబు, నాయకులు శెట్టిబత్తుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం

**చెప్పినవన్నీ చేసి చూపిస్తామన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**



గిద్దలూరు (చైతన్యరథం): ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలను నెరవేర్చి తీరుతామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఘంటాపథంగా తెలిపారు. "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 7వ రోజు గిద్దలూరు మండలం, ముండ్లపాదు గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న దుష్ట పాలనను అంతమొందించి అధికారంలోకి వచ్చిన చంద్రన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతీ కార్యక్రమాన్ని చేసి చూపిస్తామని, మనది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజల మన్ననలు పొంది ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ముందుకు పాలన సాగిస్తున్నామన్నారు. ప్రజావేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది

### గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం విజయవాడ రూరల్ గ్రామాలైన పాతపాడు, నైనవరం, అంబాపురం గ్రామాల్లో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలు తక్షణమే ఆదేశించాలని అధికారులను ఆదేశించారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... ఇది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అని అన్నారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుందని చెప్పారు. ప్రజల సమస్యలు తీర్చేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. వరదలతో తాను కూడా ముఖ్యమంత్రితో కలిసి రోజుకు 18 గంటలకు పని చేశానని గుర్తు చేశారు. అధికారులు బదిలీలు పూర్తి అయిన వెంటనే విజయవాడ రూరల్‌లో ఒక గ్రామ సభ నిర్వహించి సమస్యలు పరిష్కారం చేస్తా అని హామీ ఇచ్చారు. కెడిసిసి బ్యాంక్‌ను నెంబర్ వన్ స్థానంలో ఏ విధంగా నిలిపానో అదే విధంగా గన్నవరం నియోజక వర్గాన్ని కూడా నెంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లవల్లి పారిశ్రామిక వాడ రానున్న రోజుల్లో రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తుందనీ అన్నారు. వారంలో నాలుగు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన రామారావు, పాత పాడు సర్పంచ్ సుజాతా , నైనవరం సర్పంచ్ లావు కోటయ్య , అంబా పురం సర్పంచ్ సీతయ్య , సాగు నీటి వినియోగదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ గోపాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, టీడీపీ నేతలు అడ్డేపల్లి సాంబశివరావు, వట్టపు చంటి, పెద్ద వెంకట్రావు, బెజవాడ నాగేశ్వరరావు, బాబు రావు, శివ, మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, పింద్రల్ల పుల్లయ్య, వెంకటేశ్వరరావు డీవీ, బెజవాడ రామకృష్ణ, రమేష్, ధూళిపాళ్ల దేవేంద్ర, నాగరాజు, షేక్ నబి కుటమి నేతలు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 వేలు ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్లో ఇటీవల కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడి గాయాల పాలవ్వడంతో పాటుగా జీవనోపాధి కోల్పోయిన అలజంగి శాంతికి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధుల నుంచి రూ.10 వేలు ఆర్థిక సహాయం గురువారం ఉదయం అంద చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లా డుతూ... ఇంత భారీ స్థాయిలో వర్షాలు రావడం విజయవాడ చరిత్రలో మొదటిసారి అన్నారు. వర్షాలకు కొండ చరియలు విరిగి పడిన కుటుం బాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. క్రీస్తురాజపురంలోని కొండ చరియలు విరిగి పడిన వెంటనే స్పందించి సహాయక కార్యక్ర మాలు చేపట్టామని చెప్పారు. అలజంగి శాంతి విషయం డివిజన్ అధ్య క్షులు నందిపాటి దేవానంద్, షేక్. షరీఫ్ లు తన దృష్టికి తీసుకురాగా తాను తక్షణమే సాయం అందజేయడం జరిగిందని తెలిపారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



మాచర్ల (చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వావలంబనకు తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి కృషి చేస్తూ వస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని మాసుకొండ కళ్యాణ మండపం నందు సంక్షోభంలోనూ సంక్షేమం 100 రోజులలో అభివృద్ధికి రెక్కలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక పెన్షన్లను రూపొందించింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆ మహనీయుడి చూపిన మార్గంలోనే సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంతోపాటు సామాజిక పెన్షన్లను తెలుగుదేశం పార్టీ హయాంలోనే పెంచిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. గత పాలకులు రాష్ట్రంలో ఎన్నో సంక్షోభాలు సృష్టించాలని ఆ సంక్షోభంలో ప్రజలు కొట్టుమిట్టాడుతూ అల్లాడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. గత పాలకుల హయంలో రాష్ట్రంలోని రహదారులు గోతులు మయంగా మారాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల మరమ్మతులకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభద్రతాభావంలో మునిగిపోయారని తమకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించేందుకు సైతం జంకి పోయారంటే గత పాలకులు ఏ స్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు అర్థం చేసుకోవాలన్నారు. ఎన్డీఏ కూడా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్వేచ్ఛ వాతావరణం కల్పించామన్నారు.

## రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్

- నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు కూటమి ప్రభుత్వం భరోసా
- వైసీపీ నాయకులకు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి అంటే తెలియదు
- ప్రాతూరు గ్రామంలోని'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ




తాడేపల్లి (చైతన్యరథం): రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ఐటీ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నట్లు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు, కుంచనపల్లి, గుండిమెడ, మెల్లంపూడి, చిర్రావూరు గ్రామాల్లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం మొదటిగా ప్రాతూరు గ్రామంలో ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ కే.శకుంతల అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో 100కు పైగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రజలందరూ అష్ట కష్టాలపాలయ్యారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నవశకం ప్రారంభమైందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజారంజక పాలన అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాల కృషి చేస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన, శ్రామిక వర్గాలకు రూ.5కే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీపై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మంత్రి నారా లోకేష్ ధ్యేయమన్నారు. మంత్రి నారా లోకేష్ మూడు నెలల నుంచి ప్రజావేదికలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్, తాడేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శీర్ల లాల్ చంద్, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, టీడీపీ నాయకులు అరవపల్లి శ్రీనివాస్, కానుగోలు కోటేశ్వరరావు, కంచర్ల రంగారావు, షేక్ నాగుల్, శ్రీను నాయక్, టీడీపీ జనసేన బీజేపీ నాయకులు, కార్యకరలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ప్రాంతంలో మొబైల్ మెడికల్ క్యాంప్

### సీఎం ఆదేశాల మేరకు కాటూరి మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య పరీక్షలు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గురువారం అమరావతి రాజధాని ప్రాంతమైన వెలగపూడిలో కాటూరి మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ వారి అధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ మెడికల్ హాస్పిటల్ క్యాంప్‌కు రాజధాని రైతుల నుంచి అనుహ్యమైన స్పందన లభించింది. వెలగపూడి గ్రామ సెంటర్ నందు నిర్వహించిన ఈ మొబైల్ మెడికల్ హాస్పిటల్ క్యాంపును గ్రామ టీడీపీ నాయకులు వెంటకటేశ్వరరావు, నరేంద్ర, టీడీపీ కేంద్ర కార్యాలయ ఆహ్వాన కమిటీ ఛైర్మన్ హాసన్ భాషా, కాటూరి మెడికల్ కాలేజ్ డీన్ డాక్టర్ వరప్రసాద్ తదితరులు ప్రారంభించారు. ఈ మొబైల్ మెడికల్ హాస్పిటల్ మెగా క్యాంపు నందు రోగనిర్ధారణ, రక్త, మూత్ర పరీక్షలు, ఈసీజీ, టూడీ ఏకో, అల్ట్రాసౌండ్, స్కానింగ్, యూరోస్కోపీ వంటి పలు వైద్య పరీక్షలతో పాటు... వైద్యసేవలు ఒకేచోట అందుబాటులో ఉంచారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 500 మంది రోగులకు పలురకాల రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించిన డాక్టర్ల బృందం అవసరమైన వారికి ప్రథమ చికిత్స అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు తాము ఈ వైద్య సేవలు రాజధాని ప్రాంత రైతులకు అందించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందని, గ్రామస్థుల కోరిక మేరకు శుక్రవారం సైతం ఈ మెగా మెడికల్ క్యాంప్ కొనసాగుతోందని కాటూరి మెడికల్ కాలేజ్ డీన్ వరప్రసాద్ తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నాయకులు హాసన్ భాషా తెలిపారు. పేదలకు కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధికి నుండి వైద్యం రీఎంబర్స్మెంట్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామానికి చెందిన మెర్ల చంద్రావతికి రూ.40 వేల చెక్కును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందజేశారు. గతంలో ప్రమాదవశాత్తూ గాయపడి వైద్యం చేయించుకున్న ఖర్చులు తిరిగి రావడంతో చంద్రావతి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, సత్యానందరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గానికి సంబంధించి దరఖాస్తు చేసిన వాటిలో మొదటిగా వచ్చిన చెక్కును చంద్రావతికి అందించామని, పేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ - మెర్ల రాము , గ్రామ టిడిపి అధ్యక్షులు మల్లవరపు నాగరాజు, మెర్ల లక్ష్మిపతి, గుండుబోగుల రామకృష్ణ, కొమ్మర వీర రాఘవులు, మెర్ల అప్పన్న, మెర్ల సూరిబాబు, మెర్ల వెంకటేశ్వరరావు, మెర్ల అప్పన్న సూర్యరావు, మెర్ల వెంకటేశ్వర్లు, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ఎన్టీఆర్ జిల్లా నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలవల్ల ఉజ్వల భవిష్యత ఉంటుందన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాట్మెంటన్, యోగ, చెస్ మరియు అథ్లెటిక్స్ ప్రధానంగా నిర్వహించబడుతున్నాయని ఆటల పోటీలకు మండల నియోజకవర్గ స్థాయిలో 400 మంది క్రీడాకారులు రావడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ అభినందనలు తెలియజేశారు. ఒలంపిక్స్‌లో భారతదేశానికి పథకాలు రావడం గర్వకారణమని అదే స్ఫూర్తితో అందరూ క్రీడల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తొలుత జట్ల క్రీడాకారుల నుంచి అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# పవిత్రమైన తిరుమలని అపవిత్రం చేసిన వైసీపీ

***- టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం. ధారునాయక్ మండిపాటు***



అమరావతి (చైతన్యరథం): అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడిగా భక్తుల నీరాజనాలందుకునే శ్రీనివాసుడు కొలువైన తిరుమల దేశ, విదేశాల్లోని కోట్ల మంది హిందువులకు పరమ పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రం ఐదేళ్ల జగన్ పాలనలో అపవిత్రమైందని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం. ధారునాయక్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం తిరుమలను పుణ్య క్షేత్రంగా కాకుండా సొంత సామ్రాజ్యంలా భావించారని, వ్యాపార, అధికార కేంద్రంగా మార్చుకుని యథేచ్ఛగా అక్రమాలు సాగించారని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలు, ఢిల్లీ నుంచి వచ్చే రాజకీయ ప్రముఖుల దగ్గర పలుకుబడి పెంచుకోవడానికి, కోర్టు కేసుల నుంచి ఉపశమనానికి తిరుమలను అడ్డాగా మార్చుకున్నారని అన్నారు. టీటీడీ పాలకమండలిని జగన్ తన బంధువులు, అస్మదీయులు, తనకు 'అన్ని విధాలా ఉపయోగపడే వారు, సొంత పార్టీ నాయకులతో నింపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హతలతో సంబంధం లేకుండా పదవులు కట్టబెట్టేశారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ బోర్డు ప్రతిష్టను ఎంతగా దిగ జార్చారో, సభ్యుల నియామకాన్ని ఎంత ప్రహసనంగా మార్చేశారో, ఎలాంటి నేరచరిత్ర ఉన్న వారిని సభ్యులుగా నియమించారో, వారు ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డారో అందరికీ తెలుసునన్నారు. భక్తజనానికి శ్రీవారిలడ్డూ ప్రసాదం వారికి అమృతంతో సమానమని, స్వామివారిని దర్శించుకున్నాక లడ్డూ ప్రసాదాన్ని అత్యంత భక్తితో కళ్లకు అద్దుకుని స్వీకరించినప్పుడు కలిగే తన్మయత్వ భావన మాటలకు అందనిదన్నారు. ఒకప్పుడు తిరుమల లడ్డూ ఘుమఘుమలాడే నేతి సౌరభాన్ని వెదజల్లుతూ, అత్యంత రుచికరంగా ఉండేదని, కానీ ఐదేళ్ల వైసీపీ పాలనలో లడ్డూపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయన్నారు. లడ్డూ రుచి, వాసన బాగుండటం లేదని, రెండు రోజులకే చెడిపోతోందని అనేక విమర్శలు వచ్చినా... అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దలకు గానీ, తితిదే పాలకమండలికి గానీ, జగన్‌కు ఆత్మబంధువైన అప్పటి ఈఓ ధర్మారెడ్డికి గానీ అవేమీ చెవికెక్కలేదన్నారు. లడ్డూలు, ఇతర ప్రసాదాల తయారీలో వాడుతోంది కల్తీ నెయ్యి అని తెలిసి కూడా కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పగించిన గుత్తేదార్లు సరఫరా చేసిన నెయ్యి.. వనస్పతి, వృక్ష, జంతు కొవ్వులతో కల్తీ అయిందని ఎన్డీడీబీ నివేదికలో బయటపడడంతో... శ్రీవారి భక్తులతో పాటు, యావత్ ప్రపంచం నివ్వెరపోతోంది. ఈ వ్యవహారంపై దేశ, విదే శాల్లోని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు గోవిందుడికే ఘోర అపచారం తలపెట్టినవారిని కఠినంగా శిక్షించాలని యం.దారు నాయక్ డిమాండ్ చేశారు.

# కొనకళ్ళ నారాయణరావుకు అభినందనలు

***మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన వర్ల కుమార్ రాజా, అళ్ళ వెంకట గోపాలకృష్ణారావు***



మచిలీపట్నం (చైతన్యరథం): ఏపీ.ఎస్.ఆర్టీసీ నూతన ఛైర్మన్‌గా నియమితులైన కొనకళ్ళ నారాయణరావుకు పామర్రు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అళ్ళ వెంకట గోపాలకృష్ణారావులు అభినందనలు తెలియజేశారు. గురువారం మచిలీపట్నంలో కొనకళ్ళ నారాయణరావు ఇంటికి వెళ్లిన వారు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా ఉమ్మడి కృష్ణా రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా ఉన్న కొనకళ్ళ నారాయణరావు మొదట్లో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, 2009, 2014 ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో అభివృద్ధికి బాటలు వేశారని టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. 2014- 2019 ఎన్డీయే ప్రభుత్వంలో పార్లమెంట్ ప్యానెల్ స్పీకర్‌గా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో గౌరవాన్ని తీసుకొచ్చారని, 2018లో ఆయన కృషి ఫలితంగానే వీరవల్లి ఎల్.సి.నెం.331 రైల్వేమాన్యువల్ గేటు స్థానంలో ఆర్.ఓ.బి. మంజూరైందని తెలిపారు. 2019లో పార్లమెంటు సభ్యునిగా ఓటమి చెందినా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మచిలీపట్నం పార్లమెంటు కమిటీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా ఇప్పటి వరకు సేవలందిస్తూనే ఉన్నారని ఎన్డీయే పొత్తులో భాగంగా 2024 ఎన్నికల్లో జనసేనపార్టీ తరపున అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి పోటీచేయగా ఆయన విజయానికి తీవ్రకృషి చేశారని, కొనకళ్ళను రాష్ట్రస్థాయి ఎ.పి.ఎస్. ఆర్టీసీ ఛైర్మన్‌గా నియమించటం కృష్ణా జిల్లాలోని తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన గౌరవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం

**గుంటూరులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం 3వ డివిజన్‌లో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్‌తో కలిసి ప్రభాకర్ 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల పై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం చంద్రబాబుకే సాధ్యమని, రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సీఎం చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కూటమి ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

# గో బ్యాక్ జగన్.. గో బ్యాక్

**తిరుమలకు జగన్‌ను అనుమతించేది లేదు**

**గరుడ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన హిందూ సంఘాలు**




తిరుపతి (చైతన్యరథం): జిల్లా అలిపిరిలోని గరుడ కూడలి వద్ద గో బ్యాక్ జగన్... గో బ్యాక్ అంటూ పలువురు హిందూ సంఘాలు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తుమ్మ ఓంకార్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన తెలిపిన వారికి హిందూ సంఘాల నుంచి పెద్దఎత్తున మద్దతు లభించిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసనంద సరస్వతి స్వామీ హాజరవడం విశేషం. కార్యక్రమంలో భాగంగా పలువురు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేసిన మాజీ సీఎం జగన్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరుమలకు అనుమతించబోమని, కాదని రేపు పాదయాత్ర చేస్తే అడుగడుగున ఆటంకం సృష్టిస్తామని తెలియజేశారు. తిరుమలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజకీయ అవసరాలకు వాడుకునేందుకు మేము అనుమతించమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఒకవేళ తిరుమలకి వెళ్లాలంటే కపిల తీర్థం వద్ద తలనీలాలు సమర్పించి మూడు నామాలు పెట్టుకుని తిరుమల చేరుకోవాలనివారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి స్వామి, గణేష్ స్వామి, బాలకృష్ణ స్వామి, బాబు రాజేంద్ర ప్రసాద్, నీలకంఠ, కిరణ్ జైన్, మహిళా జ్యోతి సేవా సమైక్య గౌరవ అధ్యక్షుడు డీవీ రమణ, హిందూ సంఘాలు పాల్గొన్నాయి.

## ప్రభుత్వ పాఠశాల, కాలేజీల్లో చదువుకోవడం చిన్నచూపుగా భావించకండి



కర్నూలు (చైతన్యరథం): జిల్లా కోసిగిలోని ఏ.పి మోడల్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ రాఘవేంద్రరెడ్డితో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సందర్శించారు. ముందుగా మోడల్ స్కూల్‌ను సందర్శించిన నాగరాజు... పాఠశాల భవనానికి పై పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల గదులను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన.. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎం.పి నాగరాజు, ఇన్‌ఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ప్రభుత్వ కళాశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో చదువుకోవడాన్ని చిన్నచూపుగా భావించకుండా ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల విద్యార్థులకు ధీటుగా చదువుకోవాలని ఎం.పి నాగరాజు సూచించారు.

## దాసరి శ్యామ్‌ను పరామర్శించిన సొంగా రోషన్



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషుని చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ గురువారం పరామర్శించారు. గతనాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జంగారెడ్డిగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో దాసరి శ్యామ్ చంద్ర శేషు చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు, అంబికా హోటల్ సీతారాం, గుమ్మడి ప్రసాద్, కొంచాడ ప్రసాద్, బహుసా సత్యనారాయణరెడ్డి, బండారి వెంకటరావు, మల్లిపూడి నవీన్, తాళ్లూరు వెంకటేశ్వరరావు, తడికల మోహన్, గుల్లపూడి శ్రీదేవి, గుల్లపూడి రమేష్ వామిశెట్టి జగదీష్ తదితరులు ఉన్నారు.

# సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

*గుంటూరులో చాకలి ఐలమ్మ 129వ జయంతి - ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యే గళ్ళ మాధవి*



గుంటూరు (చైతన్యరథం): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. తొలుత చంద్రమౌళినగర్‌లోని బీ.ఎస్.ఎన్.ఎల్ కార్యాలయం వద్ద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గళ్ళ మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ జయంతిని తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. రైతాంగ పోరాట యోధురాలు, ఆత్మ గౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే కొనియాడారు. చాకలి ఐలమ్మ అందించిన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. అణిచివేత కు గురయిన బడుగు, బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన కు, పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారన్నారు.

**'మీతోనే మీ వెంటే' వినూత్న కార్యక్రమంలో పాల్గొన్న గళ్ళ మాధవి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎమ్మెల్యే గళ్ళ మాధవి "మీతోనే - మీ వెంటే " అనే వినూత్న కార్యక్రమంతో ప్రజలకు వెళుతున్నారు. తొలి రోజైన గురువారం 49వ డివిజన్ వేలంగిని నగర్ కొండయ్య కాలనీ లో "పశ్చిమ గుంటూరు - పరిశుభ్రత గుంటూరు" అనే నినాదంతో డివిజన్ మొత్తం డ్రైనేజీ, చెత్త తొలగింపు వంటి పారిశుధ్య కార్యక్రమానికి నగర మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాస్ తో కలిసి ఈ కార్యక్రమానికి నాంది పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ... భారత దేశం పరిశుభ్రంగా స్వచ్ఛంగా తయారు చేయాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి మోడీ స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా స్వచ్ఛతే సేవ కార్యక్రమానికి పిలుపునిచ్చారని ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. బహిరంగ మలమూత్ర విసర్జన వద్దు అని, దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, పెట్రోల్ బంకుల్లో మరుగుదొడ్లను ఉచితంగా ఉపయోగించుకునే విధంగా ఆదేశాలు ఇచ్చారని



గళ్ళా మాధవి గుర్తు చేశారు. ఈ లక్ష్యాల్ని అక్టోబర్ 2 గాంధీ జయంతి లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 49 డివిజన్ భారత్ పేట జీరో లైన్ నందు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి డివిజన్లో పర్యటిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్యనారాయణని విజయవాడలోని అతిథి గృహంలో స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ,మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు

# టీడీపీ నేత ధర్మవరం సుబ్బారావుపై పోలీసులు దౌర్జన్యం

- విచారణ పేరుతో పిలిపించి రక్తమొచ్చేలా దాడికి పాల్పడిన పోలీసులు
- న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు
- డీఎస్పీ హామీతో ఆందోళన విరమించిన టీడీపీ శ్రేణులు



నెల్లూరు (చైతన్యరథం) : ఓ కేసు విషయంలో రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాధితులకు న్యాయం చేయాలని కోరిన టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావుపై పోలీసులే దాడికి పాల్పడ్డారు. ప్రస్తుతం ఈ ఘటన నెల్లూరు నగరంలో సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఓ కేసు విషయం గురించి మాట్లాడాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావును గురువారం పోలీసులే స్టేషన్‌కు పిలిపించారు. ఈ విషయంపై చర్చ జరుగుతున్న సమయంలో అక్కడున్న సీఐ వేణు, స్టేషన్ రైటర్ ప్రసాద్, పలువురు కానిస్టేబుళ్లు సుబ్బారావును నానా మాటలతో దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సుబ్బారావు చేతికి, కాళ్లకు గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. అక్కడితో ఆగని పోలీసులు గాయాలతో బాధపడుతున్న సుబ్బారావును, ఆయన వెంట ఉన్న వారిని స్టేషన్ బయటకు నెట్టేశారు. తీవ్ర రక్తస్రావం కావడంతో సుబ్బారావును చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. దాడి ఘటనను వీడియో తీస్తున్న వారిపై సైతం పోలీసులు దాడి చేసి సెల్‌ఫోన్ లాక్కుని వీడియోలు డిలీట్ చేశారు. ఓ కేసు విషయంలో స్టేషన్‌కు వెళ్లిన తనపై పోలీసులే దాడికి పాల్పడ్డారని బాధితుడు ధర్మవరం సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన నేను నాలుగు సార్లు నెల్లూరు నగర కార్పొరేటర్‌గా పనిచేశానని ఏనాడు చిన్న అవినీతి మరక తనపై లేదన్నారు. న్యాయం చేయాలని కోరినందుకు పోలీసులే నాపై దాడికి పాల్పడటం దారుణమన్నారు. ప్రభుత్వం మారినా పోలీసుల తీరు మారలేదని, గత ప్రభుత్వంలో ఉన్న పోకడలనే పోలీసులు ఇంకా కొనసాగిస్తున్నారని ధర్మవం సుబ్బారావు మండిపడ్డారు. తక్షణమే రూరల్ పోలీస్ స్టేషన్ ప్రక్షాళన చేయాలని దాడికి పాల్పడిన వారిపై న్యాయం పోరాటం చేస్తానని సుబ్బారావు వెల్లడించారు. కాగా ఈ దాడి గురించి తెలుసుకున్న టీడీపీ శ్రేణులు నిముషాల వ్యవధిలోనే రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరకుని సుబ్బారావుకు సంఘీభావం తెలుపుతూ ఆందోళన చేపట్టారు. స్టేషన్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ అక్కడకు చేరుకొని ఈ కేసు విషయంపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో టీడీపీ శ్రేణులు ఆందోళన విరమించాయి.

# పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల ఆశయం

**- స్వర్ణాంధ్ర 2047 గోడపత్రికలు ఆవిష్కరించిన గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి (చైతన్యరథం): నవ్యాంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల కల అని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వ్యాఖ్యానించారు. గురువారం దర్శి టౌన్, క్రిస్టియన్‌పాలెంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు సంబం ధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. జగన్ రెడ్డి అరాచకాల నుంచి బయటపడ్డామనే సంతో షంలో ఉన్న సామాన్యులను కష్టం ఎరగని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు నడిపించడమే తమ కూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు. దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మీకు మాటిస్తున్నాను అని లక్ష్మీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో దర్శిలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, పార్కుల అభివృద్ధి, విద్యుదీకరణ వంటి సదుపాయాలను కల్పించే ఒక కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. 'కుల, మతాలకతీతంగా రాజకీయ వైషమ్యాలు లేకుండా అభివృద్ధి వైపు అందరం కలిసి నడుద్దాం... కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిద్దాం దర్శిని అభివృద్ధి దర్శిగా మార్చుకుందాం.' అని పిలుపునిచ్చారు. ఇకపై రాష్ట్రంలో ఎవరికీ... ఎక్కడా ఇబ్బందులు లేవని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. చట్టప్రకారం చేయదగిన పనుల్ని అధికారులు చేసే పరిస్థితి కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా 100రోజుల్లోనే ఎన్నో అద్భుతాలు చేశామని, సూపర్‌సిక్స్ హామీల్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని తెలిపారు. జగన్‌రెడ్డి రూ.వెయ్యి పింఛన్ పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, అదే చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ.4 వేలకు పెన్షన్ పెంచారని అన్నారు. జగన్ ప్రభుత్వానికి, కూటమి పాలనకు మధ్య వ్యత్యాసం ఇదేనన్నారు. సీఎంగా చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందని, వికసిత్ భారత్ - 2047కు ప్రణాళిక సిద్ధం చేస్తున్న నేపథ్యంలో స్వర్ణాంధ్ర దార్శనిక పత్రం విడుదలకు సీఎం చంద్రబాబు చొరవ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల డిక్లరేషన్‌లో జగన్ సంతకం పెడితేనే దర్శనానికి అనుమతివ్వాలి

- శ్రీవారిపై విశ్వాసం ఉంటే భార్య భారతితో కలిసి కాలినడకన రావాలి
- లేని పక్షంలో అలిపిరి దగ్గరే అడ్డుకుంటాం
- హెచ్చరించిన సనాతన ధర్మ పరిరక్షణ జేఏసీ



గుంటూరు (చైతన్యరథం) : తిరుమల (విశ్వాస) డిక్లరేషన్ రిజిస్టర్లో జగన్ సంతకం పెడతానని ప్రకటిస్తేనే దర్శనానికి అనుమతినివ్వాలని, లేదంటే ఆయనను అలిపిరి దగ్గరే అడ్డుకుంటామని సనాతన ధర్మపరిరక్షణ జేఏసీ నేతలు హెచ్చరించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిపై ఏమాత్రం విశ్వాసం ఉన్నా భార్య భారతితో కలిసి జగన్ కాలినడకన తిరుమల క్షేత్రాన్ని చేరుకోవాలని, అలాగే శ్రీవారి పట్ల భక్తి విశ్వాసాలు ఉన్నా తలనీలాలు సమర్పించి, నుదుట తిరునామం ధరించి ఆనంద నిలయంలోని స్వామివారిని దర్శించుకోవాలన్నారు. అలాకాకుండా... రెచ్చగొట్టేందుకు మాత్రమే తిరుమల యాత్ర చేపడితే మాత్రం అలిపిరి వద్దే అడ్డుకుని తీరతామని సనాతన ధర్మ పరిరక్షణ జేఏసీ సభ్యులు స్పష్టం చేశారు. గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో జేఏసీ సభ్యులైన సిరిపురపు శ్రీధర్ శర్మ, దాసరి రాము, వనమా నరేంద్ర, కోనేరు శ్రీవిద్య, జంధ్యాల రామలింగేశ్వరశాస్త్రి, బావిలాల కుమార్‌లు మాట్లాడుతూ... హిందూ ధర్మంపై దాడి చేసేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల జగన్ పరిపాలనలో తిరుమల క్షేత్రాన్ని ఏస్థాయిలో భ్రష్టుపట్టించారో అందరికి తెలుసునని, చేసిన పాపాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్ మరో కొత్త డ్రామాకు తెరతీశారని, పాప ప్రక్షాళన పేరుతో పూజలు చేయడం వింతగా ఉందన్నారు. ఐదేళ్ల పాటు తిరుమల కొండపై ఘోరమైన పాపాలు చేసి స్వామి వారి సొమ్మును దోచుకున్నారని మండిపడ్డారు. శ్రీవారి ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల నుంచి సేకరించిన కొవ్వులను కలపడం దుర్మార్గమని, ఈ విషయంలో వైసీపీ నాయకులు ఇంకా ఎదురుదాడి చేయడం దుర్మార్గమన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన అనేక మంది కాలగర్భంలో కలిసిపోయారని, శ్రీవారితో ఆటలాడటం మంచిది కాదన్నారు. తన స్వార్థం కోసం వెంకటేశ్వర స్వామి భక్తులను రెచ్చగొట్టి నీచ రాజకీయం చేసేందుకే తిరుమల పర్యటనకు వస్తున్నారని, మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు భయంకరమైన కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ విషపూరిత కుట్రను అడ్డుకునేందుకు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి భక్త బృందాలు, హిందు ధార్మిక సంఘాలు, స్వామీజీలు, పీఠాధిపతులు కలసి "జగన్ కిరికిరి" - "చలో అలిపిరి" పేరుతో కచ్చితంగా అడ్డుకొని తీరాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుమల క్షేత్రంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ నేతలునేతలు డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# ప్రైమ్ వీడియోలో 'స్త్రీ 2'



బాలీవుడ్ సినిమా దగ్గర వచ్చిన భారీ హిట్ చిత్రాల్లో ఒక లేడీ ఓరియెంటెడ్ సినిమా రికార్డ్ వసూళ్లతో ఆల్ టైం ఇండస్ట్రీ హిట్‌గా అది కూడా భారీ మార్జిన్‌తో షారుఖ్ ఖాన్ లాంటి హీరో సినిమాని కొడుతుంది అని చాలా మంది ఊహించి ఉండకపోవచ్చు. మరి అలా చేసిన సెన్సేషనల్ హిట్ చిత్రమే "స్త్రీ 2". బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధ కపూర్ మెయిన్ లీడ్‌లో రాజ్ కుమార్ రావు, పంకజ్ త్రిపాఠి తదితరులు నటించిన ఈ చిత్రాన్ని అమర్ కౌశిక్ దర్శకత్వం వహించారు. అయితే ఈ చిత్రం ఇప్పటికీ థియేటర్స్‌లో భారీ వసూళ్లు అందుకోగా ఫైనల్‌గా ఓటీటీలో స్ట్రీమింగ్ వచ్చేసింది.

నేటి నుంచి ఈ చిత్రం ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ అమేజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమ్ అవుతుంది. కానీ ఇందులో ఈ సినిమా ఫ్రీగా కాకుండా రెంటల్‌గా స్ట్రీమింగ్‌కి వచ్చింది. ప్రస్తుతానికి 349 రూపాయలు ప్రైమ్ వీడియోలో ఈ సినిమా చూసేందుకు చెల్లించి వీక్షించవచ్చు. లేదా ఇంకొన్ని రోజులు ఆగితే ఇదే ప్రైమ్ వీడియోలో ఫ్రీ వెర్షన్‌ని సబ్ స్క్రైబర్స్ కోసం అందుబాటులోకి తీసుకురానున్నారని తెలుస్తుంది.

# 'మా నాన్న సూపర్ హీరో' నుండి సెకండ్ సింగిల్ అప్డేట్



నవ దళపతి సుధీర్ బాబు ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో' ఇప్పటికే షూటింగ్ ముగిం చుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ అయ్యేలా చేశాయి.

ఇక రీసెంట్‌గా ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ సాంగ్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. సెకండ్ సింగిల్ సాంగ్‌గా 'వేడుకలో' అంటూ సాగే వెడ్డింగ్ సాంగ్‌ను రిలీజ్ చేస్తున్నట్లు తాజాగా అనౌన్స్ చేశారు.

ఈ పాటను సెప్టెంబర్ 28న రిలీజ్ చేస్తున్నట్లు తాజాగా ఓ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఇక ఈ సినిమాలో సుధీర్ బాబు సరికొత్త లుక్‌తో కనిపిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో షాయాజి షిండే, సాయి చంద్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అభిలాష్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 11న రిలీజ్ చేస్తున్నారు.

# పవన్‌పై దర్శకుడు కృష్ణ వంశీ ప్రశంసల వర్షం.!





ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మళ్లీ తన సినిమాలు అలాగే రాజకీయ పనుల్లో కూడా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇలా తన భారీ చిత్రం "హరిహర వీరమల్లు" ని మళ్లీ రీస్టార్ట్ చేయగా ఇంకోపక్క సనాతన ధర్మం విషయంలో కూడా ఎప్పటికప్పుడు యాక్టివ్ గా కనిపిస్తున్నారు. అయితే విషయంలో పవన్‌పై చాలా కామెంట్స్ కూడా వినిపిస్తు వస్తున్నాయి.

అయితే తనపై మన టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు కృష్ణ వంశీ పవన్ పై ప్రశంసలు కురిపించారు. నాకు కళ్యాణ్ గారు అంటే ఎంతో గౌరవం అని ఫైనల్ గా కలుషితం అయ్యిన అవినీతి రాజకీయాల్లోకి విలువల్ని తీసుకొచ్చే పవన్ లాంటి రాజకీయ నాయకులు ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని కృష్ణవంశీ తెలిపారు. దీనితో పవన్ పై కృష్ణ వంశీ పోస్ట్ లు వైరల్ గా మారాయి.

# రోహిత్ శర్మ అత్యుత్తమ ప్లేయర్: యువరాజ్ సింగ్




టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ఆసక్తికర విషయాలు పేర్కొన్నాడు. టీ20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్లేయర్ ఎవరనే దాని గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. అలాగే ప్రస్తుత టెస్టుల్లో ఉత్తమ ఆటగాడు, ఓవరాల్‌గా బెస్ట్ ప్లేయర్ గురించి యువీ తన ఎనాలసిస్ చెప్పాడు. ఓ పోడ్‌కాస్ట్‌లో పాల్గొన్న యువరాజ్ క్రికెట్‌తో పాటు తన వ్యక్తిగత విషయాలు కూడా పంచుకున్నాడు.

తాను ఓ హీరోయిన్‌తో డేటింగ్ చేశానని యువరాజ్ సింగ్ తెలిపాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నప్పుడు ఆ నటితో జరిగిన సంఘటన గురించి సిక్సర్ల వీరుడు వివరించాడు. తన సూట్‌కేసు ప్యాక్ చేయడంతో ఆ హీరోయిన్ పింక్ స్లిప్పర్స్‌తో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లాల్సి వచ్చిందని చెప్పాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2007/08 కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన దాని గురించి మాట్లాడాడు.

తాను ఓ హీరోయిన్‌తో డేటింగ్ చేశానని యువరాజ్ సింగ్ తెలిపాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నప్పుడు ఆ నటితో జరిగిన సంఘటన గురించి సిక్సర్ల వీరుడు వివరించాడు. తన సూట్‌కేసు ప్యాక్



చేయడంతో ఆ హీరోయిన్ పింక్ స్లిప్పర్స్‌తో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లాల్సి వచ్చిందని చెప్పాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2007/08 కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన దాని గురించి మాట్లాడాడు.




# రిటైర్మెంట్ ప్రకటించిన షకిబ్ అల్ హసన్

బంగ్లాదేశ్ స్టార్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలుకుతున్నట్లు గురువారం వెల్లడించాడు. భారత్‌తో కాన్పూర్ వేదికగా రేపటి నుంచి రెండో టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షకిబ్ ఈ ప్రకటన చేశాడు. టీ20లతో పాటు వన్డే, టెస్టు ఫార్మాట్ రిటైర్మెంట్ గురించి షకిబ్ కీలక విషయాలు పేర్కొన్నాడు.

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీతో 50 ఓవర్ల ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. ఇక బంగ్లాదేశ్‌లో మీర్‌పూర్ వేదికగా తన ఫైనల్ టెస్టు ఆడాలని భావిస్తున్నట్లు చెప్పాడు. అయితే భద్రతా సమస్యలు తలెత్తితే రేపటి టెస్టు మ్యాచే తన చివరిది కావొచ్చని షకిబ్ పేర్కొన్నాడు. అక్టోబర్ 21 నుంచి స్వదేశంలో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌ను బంగ్లాదేశ్ ఆడనుంది.

అయితే బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. షేక్ హసీనా ప్రభుత్వం రద్దు అవ్వడంతో తన ఎంపీ పదవినీ షకిబ్ కోల్పోయాడు. మరోవైపు షకిబ్‌పై హత్యానేరం కింద కేసు కూడా నమోదైంది. బంగ్లాదేశ్‌లో జరిగిన ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన రుబెల్ అనే యువకుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసులో 28వ నిందితుడిగా షకిబ్ ఉన్నాడు.

కాగా, 2007 టీ20 ప్రపంచకప్ నుంచి ఇటీవల జరిగిన 2024 టీ20 వరల్డ్ కప్ వరకు షకిబ్ బంగ్లాదేశ్ తరపున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు సాధించిన ప్లేయర్‌గా 50 వికెట్లతో రికార్డు నెలకొల్పాడు. "రిటైర్మెంట్ గురించి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు చెప్పాను. చివరి టెస్టు మీర్‌పూర్ వేదికగా ఆడాలని ఉందని తెలిపాను. బోర్డు దీనికి అంగీకరించింది. టెస్టు నిర్వహించడానికి వాళ్లు ప్రయత్ని స్తున్నారు. అయితే అది సాధ్యంకాకపోతే కాన్పూర్ వేదికగా భారత్‌తో జరిగే టెస్టే ఆఖరిది" అని షకిబ్ పేర్కొన్నాడు.

# 'సత్యం సుందరం'కి సెన్సార్ U సర్టిఫికెట్

తమిళ హీరో కార్తీ నటించిన తాజా చిత్రం 'సత్యం సుందరం' సెప్టెంబర్ 28న తెలుగు రిలీజ్‌కి రెడీ అయ్యింది. ఈ సినిమాను బ్లాక్ బస్టర్ మూవీ '96' ఫేం దర్శకుడు సి.ప్రేమ్ కుమార్ డైరెక్ట్ చేస్తుండటంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఇక రీసెంట్‌గా జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ సినిమాను 'దేవర' రిలీజ్ తరువాత రోజున రిలీజ్ చేస్తున్నామని.. దేవర మాస్ ఫీవర్ వీక్షించి 'సత్యం సుందరం' క్లాస్‌ను కూడా వీక్షించాలని చిత్ర యూనిట్ ప్రేక్షకులను రిక్వెస్ట్ చేసింది.

అయితే, తాజాగా ఈ సినిమా సెన్సార్ పనులు ముగించుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లీన్ U సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ చిత్రం గుడ్ ఫీల్ కథగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ టీజర్, ట్రైలర్లు కథకు సంబంధించిన కంటెంట్ కూడా సినిమాపై పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేశాయి.

ఇక ఈ సినిమాలో వెర్సటైల్ యాక్టర్ అరవింద్ స్వామి కూడా నటిస్తుండటంతో ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిని చూపుతున్నారు. ఈ సినిమాకు గోవింద్ వసంత సంగీతం అందిస్తుండగా, సూర్య-జ్యోతిక ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ఇంత దూరం వస్తాననుకోలేదు: మనుబాకర్

2024 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మను బాకర్ భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పి అదరగొట్టింది. ఒకే ఎడిషన్‌లో డబుల్ మెడల్స్ విజేతగా నిలిచిన భారతీయ తొలి అథ్లెట్‌గా అరుదైన రికార్డు నెలకొల్పింది. చిన్న వయసులోనే షూటింగ్ విభాగంలోకి ప్రవేశించిన మను.. తన కెరీర్లో సాధించిన పతకాలతో దిగిన ఫొటోను 'ఎక్స్'లో షేర్ చేశారు.

"14 ఏళ్ల వయసులో షూటింగ్‌లో నా ప్రయాణాన్ని మొదలు పెట్టా. ఇంతదూరం వస్తానని ఏనాడూ ఊహించలేదు. మీరు ఏదైనా ప్రారంభిస్తే.. మీ కలలు ఎంత కఠినమైనవైనా వెనకడుగు వేయకుండా వాటిని సాధించేందుకు అవిశ్రాంతంగా కృషిచేయండి. ఏకాగ్రతతో ముందుకు సాగండి. మీ అభిరుచే మీ ప్రయాణానికి ఇంధనంలా ఉపయోగపడుతుంది. ఆ దిశగా వేసే ప్రతి చిన్న అడుగు మిమ్మల్ని ఉన్నత స్థానాలకు చేరువ చేస్తుంది. అలా చేస్తే.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువ చేయగలరు. ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాలన్న నా కల కొనసాగుతోంది" అని మను రాసుకొచ్చారు.

పారిస్ ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన మను బాకర్‌ను పలు సంస్థలు సన్మానిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఆయా కార్యక్రమాలకు హాజరై తాను సాధించిన పతకాలను



ప్రదర్శిస్తుండటంపై కొందరు మీమ్స్ ట్రోల్స్ చేస్తున్నారు. ఆమె ఈ పతకాలతో షో ఆఫ్ చేస్తోందంటూ కామెంట్లు పెట్టడంపై ఇటీవల ఘాటుగా స్పందించింది. 'నేను సాధించిన పతకాలను ఎందుకు చూపించొద్దు? ఎవరైనా తాము సాధించిన పతకాలను చూపించాలనే అనుకుంటారు కదా.. నేనూ కచ్చితంగా నా మెడల్స్‌ను చూపిస్తా" అంటూ ట్రోల్స్‌ను ఇటీవల తిప్పికొట్టింది. ఈ నేపథ్యంలో తాజాగా తాను పతకాలతో ఉన్న ఫొటోను షేర్ చేయడం గమనార్హం.

# ప్రధాని సమక్షంలో చెస్ ఆడిన ప్రజ్ఞానంద్, అర్జున్



నాలుగు రోజుల క్రితం బుడాపెస్ట్ (హంగేరి) వేదికగా ముగిసిన ప్రతిష్టాత్మక 45వ చెస్ ఒలింపియాడ్ ఓపెన్, మహిళల విభాగాల్లో భారత యువ చెస్ క్రీడాకారులు చారిత్రాత్మక విజయాలు అందుకున్న సంగతి తెలిసిందే. స్వర్ణాలు గెలిచిన భారత బృందం టోర్నమెంట్ అనంతరం స్వదేశానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిశారు.

వైశాలి, హారిక, తానియా, విదిత్, సచ్‌దేవ్, ప్రజ్ఞానంద, అర్జున్ ఇరిగేశి సహా స్వర్ణం గెలిచిన క్రీడాకారులతో మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గేమ్‌లో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారందరినీ పేరుపేరునా ప్రత్యేకంగా అభినందించారు. ఇక ప్రధాని సమక్షంలో ప్రజ్ఞానంద్, అర్జున్ ఓ గేమ్ కూడా ఆడారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రధానికి చెస్ బోర్డును గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్‌గా మారింది.

మరోవైపు స్వర్ణాలు గెలిచిన భారత బృందానికి ఆలిండియా చెస్ సమాఖ్య (ఏఐసీఎఫ్) రూ.3.2 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. 97 ఏండ్ల చెస్ ఒలింపియాడ్ చరిత్రలో చారిత్రక విజయం సాధించిన భారత చదరంగ వీరులకు సన్మానం సందర్భంగా ఏఐసీఎఫ్ అధ్యక్షుడు నితిన్ నారంగ్ నగదు బహుమతి ప్రకటన చేశారు.

ఆటగాళ్లకు రూ. 25 లక్షలు, పురుషుల, మహిళల జట్టు కోచ్‌లు అయిన అభిజిత్ కుంటె, శ్రీనాథ్ నారాయణన్‌కు తలా రూ.15 లక్షలు పంచనుండగా భారత బృందానికి చీఫ్‌గా వ్యవహరించిన దివ్యేందు బరువకు రూ.10 లక్షలు, అసిస్టెంట్ కోచ్‌లలో ఒక్కొక్కరికి రూ. 7.5 లక్షలు అందనున్నాయి. ఈ సందర్భంగా నితిన్ నారంగ్ మాట్లాడుతూ.. 'చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణాలు నెగ్గాలన్న మన కోరిక నెరవేరింది. కానీ ఈ విజయయాత్ర మాత్రం కొనసాగుతుంది' అని అన్నారు.

# బద్లాపుర్ ఎన్ కౌంటర్‌పై స్పందించిన ఫడ్నవీస్



మహారాష్ట్రలోని థాణె జిల్లా బద్లాపుర్‌లో ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నా రులపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు సోమవారం పోలీసుల ఎదురు కాల్పుల్లో మృతి చెందిన సంగతి తెలిసిందే. దీనిపై రాజకీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ఇండియాటుడే కాంక్లేవ్ మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. తమపై కాల్పులు జరుగుతుంటే పోలీసులు చప్పట్లు కొడతారా..?అని ప్రశ్నించారు.

"మేం ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకం. చట్టాలను కచ్చితంగా అనుసరించాలి. వాటి ప్రకారం నేరస్థులకు శిక్షపడాలి. ఆ ప్రక్రియ అంతా వేగంగా జరగాలి. తమపై కాల్పులు జరుగుతుంటే.. పోలీసులు చప్పట్లు కొట్టరు. ఆత్మరక్షణలో భాగంగా వారు నిందితుడిని కాల్చారు" అని ఫడణవీస్ అన్నారు. ఇదేవేదికపై ఈ ఎన్కౌంటర్ గురించి ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందే మాట్లాడిన సంగతి తెలిసిందే. "పోలీసులు ఆత్మరక్షణ కోసమే ప్రతిస్పం దించారు. ఈ ఘటనపై ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి. అతడిని కావాలనే పారిపోయేలా చేసినట్లు ఆరోపిస్తున్నాయి. ఒకవేళ అతడు తప్పిం చుకుని ఉంటే ఏం జరిగేది. దురదృష్టవశాత్తు ఎన్ కౌంటర్‌లో పోలీసులకు గాయాలయ్యాయి. మనమంతా వారికి మద్దతివ్వాలి" అని అన్నారు.

బద్లాపుర్ పాఠశాలలో చోటుచేసుకున్న లైంగిక వేధింపుల ఘటనకు సంబంధించి విచారణ జరుగుతోన్న సమయంలోనే.. నిందితుడు అక్షయ్ శిందే (24) పై.. అతడి మొదటి భార్య పెట్టిన కేసులో ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తలోజా జైలుకు వెళ్లి.. అక్కడి నుంచి నిందితుడిని కారులో తీసుకొని బద్లాపూర్‌కు బయలుదేరారు. ముంబ్రా బైపాస్‌కు చేరుకున్న సమయంలో కారులో ఉన్న పోలీసు అధికారి తుపాకీని లాక్కొన్న అక్షయ్.. వారిపై కాల్పులకు తెగబడ్డాడు. దీంతో అప్రమత్తమైన మరో పోలీస్ అధికారి నిందితుడిపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో అక్షయ్ తోపాటు పోలీసులు గాయపడ్డారు. తీవ్ర గాయాలపాలైన నిందితుడిని ఆసుపత్రికి తరలించగా.. అక్కడ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.

ఇది నకిలీ ఎన్‌కౌంటర్ అని ఆరోపిస్తూ అక్షయ్ తండ్రి బాంబే హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో భాగంగా న్యాయస్థానం పలు సందేహాలను లేవనెత్తింది. అతడు మూడు బుల్లెట్లు కాలుస్తున్నప్పుడు మీరు ఎక్కడ ఉన్నారు..? నిందితుడిని మోకాలి కింద కాల్చి ఉండాల్సింది కదా..? నలుగురు పోలీసు అధికారులు కలిసి ఒక్కడిని అదుపు చేయలేకపోయారా? అని ప్రశ్నించింది.

# బీహార్‌లో ఘోర విషాదం.. పుణ్యస్నానాలకు వెళ్లి 43 మంది మృతి



పండుగ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో విషాదం నెలకొన్నది. నదులు, చెరువుల్లో పుణ్య స్నానాలు ఆచరిస్తూ పిల్లలు, మహిళలు గల్లంతయ్యారు. 37 మంది పిల్లలు, ఏడుగురు మహిళలతో సహా 46 మంది నీటిలో మునిగి మరణించారు. బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. 'జీవితపుత్రిక' పండుగ సందర్భంగా తమ పిల్లల క్షేమం కోసం తల్లులు ఉపవాసం ఉంటారు. పిల్లలతో కలిసి పవిత్ర స్నానాలు చేస్తారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని 15 జిల్లాల పరిధిలోని నదులు, చెరువుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తూ సుమారు 46 మంది గల్లంతయ్యారు. ఇప్పటి వరకు 43 మంది మృతదేహాలను వెలికితీశారు. కాగా, బీహార్‌లోని తూర్పు, పశ్చిమ చంపారన్, నలంద, ఔరంగాబాద్, కైమూర్, బక్సర్, సివాన్, రోహ్తాస్, సరన్, పాట్నా, వైశాలి, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, గోపాల్ గంజ్, అర్వాల్ జిల్లాల్లో మహిళలు, పిల్లలు మునిగిపోయిన సంఘటనలు నమోదైనట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం గురువారం వెల్లడించింది. 37 మంది పిల్లలు, ఏడుగురు మహిళలతో సహా 46 మంది నీటిలో మునిగి మరణించి నట్లు తెలిపింది. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది కుటుంబ సభ్యులకు ఇప్పటికే పరిహారం అందజేసినట్లు పేర్కొన్నారు.

# హాస్టల్‌లో 21 మంది విద్యార్థులపై ఆరాచకం

వార్డెన్‌కు మరణ శిక్ష!



అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్నాళ్లక్రితం వెలుగు చూసిన అత్యాచార కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. దాదాపు 21 మంది విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో హాస్టల్ వార్డెన్‌కు మరణ శిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ ప్రధానోపా ధ్యాయుడితోపాటు మరో టీచర్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

అరుణాచల్ ప్రదేశ్‌లోని ఓ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో లైంగిక దాడుల వ్యవహారం 2022లో వెలుగు చూసింది. తన 12 ఏళ్ల కవల కుమార్తెలను హాస్టల్ వార్డెన్ లైంగికంగా వేధిస్తున్నాడని ఓ తండ్రి ఫిర్యాదు చేశారు. మరికొందరు బాధితులు కూడా ఇటువంటి ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. దాంతో వార్డెన్ అరాచకాలు బయటపడ్డాయి. 2014-22 మధ్యకాలంలో 21 మంది మైనర్లపై అతడు లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైంది. బాధితుల్లో ఆరుగురు బాలురు (ఆరేళ్ల నుంచి 14ఏళ్ల వయసున్న) కూడా ఉన్నట్లు తేలింది.

ఈ కేసుకు సంబంధించి గతేడాది జులైలో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కీలక విషయాలు వెల్లడయ్యాయి. లైంగిక దాడికి పాల్పడేముందు బాధితులకు వార్డెన్ మత్తుమందు ఇచ్చేవాడు. ఈ విషయాలు బయటకు చెప్పకూడదని బెదిరింపులకు పాల్పడేవాడు. ఈ క్రమంలో ఆరుగురు బాధితులు ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారని తేలింది. వార్డెన్ ఆగడాల గురించి ఓ మహిళా టీచరు బాధిత చిన్నారులు చెప్పినప్పటికీ.. పై అధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లలేదని దర్యాప్తులో వెల్లడైంది. విచారణ జరిపిన పోక్సో న్యాయస్థానం వార్డెన్‌కు మరణశిక్ష విధించగా.. మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో మహిళా టీచర్‌కు 20 ఏళ్ల చొప్పున జైలు శిక్ష విధించింది.

# విలేకర్లపై సీఎం సిద్ధరామయ్య అసహనం



కర్ణాటక రాజకీయాల్లో కలకలం సృష్టిస్తోన్న ముడా (మైసూరు నగరాభివృద్ధి సంస్థ) స్కామ్‌తో సీఎం సిద్ధరామయ్య చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ కుంభ కోణం సమగ్ర దర్యాప్తులో భాగంగా సిద్ధూను విచా రించేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వడం చట్టబద్ధమే నని ఇటీవలే హైకోర్టు తీర్పునిచ్చింది. ఆ తర్వాత కర్ణాటక లోకాయుక్త అధికారి ఆధ్వర్యంలో దర్యాప్తునకు ప్రత్యేక న్యాయస్థానం అనుమ తించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన రాజీనామా చేయాలని భాజపా, జేడీఎస్ డిమాండ్ చేస్తూ.. నిరసనలు తెలుపుతున్నాయి. దీనిపై స్పందించాలని సీఎంను మీడియా ప్రతినిధు లు ప్రశ్నించారు. దాంతో సహనం కోల్పోయిన ఆయన, మైక్ను పక్కకు తోసేశారు. "అవసరమైతే నేనే పిలిచి మాట్లాడుతాగా" అంటూ కాస్త సీరియస్గా మాట్లాడారు.

'ముడా' స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు దాఖలాలతో సామాజిక కార్యకర్త టీ. జె. అబ్రహం గవర్నర్కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కృష్ణ, ప్రదీప్ కుమార్ ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదుల మేరకు ఆగస్టు 16న సీఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఈ ఆదేశాలను రద్దు చేయాలని మంత్రివర్గం తీర్మానించగా.. దానిని గవర్నర్ తోసిపుచ్చారు. దాంతో సీఎం హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.

ఇదిలాఉంటే.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేసి, విచారణను ఎదుర్కొనడం తప్పనిసరని భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర జోస్యం చెప్పారు. ఆయన ఎంత మొండిగా వ్యవహరించినా, పీఠాన్ని వీడవలసిందేనని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. మరోవైపు తాను విచారణకు భయపడటం లేదని సీఎం అన్నారు.

# పుణెలో భారీ వర్షాలు

## మోదీ పర్యటన రద్దు

మహారాష్ట్రను భారీ వర్షాలు ముంచెత్తాయి. దీంతో ముంబయి సహా పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. శుక్రవారం వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ పుణె పర్యటన రద్దయ్యింది.

షెడ్యూల్ ప్రకారం గురువారం సాయంత్రం మోదీ పుణె చేరుకోవాల్సి ఉంది. రూ.20వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాల్సిఉంది. వర్షాల రాకను పక్కాగా చెప్పే రెండు సూపర్ కంప్యూటర్లను కూడా ప్రారంభించాల్సింది. మరికొద్ది నెలల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జరగనున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, వర్షాల కారణంగా పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు వెల్లడించారు. ముంబయి సహా థాణె, రాయ్గఢ్, పుణె తదితర ప్రాంతాల్లో బుధవారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే పుణెలోని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. ముంబయిలోనూ నేడు విద్యాసంస్థలు తెరుచుకోలేదు.

# కాంగ్రెస్ అర్బన్ నక్సల్స్‌కు ప్రతినిధిగా మారింది: నడ్డా



కాంగ్రెస్ పార్టీపై బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్ర విమర్శలు గుప్పించారు. అర్బన్ నక్సలు కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా మారిందని విమర్శిం చారు. దేశంలో విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఒడిశాలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టి కల్ 370 పునరుద్ధరణ కోసం వాదించే వారితో కాంగ్రెస్ జత కట్టింద ని, జాతీయవాదాన్ని మరచిపోయిందని మండిపడ్డారు. స్వాత త్ర్యానం తరం కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని మహాత్మా గాంధీ సూచించారని, కానీ ఆ సిఫార్సును జవహర్ లాల్ నెహ్రూ పట్టించుకోలేదని తెలిపారు. వామపక్ష పార్టీలకు దిశానిర్దేశం లేదని కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో తరచూ అంతర్గత పోరుకు పాల్పడుతున్నారన్నారు. ఢిల్లీలో కేవలం ఫొటో అవకాశాల కోసం మాత్రమే ఏకమయ్యారని ఎద్దేవా చేశారు. ట్రిపుల్ తలాక్ విధానాన్ని రద్దు చేయకుండా, ముస్లిం మహిళల ప్రాథమిక హక్కులను కాంగ్రెస్ పార్టీ హరించిందన్నారు. మహిళా సాధికారతకు ప్రధాని మోదీ చేసిన కృషిని ప్రశంసించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై కాంగ్రెస్ నేతలు రాహుల్, ప్రియాంక గాంధీలు చేసిన విమర్శలపై నడ్డా స్పందిస్తూ.. భారత్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, బొమ్మలు, మొబైల్లను ఎగుమతి చేయడంలో అగ్రస్థానంలో ఉందన్నారు. గాంధీలకు ఆర్థిక సమస్యలపై అవగాహన లేదని ఫైర్ అయ్యారు.

# అమెరికాలో ఫ్లోరిడాను తాకనున్న హరికేన్

**- జార్జియా, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి**

అతి తీవ్రమైన హెలెనా హరికేన్ గల్ఫ్ ఆఫ్ మెక్సికో తీరం నుంచి అమెరికాలోని ఫ్లోరిడా వైపు వేగంగా వస్తోంది. ఇది గురువారం మధ్యాహ్ననికి ఈశాన్య ప్రాంతంలో తీరాన్ని తాకొచ్చుని అంచనా వేస్తున్నారు. దీనిని కేటగిరీ-3 లేదా అంతకంటే అధిక హరికేన్‌గా నిపుణులు చెబుతున్నారు. ఫ్లోరిడా, జార్జియా, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. సముద్రపు అలలు 20 అడుగుల ఎత్తున ఎగసిపడవచ్చని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా అపలాచీ బే ప్రాంతంలో పరిస్థితి ప్రమాదకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కేటగిరీ-3లో ఉండే హరికేన్ గాలులు గంటకు 177 కిలోమీటర్ల వేగంతో వీస్తాయి. ఇక ఈ హరికేన్ కేంద్ర భాగంలో గంటకు 345 మైళ్ల వేగంతో గాలులు వీస్తాయని నేషనల్ హరికేన్ సెంటర్ వెల్లడించింది.

ఇప్పటికే ఈ హరికేన్ మెక్సికోలో బీభత్సం సృష్టించింది. బుధవారం దీని దెబ్బకు రిసార్ట్ నగరంగా పేరున్న కాంకున్ అతలాకుతలమైంది. యూకాటన్ ద్వీపకల్పంలో భారీ వర్షాలు కురిశాయి.

అమెరికాలో నేషనల్ హరికేన్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ జామ్రి హోమ్ మాట్లాడుతూ హెలెనా రానురాను తీవ్రంగా మారుతోందని పేర్కొన్నారు. తల్లహాసె ప్రాంతం దీని మార్గంలో ఉందని వెల్లడించారు. వాలడొస్టా, జార్జియా, అల్బానీ, దక్షిణ జార్జియాలోని వార్నర్ రాబిన్స్ వరకు దీని పెనుగాలుల ప్రభావం ఉంటుందని వెల్లడించారు.

అమెరికాలో హరికేన్ సీజన్ జూన్ 1న మొదలై.. నవంబర్ 30తో ముగుస్తుంది. సెప్టెంబర్లో అత్యధిక స్థాయిలో ఉంటుంది. నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్పియర్ ఈ ఏడాది 13 హరికేన్లు, 17-25 తుఫాన్లు వస్తాయని అంచనా వేసింది. హెలెనా ఈసారి ఫ్లోరిడా తీరాన్ని తాకితే.. 1851 తర్వాత ఒక్క సీజన్‌లో నాలుగు, అంతకంటే ఎక్కువ హరికేన్లు వచ్చినట్లవుతుంది.

# భద్రతా మండలిలో భారత్ ఉండాల్సిందే: ఫ్రాన్స్

ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మరింత మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో ఫ్రాన్స్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. మారుతున్న కాలానికనుగుణంగా భద్రతా మండలి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. భారత్ వంటి దేశాలకు కచ్చితంగా స్థానం కల్పించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాలను పరిష్కరించడం ఐరాసకు తీవ్ర సవాలుగా మారిందని వార్తలు వినిపిస్తున్న వేళ ఫ్రాన్స్ ఈ విధంగా వ్యాఖ్యానించింది.

"భద్రతా మండలి విస్తరణకు ఫ్రాన్స్ అనుకూలం. భారత్, జర్మనీ, జపాన్, బ్రెజిల్ కూ శాశ్వత సభ్యత్వం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ (%జాఎమ్మిఅబవశ్రీ మీుఎతీశీఅ%) పేర్కొన్నారు. ఐరాస సర్వసభ్య సమావేశాల్లో ప్రసంగించిన ఆయన.. యూఎన్ఎస్సీ సమర్థతను పునరుద్ధరించడానికి కేవలం ఈ మార్పులు సరిపోవన్నారు.

యూఎన్ఎస్సీ అవలంబిస్తున్న విధానాల్లో మార్పులు రావాల్సి ఉందని ఫ్రాన్ అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. సామూహిక నేరాల కేసుల్లో వీటో అధికారాలకు పరిమితులు, శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన వ్యూహాలపై దృష్టి పెట్టడం వంటి మార్పులు రావాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు సమయం ఆసన్నమైందని మెక్రాన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్న విషయం తెలిసిందే.

# హసీనాను దించేయడం పథకం ప్రకారం జరిగిన కుట్రే: యూనస్



రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌ను నిప్పుల కుంపటిగా మార్చడంతో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆమెను దించేయడం ప్లాన్ ప్రకారం జరిగిన కుట్రే అని ఆ దేశ తాత్కాలిక సారథి, నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా ఆయన ఈ విధంగా స్పందించారు. క్లింటన్ గ్లోబల్ ఇనిషియేటివ్ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆ సమయంలో అక్కడ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఉన్నారు.

యూనస్ మాట్లాడుతూ.. విద్యార్థి నాయకులు బంగ్లాదేశ్‌కు కొత్త రూపు తీసుకువచ్చారని కొనియాడారు. హసీనాను పదవి నుంచి దింపే కుట్రవెనక ఎవరున్నారో బయటకు రాలేదు కానీ.. మహఫుజ్ అబ్దుల్లా పాత్ర ఉందొ చ్చంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇదంతా యాదృచ్ఛికంగా జరిగింది కాదని, ఒక ప్రణాళిక ప్రకారం జరిగిందని అన్నారు. ఇదిలా ఉంటే.. హసీనాను దించే కుట్రలో విదేశీ హస్తం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులో అమెరికా పేరు కూడా వినిపించింది. పదవి నుంచి దిగిపోవడానికి ముందు మేలో హసీనా చేసిన ప్రకటన కూడా అందుకు కారణమైంది.

బంగ్లాదేశ్‌కు చెందిన సెయింట్ మార్టిన్ దీవిలో వైమానిక స్థావరం ఏర్పాటుచేసుకోవడానికి ఒక దేశానికి అనుమతిస్తే.. తన ఎన్నిక సాఫీగా జరిగేటట్లు చేస్తానని ఆఫరిచ్చిందన్నది దాని సారాంశం. ఆ ప్రకటన ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. మరోపక్క, అలాగే ఈ ఏడాది జనవరిలో జరిగిన బంగ్లా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా సాగలేదని గతంలో అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుత తాత్కాలిక సారథి యూనస్‌కు మొదటి నుంచి అగ్రదేశంతో సత్సంబంధాలు ఉన్నాయి.

# అమెరికాలో మరో ఆలయంపై దాడి..

**- హిందూస్ గో బ్యాక్ అంటూ రాతలు**



అగ్రరాజ్యం అమెరికాలో హిందూ ఆలయాలపై దాడి ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మరో ఆలయం గోడలపై కొందరు వ్యక్తులు విద్వేషపూరిత రాతలు రాశారు. కాలిఫోర్నియాలోని శాక్రమెంటోలోని బాప్స్ శ్రీ స్వామి నారాయణ మందిరంపై ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఆలయ గోడలపై హిందూ వ్యతిరేక వ్యాఖ్యలు రాసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

బుధవారం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. 'హిందూస్ గో బ్యాక్' సందేశాలతో ఆలయాన్ని అపవిత్రం చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా అక్కడికి వెళ్లే నీటి పైపుల్ని సైతం ధ్వంసం చేసినట్లు తెలిపారు. శాంతి కోసం ప్రార్థనలతో ఇలాంటి విద్వేషాన్ని ఎదుర్కొంటామని చెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు శాక్రమెంటో పోలీసులు వెల్లడించారు. మరోవైపు ఘటన నేపథ్యంలో స్థానిక హిందూలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయం వద్దకు చేరుకొని, ప్రార్థనల్లో పాల్గొన్నారు. శాంతి, ఐక్యత కోసం ప్రార్థించారు.

కాగా, పది రోజుల వ్యవధిలోనే ఈ తరహా ఘటన చోటు చేసుకోవడం ఇది రెండోసారి. దీనికి ముందు న్యూయార్క్‌లోని బాప్స్ మందిరం వద్ద దుండగులు ఇదేవిధంగా ప్రవర్తించారు. అమెరికాలోని మెల్విల్లేలో ఉన్న బీఏపీఎస్ స్వామి నారాయణ్ దేవాలయంపై దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది ఆమోదనీయం కాదని, అత్యంత హేయమైన చర్య అని న్యూయార్క్‌లోని ఇండియన్ కాన్సులేట్ స్పష్టం చేసింది.

# చైనాలో డ్రోన్ల ప్రాజెక్ట్‌ను చేపట్టిన రష్యా



యుద్ధంలో మునిగితేలుతున్న రష్యా తన ఆయుధ తయారీని చైనాకు మళ్లిస్తున్నట్లు ఉన్న అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా ఓ అత్యాధునిక డ్రోన్ తయారీ ప్రాజెక్టును ఉక్రె యిన్‌లో ఏర్పాటుచేసినట్లు ఐరోపా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈవిషయాన్ని ఆంగ్ల వార్తా సంస్థ రాయిటార్స్ వెల్లడించింది.

రష్యా ప్రభుత్వ రంగానికి చెందిన అల్మాజ్ యాంటే అనుబంధ సంస్థ ఐఈఎంజెడ్ కూపోల్ సంస్థ ఇటీవల సరికొత్త మోడల్ గర్పియా-3 డ్రోన్‌ను చైనాలో పరీక్షించింది. దీనికి స్థానిక నిపుణులు కూడా సహకరించారు. అనంతరం చైనాలోని ఓ ఫ్యాక్టరీలో ఈ సరికొత్త డ్రోన్లను ఉత్పత్తి చేస్తామని కూపోల్ సంస్థ రష్యా రక్షణశాఖకు వెల్లడించింది. ఈ సరికొత్త ఆయుధాన్ని తాజాగా ఉక్రెయిన్‌పై ఆపరేషన్‌లో వినియోగించనున్నారు.

చైనా విదేశాంగ శాఖ మాత్రం తమకు ఇటువంటి ప్రాజెక్టు గురించి ఏమీ తెలియదని వెల్లడించింది.డ్రోన్లు, మానవరహిత విమానాల విక్రయంలో బీజింగ్‌కు కఠినమైన ఎగుమతి విధానాలను అనుసరిస్తుందని వెల్లడించింది. శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ దీని పై స్పందిస్తూ డ్రోన్‌ల ప్రోగ్రామ్‌పై వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా సంస్థలకు చైనా సహకరిస్తోందని ఆరోపించింది.

జీ3 డ్రోన్లు 2,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలవు. ఇవి 50కిలోల వార్ హెడ్‌తో ప్రత్యర్థిపై దాడి చేయగలవు. ఈ డ్రోన్ నమూనాలు ఇప్పటికే చైనా నుంచి రష్యాలకు చేరినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆధారాలుగా భావిస్తున్న ఐదు పత్రాలు కూడా రష్యాకు చేరుకొన్నాయి. జీ1 డ్రోన్ల బ్లూప్రింట్ల ఆధారంగా చైనా నిపుణులు మార్పులు చేసి జీ3 మోడల్‌ను తయారుచేసినట్లు భావిస్తున్నారు.

అంతేకాదు.. కూపోల్, టీఎస్కే వెక్టారో, రెడ్‌లెపస్ సంస్థలు సంయుక్తంగా రష్యా-చైనా డ్రోన్ రీసెర్చి సెంటర్‌ను కాష్గర్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఏర్పాటుచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇది షింజియాంగ్ ప్రావిన్స్‌లో ఉంది.

# హెజ్‌బొల్లా అంతమే లక్ష్యం: ఇజ్రాయెల్

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. హెజ్‌బొల్లాను అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గగనతల దాడులు చేస్తోంది. క్షిపణులు, రాకెట్లతో విరుచుకుపడుతోంది. లెబనాన్ సరిహద్దులో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 600 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 5 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తారస్థాయికి చేరిన నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికాతోపాటు, ఫ్రాన్స్ జోక్యం చేసుకున్నా ఫలితం కనిపించడం లేదు.

అమెరికా, ఫ్రాన్స్ 21 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇజ్రాయెల్ తిరస్కరించింది. హెజ్‌బొల్లాను అంతం చేయడం ద్వారా మాత్రమే ఉత్తర సరిహద్దుల్లో చోటు చేసుకున్న ప్రతిష్టంభనకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేసింది. "ఉత్తరాదిలో చోటు చేసుకున్న సమస్యకు ఒకే ఒక్క పరిష్కారం ఉంది. అదే హెజ్ బొల్లాను అంతం చేయడం" అని ఇజ్రాయెల్ రెవెన్యూశాఖ మంత్రి స్మోట్రిచ్ వెల్లడించారు. అమెరికా, ఫ్రాన్స్ చెప్పినట్లుగా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుంటే హెజ్ బొల్లా కోలుకునేందుకు సమయం ఇచ్చినట్లవుతుందని వ్యాఖ్యానించారు.

మరోవైపు బుధవారం రాత్రి బెకా వ్యాలీ, దక్షిణ లెబనాన్లోని సుమారు 75 హెజ్‌బొల్లా స్థావరాలపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఫైర్ లాంచర్లు, ఆయుధ భాండాగారాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. అంతకుముందు ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దులో కొనసాగుతున్న



ఉద్రిక్తతలపై లెబనాన్ ప్రధాని నజీబ్ స్పందించారు. కాల్పుల విరమణ ఒప్పందం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**అమెరికా, ఫ్రాన్స్ ప్రయత్నాలు విఫలం**

ఇజ్రాయెల్-హెజ్ బొల్లా మధ్య సంధి కుదిర్చేందుకు అమెరికా, ఫ్రాన్స్ తీవ్రంగా ప్రయత్నించాయి. 21 రోజుల పాటు కాల్పుల విరమణకు ఇరు వర్గాలు అంగీకరించాలని తీర్మానించాయి. దీనికి యూరోపియన్ యూనియన్ తోపాటు పలు అరబ్ దేశాలు మద్దతు పలికాయి. వెంటనే దీనిని అమలు చేసేలా ఇరు వర్గాలు కార్యాచరణ ప్రారంభించాలని కోరాయి. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఫ్రాన్స్ ప్రధాని ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. కాల్పుల విరమణకు రావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

"గత ఏడాది అక్టోబరు 7న మొదలై, ముఖ్యంగా రెండు వారాల క్రితం నుంచి జరుగుతున్న కాల్పుల వల్ల సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక పౌరులకు ఇవి శరాఘాతంగా మారుతున్నాయి. కాల్పుల విరమణకు అంగీకరించి సాధారణ పౌరులంతా వాళ్ల స్వస్థలాలకు వెళ్లేందుకు వీలు కల్పించాలి" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వైమానిక దాడులతోపాటు లెబనాన్‌లోని హెజ్ బొల్లా స్థావరాలపై భూతల దాడులు చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉందని ఆ దేశ మిలటరీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జ్ హలేవి ప్రకటించిన నేపథ్యంలో అగ్రదేశాలు ఈ ప్రకటన చేశాయి.

**యుద్ధాన్ని ఆపొద్దు: నెతన్యాహు**

అమెరికా, ఫ్రాన్స్ సంధి ప్రతిపాదనలపై నెతన్యాహు స్పందించలేదని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం స్పష్టం చేసింది. పూర్తి స్థాయి దళాలతో హెజ్ బొల్లాతో పోరాటం చేయాలని నెతన్యాహు ఆదేశించినట్లు పేర్కొంది.